www.trinetnews.com
తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సంపుటి 01 | సంచిక 87 | ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు | శుక్రవారం అక్టోబర్ 30, 2026 | పేజీలు:12 | వెల.10/-

ఇంట్లో పాతిపెట్టిన డ్రమ్ముల్లో.. రూ.కోట్ల విలువైన నోట్ల కట్టలు!

ప్రయాగ్‌రాజ్: ఉత్తర్ ప్రదేశ్‌లోని ఓ ఇంట్లో సోదాలు నిర్వహించిన పోలీసులకు భారీ మొత్తంలో నగదు లభ్యమైంది. పాతిపెట్టిన డ్రమ్ములను వెలికి తీయగా నోట్ల కట్టలు బయటపడ్డాయి. రూ.కోట్లలో నగదు (ఝుంప్ర అఅ ణతీబఎం) లభించడం స్థానికంగా సంచలనంగా మారింది. ఈ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. దొంగతనాలు చేయగా వచ్చిన డబ్బును ఇక్కడ పాతిపెట్టి ఉంటారని భావిస్తున్నారు.ప్రయాగ్‌రాజ్‌లోని రాకేశ్ యాదవ్ అలియాస్ మహాకాళ్ అనే వ్యక్తి ఆస్తులపై స్థానికులకు పలు అనుమానాలున్నాయి. అతడి పూర్వీకుల ఇంట్లో భారీ మొత్తంలో విలువైన వస్తువులు ఉండవచ్చని పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం వచ్చింది. అప్రమత్తమైన పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు.

ప్రధాని కానుక పేరుతో సైబర్ వల!

- దీపావళి కానుకగా రూ.8,000 ఇస్తామంటూ ప్రచారం
- వాట్సాప్ లింకులతో బ్యాంకు ఖాతాలపై కన్ను
- వ్యక్తిగత వివరాలు కొల్లగొట్టేందుకు నకిలీ వెబ్‌సైట్లు
- లింకులు క్లిక్ చేయొద్దని TGCSB హెచ్చరిక

2లో

550 ఎకరాలపై సర్కారుదే హక్కు!

- మియాపూర్ భూ వివాదానికి సుప్రీంలో తెర
- 2003 హైకోర్టు తీర్పును సమర్థించిన ధర్మాసనం
- ప్రైవేటు పక్షాల వాదనలకు చుక్కెదురు

2లో..

డిజిటల్ అరెస్టులు.. విద్యావంతులూ మోసపోవడమేంటీ? - సుప్రీం కోర్టు

డిజిటల్ మోసాలకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బాధితులకు నష్టపరిహారం చెల్లించేలా బ్యాంకులను జవాబుదారీ చేయాలని, ఖాతాల భద్రత ఆర్థిక సంస్థలదేనని పేర్కొంది. ఈ తరహా మోసాల్లో బ్యాంకుల నిర్లక్ష్యం ఉన్నట్లు రుజువైతే.. బాధితులకు కనీసం వారు కోల్పోయిన మొత్తాన్నైనా పరిహారంగా అందించాలని తెలిపింది.

తెలంగాణ ఎదుగుతోంది.. భాగస్వాములు కండి!

ప్రపంచ పెట్టుబడిదారులకు సీఎం రేవంత్ ఆహ్వానం

- పెట్టుబడులకు భద్రత.. వృద్ధికి భరోసా
- 2034 నాటికి $1 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం
- 2047 నాటికి $3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే ప్రణాళిక
- హైదరాబాద్‌ను ప్రపంచ నగరాలతో
- డిసెంబరు 7--9 తేదీల్లో గ్లోబల్ సమిట్

హైదరాబాద్:
ం ా జ క ీ య ్ ం ా
భిన్నాభిప్రాయాలున్నప్పటికీ.. హైదరాబాద్ పెట్టుబడుల ప్రస్థానానికి అంతా మద్దతుగా నిలిచారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 7, 8, 9 తేదీల్లో జరిగే గ్లోబల్ సమిట్ కోసం దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సదస్సులో పాల్గొన్న సీఎం.. సమిట్‌కు అందరినీ ఆహ్వానించారు.

400 ఏళ్ల క్రితమే ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్..

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "సుమారు 400 ఏళ్ల క్రితమే హైదరాబాద్ ఒక ప్రపంచస్థాయి నగరంగా వెలుగులీనింది. ప్రపంచంలోని అనేక దేశాల నుంచి వ్యాపారులు హైదరాబాద్‌లోని చార్మినార్ పరిసరాలకు వచ్చి వ్యాపారాలు చేసేవారు. ముత్యాలు, సుగంధ ద్రవ్యాలు, వెండి నకాషీ కళాకృతులను కొనుగోలు చేసేవారు. నిజాం పాలకులు అద్భుతమైన కట్టడాలు, ప్రపంచస్థాయి మ్యూజియం, టంకశాల (నాణేల ముద్రణాలయం), విమానాశ్రయం, రైల్వేలు, అత్యుత్తమ విద్యా సంస్థలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రపంచం గర్వించే మేధో నిపుణులు, నాయకులను అందించింది. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, ప్రేమ్ వత్స వంటి ప్రముఖులంతా ఇక్కడ చదువుకున్నవారే. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, అంతర్జాతీయ స్థాయి ప్రతిభావంతులను తయారు చేయడంలో హైదరాబాద్‌కు ప్రత్యేకత ఉంది.

మిగతాది 2 లో

లాఠీలకు భయపడొద్దు!

రామ్‌లీలా మార్చ్‌పై రాహుల్ పట్టు

- నవంబరు 1న 'చలో దిల్లీ' నిరసనకు పిలుపు
- 'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఆందోళన
- మార్చ్‌ను వాయిదా వేయాలని వ్యాపార సంఘాల విజ్ఞప్తి
- రూ.10 వేల కోట్ల వ్యాపారంపై ప్రభావం ఉండొచ్చని CTI అంచనా

'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబరు 1న ఇండియా కూటమి తలపెట్టిన నిరసనలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. దీపావళి పండగ నేపథ్యంలో తమ వ్యాపారాలు దెబ్బతింటాయని, మార్చ్‌ను వాయిదా వేసుకోవాలని స్థానిక వ్యాపార సంఘాలు అభ్యర్థిస్తున్నా.. ఆయన ర్యాలీ నిర్వహణకే మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించాలనుకునే వారంతా మార్చ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.
"ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, ఓటు చోరీని అడ్డుకునేందుకు, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు 'చలో దిల్లీ రామ్‌లీలా మార్చ్'ను నిర్వహిస్తున్నాం. ఇది ఏ రాజకీయ పార్టీకి చెందిన ర్యాలీ కాదు. నరేంద్రమోదీ , అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌తో విసిగిపోయిన ప్రజలంతా ఈ నిరసన ర్యాలీలో పాల్గొనచ్చు. పోలీసులు, లాఠీ ఛార్జీలకు భయపడొద్దు. మాతో కలిసి రండి. రాజ్యాంగాన్ని, భారత జాతిని కాపాడేందుకు మనందరం కలిసి నడుద్దాం. ఇది దేశయాత్ర.. ఇది మీ యాత్ర" అని రాహుల్ రాసుకొచ్చారు.

తెలంగాణ టార్గెట్‌కు కేంద్రం ప్రశంస!

3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంపై పీయూష్ గోయల్ అభినందనలు

2లో

- » లక్ష్య సాధనకు గట్టి కృషి అవసరమని వ్యాఖ్య
- » తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని వెల్లడి
- » తాండూరు కందిపప్పు ఆస్ట్రేలియాకు ఎగుమతి
- » డిసెంబరు 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమిట్

మల్లన్న సాగర్‌పై 'బ్లాస్టింగ్' సెగ!

కుట్రలు ఆపాలి: హరీశ్‌రావు

2లో..

- రిజర్వాయర్ కట్ట పక్కన పేలుళ్లపై అభ్యంతరం
- అనుమతులు లేకుండా పనులెలా చేస్తారని ప్రశ్న
- అక్రమ బ్లాస్టింగ్‌లు నిలిపివేయాలని డిమాండ్
- స్పందించకుంటే భారీ ఆందోళనలకు హెచ్చరిక

ఎల్‌నినో పడగ.. 55 వేల మరణాల అంచనా!

మార్చి నాటికి భారత్‌లో తీవ్ర వేడి ముప్పు

- అక్టోబర్--మార్చి మధ్య మరణాల అంచనా
- మార్చిలోనే అత్యధిక ప్రాణనష్టం సంభవించే అవకాశం
- ప్రపంచవ్యాప్తంగా 3.73 లక్షల అదనపు మరణాల అంచనా
- 2027లోనూ కొనసాగవచ్చని హెచ్చరిక

ప్రపంచంపై ఎల్‌నినో పడగవిప్పింది. దాంతో ఒకచోట కరవు, ఇంకోచోట వరదలు, తుపానుల వంటి విపత్తులు విరుచుకుపడుతున్నాయి. పెరుగుతోన్న ఉష్ణోగ్రతల కారణంగా వాతావరణ నిపుణులు దీనిని సూపర్ ఎల్‌నినో అని పిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎల్‌నినో హీట్ మోర్టాలిటీ ట్రాకర్ విడుదల చేసిన గణాంకాలు మరింత భయాందోళన కలిగిస్తున్నాయి. ఈ అసాధారణ వాతావరణ మార్పు వల్ల సాధారణంగా వేసవిలో సంభవించే మరణాల కన్నా ప్రపంచవ్యాప్తంగా అదనంగా 3,73,000 మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, రానున్న ఆరు నెలల్లో ఈ మరణాలు సంభవించే అవకాశం ఉందని అంచనా వేసింది.

చంద్రబాబుకు కేటీఆర్ కితాబు!

రేవంత్ సర్కారుపై విమర్శల వర్షం

2లో

- » ఏపీ నీటి నిర్వహణపై ప్రశంసలు
- » తెలంగాణలో కరవుకు రేవంత్ పాలనే కారణమని ఆరోపణ
- » మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్ల ఖర్చుపై ప్రశ్నలు
- » తనపై ఆరోపణలు నిలబడవన్న కేటీఆర్

'సర్' ప్రక్రియ దేశంలో అలజడి సృష్టించింది: మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్:
తెలంగాణ నుంచి కాంగ్రెస్ శ్రేణులను దిల్లీకి తీసుకెళ్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'సర్' ప్రక్రియ దేశంలో అలజడి సృష్టించిందని ఆరోపించారు. ప్రజలు మేల్కొన్నారు కాబట్టే భాజపాకు వణుకు పుట్టిందన్నారు.

2లో..

ఎల్‌నినో పడగ..55 వేల మరణాల అంచనా!

మొదటి పేజీ తరువాయి
గ్లోబల్ సౌత్ దేశాల్లో విపరీతమైన వడగాలులు, వేడి సంబంధిత మరణాలు ఎక్కువగా ఉండొచ్చని మోర్టాలిటీ ట్రాకర్ నివేదిక హెచ్చరించింది. భారత్‌పై కూడా ఎల్‌నినో ప్రభావం గట్టిగానే ఉంటుందని, అక్టోబర్ నుంచి మార్చి మధ్యలో 55వేల మరణాలు సంభవించే అవకాశం ఉందని అంచనా వేసింది. అత్యధిక మరణాలు మార్చి నెలలోనే నమోదు కావొచ్చని వెల్లడించింది. నైజీరియాలో 56వేలు, ఇండోనేషియాలో 29వేలు, బ్రెజిల్‌లో 19వేల చొప్పున మరణాలు ఉండొచ్చని పేర్కొంది. 1950 తర్వాత ఈసారే అత్యంత బలమైన ఎల్‌నినో ఏర్పడిందని, దీని ప్రభావం 2027లోనూ కొనసాగుతుందని ఇప్పటికే ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరించింది.

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

ఎల్‌నినో ప్రభావంతో ప్రాణనష్టాన్ని అంచనా వేయడానికి క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్ ఈ మోర్టాలిటీ ట్రాకర్‌ను రూపొందించింది. "తీవ్రమైన వేడి ప్రభావాలను ముందుగానే గుర్తించడం ఉన్నంతలో మంచి విషయం. దీనివల్ల ప్రజలకు ఎక్కువ ప్రమాదం ఎక్కడ ఉందో గుర్తించి, ప్రాణనష్టం జరగకముందే నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది" అని ఈ ల్యాబ్ సహ వ్యవస్థాపకుడు మైఖెల్ గ్రీన్‌స్టోన్ అభిప్రాయం వ్యక్తంచేశారు.

అభివృద్ధి చెందుతున్న, వెనకబడిన దేశాలను గ్లోబల్ సౌత్‌గా చెప్తుంటారు. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలో ఈ దేశాలు ఎక్కువగా ఉంటాయి. తలసరి ఆదాయం అంతంతమాత్రంగా ఉండటం, పేదరికం, మౌలిక సదుపాయాల లేమితో పాటు ప్రధానంగా వ్యవసాయంపైనే ఈ దేశాలు ఆధారపడుతుంటాయి.

మల్లన్న సాగర్‌పై కొత్త కుట్రలు ఆపాలి: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి
కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రాజెక్టుల భద్రతపై పట్టింపు ఉందా?అని భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ప్రశ్నించారు. లక్షలాది మంది రైతుల కోసం, ఉత్తర తెలంగాణ దాహార్తిని తీర్చేందుకు రూ.కోట్లు వెచ్చించి కట్టుకున్న మల్లన్న సాగర్ రిజర్వాయర్ కట్ట పక్కనే నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా భారీ బ్లాస్టింగ్‌లు ఎలా చేస్తారని మండిపడ్డారు. గురువారం ఆయన సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలోని మల్లన్నసాగర్ రిజర్వాయర్ కట్టను సందర్శించారు. అనంతరం తిప్పారం వద్ద పైప్‌లైన్ల కోసం నిర్మిస్తున్న ఇంటెక్‌వెల్‌ను హరీశ్‌రావు పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

మేడిగడ్డను రాజకీయ ప్రయోజనాల కోసం దెబ్బతీసినట్లే, ఇప్పుడు మల్లన్న సాగర్ కట్టను కూడా బలహీనపరిచి ఈ ప్రాజెక్టును నాశనం చేయాలని చూస్తున్నారా? బ్లాస్టింగ్‌ల ధాటికి కట్టకు ప్రమాదం వాటిల్లితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. తాను స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి చూశానని, కట్ట పక్కనే పెద్ద పెద్ద గోతులు తవ్వి, పేలుళ్లు జరుపుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది? ఇది నిర్లక్ష్యం కాదు, స్పష్టమైన కుట్ర అని ఆరోపించారు. వెంటనే అక్రమ బ్లాస్టింగ్ పనులను నిలిపివేయాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ కక్షసాధింపుల కోసం రైతుల భవిష్యత్తుతో, ప్రజల ప్రాణాలతో ఆడుకోవద్దన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రైతులు, ప్రజలను ఏకం చేసి బీఆర్ఎస్ తరపున భారీ ఎత్తున ఆందోళనలు చేపడతమని హెచ్చరించారు. హరీశ్ రావు వెంట ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బీఆర్ఎస్ నేతలు వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఎదుగుతోంది.. భాగస్వాములు కండి!

మొదటి పేజీ తరువాయి
భారతదేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు సిద్ధమవుతున్న ఈ తరుణంలో.. దేశ ఆర్థిక ప్రగతికి బాటలు వేసిన మహా నేతలను మనం స్మరించుకోవాలి. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారుల సమక్షంలో నిలబడి, దేశ ప్రగతికి బాటలు వేసిన ఆ మహానేతలకు సెల్యూట్ చేస్తున్నా. అతి పిన్న వయసులో ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ల రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. నేడు ఫోన్, ఇంటర్నెట్ లేని జీవితాన్ని మనం ఊహించలేం. రాజీవ్ గాంధీ హైదరాబాద్‌లో పైలట్ శిక్షణ పొంది.. పైలట్‌గా కూడా పనిచేశారు. అందుకే హైదరాబాద్‌లోని ప్రపంచస్థాయి విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టుకున్నాం.

మీ పెట్టుబడులకు భద్రత కల్పిస్తాం..

తెలంగాణకు చెందిన పీవీ నరసింహారావు 1991లో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలో భారత్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆ సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించేందుకు ఆయన సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ (ఎల్‌పీజీ) సంస్కరణలను అమలు చేశారు. హైదరాబాద్ జీవనంలోనే ప్రపంచస్థాయి దృక్పథం ఉంది.

సంస్కరణలను స్వీకరించే తత్వం, పారిశ్రామిక స్ఫూర్తి ఉన్నాయి. తెలంగాణలో మీరు పెట్టే పెట్టుబడులకు భద్రత కల్పించడం, అవి వృద్ధి చెందేలా చూడడం నా వ్యక్తిగత బాధ్యత. మీ పెట్టుబడులకు సంరక్షకుడిగా ఉంటా. మీరు తెలంగాణలో ఎంత పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారో ముందుగా మీ మనసులో ఒక సంఖ్యను నిర్ణయించుకుని.. ఆ మొత్తాన్ని ఇప్పుడు రెట్టింపు చేయండి. విధానపరమైన నిర్ణయాలైనా, ప్రభుత్వ సహకారమైనా, మీకు అవసరమైన మద్దతు అందించే బాధ్యతను నేను తీసుకుంటా.

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు సహకరిస్తోంది

'తెలంగాణ రైజింగ్ 2047' రాష్ట్ర భవిష్యత్ ప్రణాళిక. ఇది 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా ఉంది. 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగితే, అందులో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలి. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉంది. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నదే నా లక్ష్యం. దేశంలో ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వాటిలో మూడు హైదరాబాద్‌కు అనుసంధానం కానున్నాయి. హైదరాబాద్ - చెన్నై, హైదరాబాద్ -బెంగళూరు, హైదరాబాద్ -పుణె మార్గాల్లో ఈ కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. వరంగల్, ఆదిలాబాద్‌లలో రెండు కొత్త విమానాశ్రయాల నిర్మాణం ద్వారా కూడా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు సహకరిస్తోంది. రీజినల్ రింగ్ రోడ్డు నుంచి మెట్రో రైలు విస్తరణ వరకు, నేవీ రాడార్ కేంద్రం నుంచి అనేక ఇతర అభివృద్ధి కార్యక్రమాల వరకు కేంద్రం నుంచి సహకారం పొందుతున్నాం. హైదరాబాద్.. దిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు వంటి నగరాలతో పోటీ పడదు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ వంటి ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలి. తెలంగాణ అభివృద్ధికి మీ అత్యుత్తమ ఆలోచనలను అందించండి. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ప్రగతి ప్రస్థానంలో మీరూ భాగస్వాములు కండి. మనమంతా కలిసి ఎదుగుతూ చరిత్ర సృష్టిద్దాం" అని సీఎం రేవంత్‌రెడ్డి

ఏపీ సీఎం చంద్రబాబును అభినందిస్తున్నా: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి
"తెలంగాణ కంటే తక్కువ వర్షపాతం ఉన్నా ఏపీలో కరవు లేదు. చంద్రబాబు ముందు చూపుతో నీళ్ల ఎత్తిపోసుకున్నారు. నీళ్ల ఎత్తిపోసుకోవడం వల్లే ఏపీలో కరవు, క్రాప్‌హాలిడే లేవు. ఈ విషయంలో చంద్రబాబును అభినందిస్తున్నా" అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

తెలంగాణలో లోటు వర్షపాతం 17 నుంచి 20 శాతం మాత్రమే ఉందని, సీఎం రేవంత్ వల్లే రాష్ట్రంలో కరవు వచ్చిందన్నారు. "కరవుపై రేవంత్‌రెడ్డి అవాస్తవాలు చెబుతున్నారు. తీవ్రమైన కరవులో ఉన్నామని చెబుతూనే.. మూసీ సుందరీకరణ ఎందుకు? మూసీ పేరుతో రూ.1.50 లక్షల కోట్ల లూటీకి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఏం జరుగుతుందో రాహుల్ గాంధీకి ఏమైనా తెలుస్తోందా. రాష్ట్రం ఓవైపు కరవుతో అల్లాడుతుంటే.. మూసీ సుందరీకరణ చేపడుతున్నారు" అని కేటీఆర్ విమర్శించారు.

ఇంకా క్షమాపణలు చెప్పేవాళ్లు చాలా మంది ఉన్నారు

మాజీ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు ఇంకా చూడలేదని, చూశాక లీగల్ టీమ్‌తో చర్చిస్తానని చెప్పారు. నిజం నిలకడ మీద తేలుతుందని పెద్దలు ఎప్పుడో చెప్పారు.. ఇంకా క్షమాపణలు చెప్పేవాళ్లు చాలా మంది ఉన్నారని కేటీఆర్ వ్యాఖ్యనించారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ దూది పింజల్లా తేలిపోతాయన్నారు.

తెలంగాణ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అభినందిస్తున్నా: పీయూష్ గోయల్

మొదటి పేజీ తరువాయి
తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అభినందిస్తున్నట్టు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 7, 8, 9 తేదీల్లో జరిగే గ్లోబల్ సమిట్ కోసం దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సదస్సులో పీయూష్ గోయల్ మాట్లాడారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధిస్తామనే ధీమాతో ఉన్నారు, బలంగా కృషి చేస్తే అనుకున్నది సాధించవచ్చన్నారు.

పశ్చిమాసియా ఉద్రిక్తతలు వంటి అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. తమ ఆశయాలు, లక్ష్యాలను అన్ని రాష్ట్రాలు ఒక వేదికపై తప్పక వెల్లడించాలి. తాండూరు కందిపప్పు జియోట్యాగింగ్ సాధించింది. తెలంగాణ నుంచి ఆస్ట్రేలియాకు 2.5 మెట్రిక్ టన్నుల తాండూరు కందిపప్పు ఎగుమతి అవుతోంది. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్రంలో అనేక పరిశ్రమలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఇటీవల జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి శంకుస్థాపన జరిగింది. పీఎం మిత్ర కింద కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌కు ప్రధాని శ్రీకారం చుట్టారు. దేశాభివృద్ధి.. రాష్ట్రాల అభివృద్ధితోనే ముడిపడి ఉంది. నిజామాబాద్ పసుపు ఉత్పత్తికి ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. మన ఉత్పత్తులకు మరింత బ్రాండ్, వాల్యూ కల్పించుకోవాలి" అని కేంద్రమంత్రి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు పలువురు పారిశ్రామిక వేత్తలు సదస్సులో పాల్గొన్నారు.

లక్షలాది ఈమెయిల్స్ సృష్టించి.. బాంబు బెదిరింపులకు పాల్పడేవారికి విక్రయించి!

దేశంలో నిత్యం ఏదో ఒక చోట బాంబు బెదిరింపు ఘటనలు వెలుగుచూస్తున్నాయి. ఇటీవల దిల్లీ, గురుగ్రామ్, గౌతమ్‌బుద్ధనగర్‌లోని పలు పాఠశాలలకు ఇదేవిధంగా బెదిరింపులు రాగా, దర్యాప్తు చేపట్టిన ఉత్తర్‌ప్రదేశ్ ఏటీఎస్ అధికారులు.. కాన్పుర్‌కు చెందిన అంకిత్ శంఖ్వార్ (24) అనే యువకుడిని అరెస్టు చేశారు. అతడు నకిలీ ఈమెయిల్ ఐడీలను సృష్టించి.. పాకిస్థాన్, బంగ్లాదేశ్ తదితర దేశాల్లోని వ్యక్తులకు విక్రయించినట్లు భావిస్తున్నారు. ఈ ఐడీల్లో కొన్నింటిని ఉపయోగించి నొయిడా, దిల్లీ, గురుగ్రామ్, ముంబయిల్లోని పాఠశాలలు, కీలక సంస్థలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఇటీవలి బాంబు బెదిరింపులకు వినియోగించిన ఈమెయిల్ ఐడీని అధికారులు సాంకేతికంగా విశ్లేషించగా.. అది కాన్పుర్ నుంచి యాక్సెస్ చేసినట్లు తేలింది. ఈ క్రమంలోనే అంకిత్ ఆచూకీని గుర్తించారు. అతడు వైఫై,

ప్రాక్సీ నెట్‌వర్క్‌లను ఉపయోగించి నకిలీ ఈమెయిల్స్ సృష్టించినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిందితుడి నుంచి ఫోన్, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రాక్సీ సర్వర్‌లను ఉపయోగించి సృష్టించిన సుమారు ఐదు లక్షల ఈమెయిల్ ఐడీలతో కూడిన అనేక ఎక్సెల్ ఫైళ్లను ఆ పరికరాల్లో గుర్తించినట్లు సమాచారం. ఆ ల్యాప్‌టాప్‌లో బయటపడిన ఓ మెయిల్ ఐడీని.. ఈ నెల 23న ముంబయి మేయర్ కార్యాలయానికి బాంబు బెదిరింపు పంపడానికి ఉపయోగించినట్లు గుర్తించారు. అదేవిధంగా అనేక క్రిప్టోకరెన్సీ వాలెట్లు కూడా లభ్యమయ్యాయి.

2021 నుంచి ఇలాంటి ఈమెయిల్ ఐడీలను సృష్టిస్తూ.. వాటిని విక్రయించడం ద్వారా పెద్దమొత్తంలో సంపాదించినట్లు అంకిత్ వెల్లడించాడని అధికారులు తెలిపారు. ఫేస్‌బుక్ గ్రూపుల ద్వారా కొనుగోలుదారులతో సంబంధాలు ఏర్పరచుకున్నానని.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, తుర్కియే, ఈజిప్ట్ తదితర దేశాలకు చెందిన వ్యక్తులు, గ్రూపులతో పరిచయాలు పెంచుకున్నానని అతడు వెల్లడించాడు. విదేశాల్లోని వ్యక్తులు, గ్రూపులతో క్రిప్టోకరెన్సీలో లావాదేవీలు సాగించినట్లు సమాచారం. ఈమెయిల్ ఐడీలతో పాటు పాస్‌వర్డ్‌లు, రికవరీ ఈమెయిల్ వివరాలు, టూ ఫ్యాక్టర్

ప్రధానమంత్రి దీపావళి కానుక పేరుతో కొత్తరకం మోసం

మొదటి పేజీ తరువాయి
ప్రధాని దీపావళి కానుక పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్తరకం మోసానికి తెరలేపారు. ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వ పథకం పేరుతో దీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు రూ.8,000 ఇస్తామంటూ వాట్సాప్‌లో ప్రచారం చేస్తున్నారు. అనుమానాస్పద వెబ్‌సైట్ లింక్‌లపై క్లిక్ చేయాలని సందేశాలు పంపుతున్నారు. నకిలీ లింక్‌ల ద్వారా వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు తస్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు.

సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. UPI ద్వారా అక్రమ లావాదేవీలు, మొబైల్‌లో హానికరమైన సాఫ్ట్‌వేర్ ప్రవేశపెట్టే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. రూ.8,000 నగదు ప్రయోజనంపై వచ్చే సందేశాలను నమ్మొద్దు.. లింక్‌లపై క్లిక్ చేయొద్దని తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరికలు జారీ చేసింది. OTP\T, UPI PINలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలను, ధ్రువీకరించని సందేశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు షేర్ చేయొద్దని సూచించింది. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్, www.cyber-crime.gov.inలో ఫిర్యాదు చేయాలని తెలిపింది.

మియాపూర్‌లో 550 ఎకరాల భూమి ప్రభుత్వానిదే: సుప్రీం కీలక తీర్పు

మొదటి పేజీ తరువాయి
రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ సర్వే నెంబర్ 100, 101లో భూ వివాదంపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించింది. ఈ రెండు సర్వే నెంబర్లలో 550ఎకరాల భూమి తమదేనంటూ కొందరు గతంలో ఆక్రమించే ప్రయత్నం చేశారు. అయితే.. 2003లో హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీం కోర్టులోప్రైవేట్ వ్యక్తులు దాఖలు చేసిన అప్పీళ్లను ఇవాళ సుప్రీంకోర్టు కొట్టివేసింది. 550 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూమి పరిరక్షణకు చూపిన ప్రత్యేక చొరవను కోర్టు అభినందించింది.

వాస్తవానికి మియాపూర్ భూములకు సంబంధించి, జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ శేరిలింగంపల్లి మండల తహసీల్దార్ తీసుకున్న నిర్ణయాన్ని 2003లోనే ఉమ్మడి హైకోర్టు సమర్థించింది. ఈ భూములను జాగీర్దార్ కైసరుద్దీన్ చట్టబద్ధమైన వారసులైన అమీరున్నిషా ఇతరుల నుంచి చట్టబద్ధంగా పొందామని, తమ Irrevocable GPA, 'సనద్' హక్కులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని పార్థసారథి, సువిశాల్ జైన్‌లు కోర్టును అభ్యర్థించారు. రిజిస్టర్డ్ పత్రాలను రద్దు చేసే అధికారం శేరిలింగంపల్లి తహసీల్దార్‌కు లేదని కోర్టులో వాదించారు. ఈవాదనలపై ప్రభుత్వ న్యాయవాదులు కూడా సుదీర్ఘ వివరణ ఇచ్చారు. జాగీర్దార్ కైసరుద్దీన్‌కు అప్పట్లోనే పరిహారం చెల్లించినందున ఈ భూములపై ఎలాంటి హక్కులను క్లెయిమ్ చేసే అవకాశం వారసులుగా చెబుతున్న వారికి లేదని స్పష్టం చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం కోట్లాది రూపాయల విలువైన భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లేలా అనుమతించబోమని, ఇలాంటి విషయాల్లో కోర్టు మౌనంగా ఉండలేదని ధర్మాసనం స్పష్టం చేసింది.

డిజిటల్ అరెస్టులు.. విద్యావంతులూ మోసపోవడమేంటీ? - సుప్రీం కోర్టు

మొదటి పేజీ తరువాయి
డిజిటల్ అరెస్టు కేసులపై మరోసారి విచారణ జరిపిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ, జస్టిస్ వి.మోహనల ధర్మాసనం.. బాధితులకు పరిహారం అందించేలా ప్రతిపాదిత రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌లో వీలు కల్పించాలని స్పష్టం చేసింది. విద్యావంతులూ మోసపోవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది.

నాడు షేక్ హసీనా పారిపోతుండగా వీడియో.. నేడు నదిలో విగతజీవిగా!
ఖాతాదారుని సరళికి భిన్నంగా అసాధారణ లావాదేవీలు ఉంటే వాటిని తాత్కాలికంగా నిలిపివేయడం, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడం, భౌతిక ధ్రువీకరణ ద్వారా లావాదేవీలను నిర్ధరించుకోవడం వంటి నివారణ చర్యలు తప్పనిసరిగా ఉండాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. డిజిటల్ అరెస్టు మోసాలకు బాధితులుగా మారే అవకాశమున్న వినియోగదారుల అసాధారణ లావాదేవీల గురించి సమీప పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత కూడా బ్యాంకులకు ఉందని పేర్కొంది.

విద్యావంతులూ మోసపోవడమేంటీ?

డిజిటల్ అరెస్టు పేరుతో విద్యావంతులు కూడా మోసపోవడంపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు, మీడియాలో వార్తలు, కోర్టుల తీర్పులు వస్తున్నప్పటికీ మొబైల్ ఫోన్‌లో అరెస్టు కావడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. "అసలు బాధితులకు ఏమైంది..? ఇలా ఎందుకు మోసపోతున్నారు..? మొబైల్‌లో అరెస్టుకు భయం ఎందుకు? మొబైల్‌ను గోడకు కొట్టేస్తే అరెస్టు ఎక్కడుంటుంది" అని ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మౌఖికంగా వ్యాఖ్యానించారు. డిజిటల్ అరెస్టుల నియంత్రణకు అనేక చర్యలు చేపడుతున్నప్పటికీ ఈ తరహా మోసాలు కొనసాగుతూనే ఉన్నాయని, ఇలాగే ఇటీవల ఓ మహిళ రూ.2.5కోట్లు నష్టపోయిందని అమికస్ క్యూరీగా ఉన్న ఎన్ఎస్ నప్పినయ్ కోర్టు దృష్టికి తెచ్చిన సందర్భంలో సీజేఐ ఇలా స్పందించారు. విద్యావంతులూ మోసపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు.

లాఠీలకు భయపడొద్దు!

మొదటి పేజీ తరువాయి
టాటాపై రాహుల్ X సీతారామన్

దీపావళి పండగ సీజన్‌లో దిల్లీలో పెద్దఎత్తున వ్యాపార కార్యకలాపాలు జరుగుతాయని 'ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' పేర్కొంది. అయితే, నవంబరు 1న చేపట్టే నిరసన కారణంగా రామ్‌లీలా మైదానం పరిసరాల్లో దాదాపు రూ.10 వేల కోట్ల వ్యాపారంపై ప్రభావం పడొచ్చని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో నవంబరు 10 తర్వాత నిరసనను నిర్వహించాలని సీటీఐ, వ్యాపార సంఘాలు కోరుతున్నాయి. ఈ అభ్యర్థనలపై రాహుల్ ఇప్పటికే స్పందించారు. "మీ సమస్యలు మాకు అర్థమవుతున్నాయి. అయితే.. మెట్రోలను ప్రభుత్వమే నిలిపివేసింది. రోడ్లనూ మూసివేసింది. దేశ రాజధానిని లాక్‌డౌన్‌లో ఉంచింది. ఓట్లనే చోరీ చేస్తే.. ఇక మీ దుకాణాలు, సేవింగ్స్, పిల్లల భవిష్యత్తు.. ఏదీ సురక్షితంగా ఉండదు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని ప్రధాని మోదీతో చెప్పండి. అప్పుడు 30 సెకన్లలోనే ఈ నిరసనలన్నీ ఆగిపోతాయి" అని కాంగ్రెస్ ఎంపీ వెల్లడించిన సంగతి తెలిసిందే.

'సర్' ప్రక్రియ దేశంలో అలజడి సృష్టించింది: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటి పేజీ తరువాయి
"దిల్లీలో జరిగిన ర్యాలీలో దేశవ్యాప్తంగా వచ్చిన ప్రజలను చూశాం. విధ్వంసం సృష్టిస్తున్న భాజపా పాలనకు ప్రజలు చరమగీతం పాడాలనుకుంటున్నారు. ఓటు చోరీ ద్వారా భాజపా మళ్లీ పాలనలోకి రావాలనుకుంటోంది. నవంబర్ 1న జరగబోయే ర్యాలీకి ఆ పార్టీ ఆటంకం కలిగించాలనుకుంటోంది. ఎల్‌నినోపై అఖిలపక్షం

తెలంగాణలో డేటా సెంటర్లకు ప్రత్యేక అగ్నిమాపక, ప్రాణరక్షణ భద్రతా మార్గదర్శకాలు జారీ

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ :
తెలంగాణ అగ్నిమాపక, విపత్తుల స్పందన, అత్యవసర సేవలు, పౌర రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, ఐపీఎస్, రాష్ట్రంలో నిర్వహిస్తున్న డేటా సెంటర్లకు సంబంధించి ప్రత్యేక అగ్నిమాపక, ప్రాణరక్షణ భద్రతా మార్గదర్శకాలను జారీ చేశారు. తాత్కాలిక అగ్నిమాపక నిరభ్యంతర ధ్రువపత్రాల (ప్రొవిజనల్ ఫైర్ ఎన్‌ఓసీ) దరఖాస్తుల పరిశీలన, ప్రాసెసింగ్ కోసం నిర్దిష్ట భద్రతా నిబంధనలను సూచిస్తూ సర్క్యులర్ మెమోరాండం ఆర్‌సీ నంబర్ 3455/మీదీ/2026 జారీ చేశారు. రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, ఈ మార్గదర్శకాలు వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్), వ్యాపార కార్యకలాపాల వేగవంతమైన నిర్వహణను (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ప్రోత్సహించనున్నాయి. క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులు, ఆచరణాత్మక అగ్నిమాపక భద్రతా అవసరాలను పరిగణనలోకి తీసుకొని ఫైర్ ఎన్‌ఓసీ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు ఈ మార్గదర్శకాలు దోహదపడతాయి.

డేటా సెంటర్లలో సర్వర్లు, డేటా నిల్వ వ్యవస్థలు, నెట్‌వర్కింగ్ పరికరాలు, ఇతర కీలక మౌలిక సదుపాయాలు ఉంటాయి. వీటికి నిరంతర విద్యుత్ సరఫరా, శీతలీకరణ, సమాచార వ్యవస్థలు అవసరం. యూపీఎస్ వ్యవస్థలు, బ్యాటరీలు, ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు, ఇంధన నిల్వ కేంద్రాలు, విస్తృతమైన కేబుల్ నెట్‌వర్క్‌లు ఉండటం వల్ల ప్రత్యేక అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. అందువల్ల ప్రత్యేక నివారణ, రక్షణ చర్యలు అవసరమని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

అగ్నిప్రమాదాలను గుర్తించే వ్యవస్థలు, అలారం వ్యవస్థలు, తగిన అగ్నిమాపక వ్యవస్థలు, అగ్ని వ్యాప్తిని నిరోధించే విభజనలు, అగ్నిమాపక సిబ్బంది వినియోగించే ప్రత్యేక మెట్లు,

వెట్ రైజర్లు, అత్యవసర సమయంలో సురక్షితంగా వేచి ఉండే ప్రదేశాలు, తగినంత అగ్నిమాపక నీటి నిల్వలు, పంపింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని మార్గదర్శకాలు నిర్దేశిస్తున్నాయి. పరిపాలనా విభాగాల్లో ఆటోమేటిక్ స్ప్రింక్లర్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సాంకేతిక విభాగాల్లో సమర్థవంతమైన అగ్నిమాపక రక్షణ కోసం వాటర్ మిస్ట్ లేదా క్లీన్ ఏజెంట్ గ్యాస్ ఆధారిత అగ్నిమాపక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. బ్యాటరీ గదులు, యూపీఎస్ గదులు, ట్రాన్స్‌ఫార్మర్ గదులు, స్విచ్‌గేర్ గదులు, ఇతర కీలక విద్యుత్ వ్యవస్థల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. సమగ్ర అగ్ని ప్రమాద ముప్పు అంచనా, తగిన వెంటిలేషన్, అగ్నిని తట్టుకునే విభజనలు, అత్యవసర సమయంలో వ్యవస్థలను నిలిపివేసే ఏర్పాట్లు, ఇంధన నిల్వలు, ఇతర ప్రమాదకర ప్రాంతాలకు తగిన రక్షణ చర్యలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.

సాధారణ వాణిజ్య భవనాలతో పోలిస్తే డేటా సెంటర్లలో ఉండే వ్యక్తుల సంఖ్య తక్కువగా ఉంటుందనే అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని ఈ మార్గదర్శకాలను రూపొందించారు. అగ్నిప్రమాదాలను గుర్తించే, నివారించే వ్యవస్థలను సంబంధిత భవన నిర్వహణ వ్యవస్థలు, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలతో అనుసంధానించాలని సర్క్యులర్‌లో స్పష్టం చేశారు. డేటా హాళ్లు, ఇతర కీలక ప్రాంతాల్లో అట్టపెట్టెలు, ప్యాకింగ్ సామగ్రి, చెక్క ప్యాలెట్లు, వ్యర్థాలు వంటి సులభంగా మండే పదార్థాలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలి. బేస్‌మెంట్ అంతస్తులు, కీలక మౌలిక సదుపాయాల రక్షణకు సంబంధించి ప్రత్యేక నిబంధనలను కూడా నిర్దేశించారు. సర్క్యులర్‌లో పేర్కొన్న నిబంధనలు, ఆమోదించిన అగ్నిమాపక భద్రతా రూపకల్పనకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని దరఖాస్తులను పరిశీలించే అధికారులు తప్పనిసరిగా ధ్రువీకరించాలని అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ ఆదేశించారు. ఈ మార్గదర్శకాలు నవంబర్ 6వ తేదీ నుంచి సమర్పించే తాత్కాలిక ఫైర్ ఎన్‌ఓసీ దరఖాస్తులకు వర్తిస్తాయి.

తెలంగాణలోని డేటా సెంటర్లలో అగ్నిప్రమాదాల నివారణను బలోపేతం చేయడం, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే సన్నద్ధతను మెరుగుపరచడం, నిర్దేశించిన అగ్నిమాపక, ప్రాణరక్షణ భద్రతా ప్రమాణాల అమలును నిర్ధారించడం ఈ మార్గదర్శకాల ప్రధాన ఉద్దేశం. తద్వారా కీలక మౌలిక సదుపాయాలకు భద్రత కల్పించడంతోపాటు అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతమైన స్పందనకు మార్గం సుగమం కానుంది. ఈ మార్గదర్శకాలను తెలంగాణ అగ్నిమాపక శాఖ అధికారిక వెబ్‌సైట్ www.fire.telangana.gov.inలో పొందవచ్చు.

ఘనంగా సుశీల్ యోగా స్టూడియో స్నాతకోత్సవం

200 గంటల యోగా టీచర్ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాల ప్రదానం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29:
మానసిక ఉల్లాసం, ఆరోగ్యకరమైన జీవనం, ఆధ్యాత్మిక ప్రశాంతతకు యోగా ఎంతో దోహదపడుతుందని అంతర్జాతీయ సీనియర్ యోగా శిక్షణ నిపుణుడు సుశీల్ జైన్ అన్నారు. హిమాయత్‌నగర్‌లోని సుశీల్ యోగా స్టూడియోలో 200 గంటల యోగా టీచర్ ట్రైనింగ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థుల స్నాతకోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. సుశీల్ జైన్ మాట్లాడుతూ.. యోగా సాధనతో పాటు బోధనా నైపుణ్యాలను పెంపొందించుకుని, సంప్రదాయ యోగా విజ్ఞానాన్ని ప్రజలకు చేరవేయాలని శిక్షణ పొందిన విద్యార్థులకు సూచించారు. యోగాను కేవలం శారీరక సాధనకే పరిమితం చేయకుండా, మనశ్శాంతితో కూడిన జీవన విధానంగా అలవర్చుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు తమతో తాము లోతైన అనుబంధాన్ని ఏర్పరచుకునేందుకు, యోగా సంప్రదాయ సూత్రాలను అర్థం చేసుకునేందుకు ప్రోత్సాహకరమైన అభ్యాస వాతావరణాన్ని

అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కోర్సులో విద్యార్థులకు యోగా సాధన, బోధనా పద్ధతులు, శరీర నిర్మాణ శాస్త్రం, యోగా తత్వశాస్త్రం, ప్రాణాయామం, ధ్యానం తదితర అంశాల్లో శిక్షణ అందించారు. హఠ యోగా, అష్టాంగ విన్యాస యోగా, ఏరియల్ యోగా వంటి విభాగాల్లోనూ అవగాహన కల్పించారు. యోగా ఉపాధ్యాయులుగా ప్రయాణాన్ని ప్రారంభించనున్న విద్యార్థులకు ఈ స్నాతకోత్సవం ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఎంబీఏ పూర్తి చేసిన సుశీల్ జైన్ గతంలో అమెజాన్ సంస్థలో ఫైనాన్షియల్ అనలిస్ట్‌గా పనిచేశారు. 2002లో యోగా సాధన ప్రారంభించిన ఆయన, 2009 నుంచి బోధన చేపట్టారు. 2016లో కార్పొరేట్ ఉద్యోగానికి స్వస్తి పలికి పూర్తిస్థాయిలో యోగాకు అంకితమయ్యారు. భారత్‌తో పాటు బాలీ, యూరప్ తదితర ప్రాంతాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఇప్పటివరకు వివిధ దేశాలకు చెందిన వెయ్యి మందికిపైగా యోగా ఉపాధ్యాయులకు శిక్షణ అందించినట్లు తెలిపారు. ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, యోగా రిట్రీట్‌ల ద్వారా యోగాను విస్తృత ప్రజానీకానికి చేరువ చేస్తున్నట్లు వివరించారు. నాలుగేళ్లుగా ఏరియల్ యోగాలో శిక్షణ పొందుతున్న సీనియర్ విద్యార్థిని రిజ్వానా కరీం మాట్లాడుతూ.. వివిధ వయసుల వారితో పాటు విదేశీ విద్యార్థులు కూడా స్టూడియోలో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. మనోనిబ్బరం, వ్యక్తిగత అభివృద్ధి, సంపూర్ణ ఆరోగ్య శ్రేయస్సును ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ట్రైనర్ సాహిల్ జైన్ పేర్కొన్నారు. 2026 బ్యాచ్ యోగా టీచర్ ట్రైనింగ్ కోర్సు పూర్తి చేసిన రిజ్వానా కరీం, అనుష్క, భావన, అపరాజిత, స్నేహ, విజయ్, హిమాన్ష్ తదితరులు పట్టాలు అందుకున్నారు. వేడుకలో మాధురి, మధూళిక, పూజ, నిషిత్, బద్రి గౌడ్ తదితరులు, విద్యార్థుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మోదీకి మీడియా ఫోబియా.. జర్నలిస్టులను ఎదుర్కొనే ధైర్యం లేదా?

బీజేపీ కంచుకోటల్లో ప్రతిపక్షాల విజయాలే మోదీ పాలనకు గట్టి సమాధానం: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29:
ప్రధాని నరేంద్ర మోదీకి మీడియా అంటే భయమని, జర్నలిస్టులను నేరుగా ఎదుర్కొని ప్రశ్నలకు సమాధానాలు చెప్పే ధైర్యం ఆయనకు లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ విమర్శించారు. రాజకీయాల్లో ఎన్ని స్థానాల్లో గెలిచామన్నది మాత్రమే ముఖ్యం కాదని, ప్రత్యర్థుల కంచుకోటల్లో ఎక్కడ విజయం సాధించామన్నదే అసలైన రాజకీయ బలానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీ బలంగా ఉన్న ప్రాంతాల్లో ప్రతిపక్షాలు విజయాలు సాధించడం ద్వారా ఆ పార్టీకి గట్టి సవాల్ విసిరాయని మహేష్ కుమార్ పేర్కొన్నారు. బీజేపీకి కంచుకోటలుగా భావించే ప్రాంతాల్లో ప్రతిపక్షాలు పట్టు సాధించడం

రాజకీయంగా కీలక పరిణామమని ఆయన అన్నారు. నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ తన సత్తా చాటిందని, ప్రధాని మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసిలోనూ సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారా లేదా అన్నదే ముఖ్యమని ఆయన వ్యాఖ్యానించారు. వారణాసిలో బీజేపీకి ఎదురైన ఓటమి మోదీ రాజకీయాలకు చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. అదేవిధంగా, కాంతి సింగ్ అవినాష్ కుమార్‌పై మంచి మెజారిటీతో విజయం సాధించారని ఆయన ప్రస్తావించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడికి సంబంధించిన పాట్నాలోనూ ఆర్జేడీ అభ్యర్థి గెలుపొందడం ప్రతిపక్షాలకు అనుకూలంగా మారుతున్న రాజకీయ పరిస్థితులకు సంకేతమని పేర్కొన్నారు. పూణేలో ఎన్సీపీ అభ్యర్థి హర్షత్ దేశ్‌ముఖ్ విజయం కూడా ఈ పరిణామాల్లో భాగమని అన్నారు. గోరఖ్‌పూర్‌లో బీజేపీ విజయం సాధించినప్పటికీ, ఆ పార్టీకి గట్టి పోటీ ఎదురైందని మహేష్ కుమార్ వ్యాఖ్యానించారు. బీజేపీకి తిరుగులేదనే ప్రచారానికి క్షేత్రస్థాయి ఫలితాలు భిన్నమైన సంకేతాలు ఇస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

బీజేపీ కంచుకోటల్లో ప్రతిపక్షాల విజయాలు ఆ పార్టీకి హెచ్చరిక అని మహేష్ కుమార్ పేర్కొన్నారు. లిలి ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే అంతిమమని, రాజకీయ ఆధిపత్యం శాశ్వతం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

చలో కరీంనగర్ మహాపాదయాత్రను విజయవంతం చేయాలి

బీజేపీ పట్టణ సన్నాహక సమావేశంలో నాయకుల పిలుపు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29:
నవంబర్ 5వ తేదీ గురువారం కరీంనగర్‌లో బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాపాదయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. స్థానిక పద్మశాలి సంఘ భవనంలో నిర్వహించిన 'చలో కరీంనగర్' సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ.. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విద్రోహశక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అలాంటి చర్యలను తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రల్లో భాగంగా కరీంనగర్‌లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అనంతరం జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన చిట్యాల రాజు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన నేరెళ్ల సాయికుమార్, పట్టణ ఎండోమెంట్ కమిటీ కన్వీనర్‌గా ఎన్నికైన రేణుకింద అశోక్, కోకన్వీనర్‌గా ఎన్నికైన బిల్లా కృష్ణలను శాలువాలతో సత్కరించి అభినందించారు.

కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి సంటి మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోల కృష్ణస్వామి, నాయకులు రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్ కొండ్లీపు ముత్యం, రేగుల శ్రీకాంత్, వాసం మల్లేశం యాదవ్, రేగుల రాజకుమార్, వివేక్ రెడ్డి, ఎడ్ల కమలాకర్, కటకం శ్రీనివాస్, చిక్కుడు మల్లేశం, చేపూరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు

-సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29:
బియ్యం బ్లాక్ మార్కెట్ చేసేవారికి సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బియ్యం స్మగ్లింగ్ చేసేవారిపై బైండోవర్ కేసులు బుక్ చేస్తున్నామని తెలిపారు. ఈరోజు (గురువారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో బియ్యం ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బియ్యం అక్రమ అమ్మకాలపై సమాచారంతో రైడ్స్ నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికారులతో కలిసి హైదరాబాద్‌తో పాటు వివిధ చోట్ల తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. రైస్ ఇల్లీగల్ బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాక్‌కు మించి బియ్యం నిల్వ చేస్తే కేసులు పెడతామని స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రైస్ మిల్లర్స్, హోల్ సేలర్స్, రీటైలర్స్‌ను పిలిచి బియ్యం ధరలు తగ్గించాలని చెప్తున్నామని అన్నారు. ధరలు ఎందుకు పెరుగుతున్నాయన్న దానిపై స్టడీ చేస్తున్నామని.. బియ్యం ధరలు తగ్గించని వారిపై కేసులు తప్పవని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు బియ్యం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. 28 ఎల్ఎమ్‌టీ స్టాక్స్ ఉన్నాయని తెలిపారు. 25 కేజీలకు బదులు 23, 24 కేజీల రైస్ బ్యాగ్‌లను అమ్ముతున్నట్లు సమాచారం వచ్చిందని.. అలాంటి వారి ట్రేడ్ లైసెన్స్‌లను రద్దు చేస్తామని సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు.

మియాపూర్ భూవివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో విజయం

550 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి పరిరక్షణకు కీలక ముందడుగు.. ప్రైవేట్ వ్యక్తుల అప్పీళ్లు కొట్టివేత

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29:
మియాపూర్ భూవివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో కీలక విజయం లభించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ పరిధిలోని సర్వే నంబర్లు 100, 101కు సంబంధించిన భూ వివాదంపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. ప్రైవేట్ వ్యక్తులు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేసినట్లు సమాచారం. ఈ పరిణామం రాష్ట్రంలోని విలువైన ప్రభుత్వ భూముల పరిరక్షణకు కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

23 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదానికి కీలక మలుపు

మియాపూర్‌లోని సర్వే నంబర్లు 100, 101కు సంబంధించిన భూ వివాదంపై 2003లో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ప్రైవేట్ వ్యక్తులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ కేసు దాదాపు 23 ఏళ్లపాటు పెండింగ్‌లో ఉండటంతో భూములపై హక్కులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తాజాగా సుప్రీంకోర్టు అప్పీళ్లను కొట్టివేయడంతో ఈ వివాదంలో కీలక పరిణామం చోటుచేసుకుంది.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చొరవ

మియాపూర్ పరిధిలో 550 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న భూముల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రభుత్వ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారం, న్యాయపరమైన చర్యల వేగవంతం, విలువైన ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంటోంది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం ద్వారా ప్రభుత్వ భూములపై హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం చొరవ చూపుతోంది. ఇందులో భాగంగానే మియాపూర్ భూవివాదం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. మియాపూర్ ప్రాంతంలో భూముల విలువ భారీగా ఉండటంతో ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది. 550 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న భూముల విషయంలో ప్రభుత్వానికి అనుకూలంగా పరిణామం చోటుచేసుకోవడం ద్వారా వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు మార్గం సుగమమవుతుందని భావిస్తున్నారు.

ఎల్‌నినో ప్రభావాలపై కళారూపాలతో ప్రజల్లో చైతన్యం

సాంస్కృతిక సారథి కళాకారుల సేవలను విస్తృతంగా వినియోగించాలి: మంత్రి జూపల్లి

కళాకారులు లేని జిల్లాలకు ఇతర ప్రాంతాల నుంచి సర్దుబాటు

హైదరాబాద్; ట్రైనెట్ న్యూస్,
అక్టోబర్ 29: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తలెత్తే వర్షాభావం, నీటి ఎద్దడి, ఇతర దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. పాటలు, కళా

ప్రదర్శనలు, జానపద కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన సమీక్షలో ఈ మేరకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించుకోవడం, విద్యుత్ ఆదా చేయడం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళారూపాలు, పాటలు, నాటికలు, కళా ప్రదర్శనల ద్వారా సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.

కొన్ని జిల్లాల్లో సాంస్కృతిక సారథి కళాకారులు అందుబాటులో లేని విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆయా ప్రాంతాల్లో కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహించేందుకు ఇతర జిల్లాల కళాకారులను సర్దుబాటు చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల మధ్య సమన్వయంతో కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సూచించారు.

హైదరాబాద్‌కు 18 మంది కళాకారులు

మంత్రి ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లాలో అవగాహన కార్యక్రమాల నిర్వహణ కోసం భాషా, సాంస్కృతిక శాఖ 18 మంది సాంస్కృతిక సారథి కళాకారులను కేటాయించింది. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సులభంగా అర్థమయ్యే రీతిలో చేరవేసేందుకు కళాకారుల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులు నిర్ణయించారు. ఈ సమీక్షలో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్, భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 30, 2026
www.trinetnews.com

నిమ్స్‌లో భారీ అవినీతి కలకలం.. ఏకకాలంలో ఏసీబీ, ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ అధికారుల సోదాలు!

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29: నగరంలోని ప్రతిష్ఠాత్మక నిమ్స్ ఆసుపత్రిలో మరోసారి ఏసీబీ తనిఖీలు కలకలం రేపుతున్నాయి. డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌కు సంబంధించిన వ్యవహారంలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో అధికారులు సోదాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఆసుపత్రిలోని పరిపాలనా విభాగం, క్యాంటీన్, మెడికల్ స్టోర్స్, సర్జికల్ స్టోర్స్‌లలో అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.

క్యాంటీన్, మెడికల్ స్టోర్స్ నుంచి లంచాలు?

నిమ్స్‌లోని క్యాంటీన్, మెడికల్ స్టోర్స్, సర్జికల్ స్టోర్స్ కేంద్రంగా భారీగా లంచాల వ్యవహారం సాగినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ విభాగాల నుంచి కీలక స్థానాల్లో ఉన్న కొంతమంది అధికారులకు ముడుపులు అందుతున్నాయన్న ఆరోపణలపై ఏసీబీ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో రూ.50 లక్షల వరకు లంచాలు చేతులు మారినట్లు గుర్తించినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, ఈ మొత్తానికి సంబంధించి అధికారిక నిర్ధారణ వెలువడాల్సి ఉంది.

రికార్డుల పరిశీలన.. కీలక పత్రాల స్వాధీనం

నిమ్స్ పరిపాలనా విభాగంలో ఏసీబీ అధికారులు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. లావాదేవీలు, నిర్వహణకు సంబంధించిన పత్రాలు, ఇతర కీలక రికార్డులను తనిఖీ చేస్తూ అవసరమైన సమాచారాన్ని సేకరిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఆసుపత్రి క్యాంటీన్‌లోనూ అధికారులు ముమ్మరంగా సోదాలు నిర్వహిస్తున్నారు.

సర్జికల్ స్టోర్‌లో మందులు, పరికరాల తనిఖీ

సర్జికల్ స్టోర్‌లో మందులు, వైద్య పరికరాల నిల్వలను పరిశీలించేందుకు నలుగురు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో కూడిన బృందం తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. మందుల నిల్వలు, సరఫరా వివరాలు, స్టాక్ రిజిస్టర్లు, సంబంధిత రికార్డులను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మందులు, వైద్య పరికరాల కొనుగోళ్లు, నిల్వలు, పంపిణీ వ్యవహారాల్లో ఏవైనా అక్రమాలు జరిగాయా అనే కోణంలో తనిఖీలు సాగుతున్నట్లు సమాచారం.

మూడు విభాగాల అధికారులతో ఏకకాలంలో సోదాలు

ఏసీబీ, ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ విభాగాల అధికారులు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించడం ఆసుపత్రి వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. క్యాంటీన్‌లో ఆహార నాణ్యత, నిర్వహణకు సంబంధించిన అంశాలను ఫుడ్ సేఫ్టీ అధికారులు పరిశీలిస్తుండగా, మెడికల్, సర్జికల్ స్టోర్స్‌లో మందులు, వైద్య పరికరాల నిల్వలు, రికార్డులను డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీ చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ సోదాల్లో వెలుగులోకి వచ్చే అంశాలు నిమ్స్ ఆసుపత్రిలోని పరిపాలనా వ్యవహారాలపై కీలక ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే లంచాల ఆరోపణలు, రూ.50 లక్షల వ్యవహారం, సంబంధిత వ్యక్తుల పాత్రపై పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడైన తర్వాతే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఏసీబీ విచారణ పూర్తయితే మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించండి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29: పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కదిరివన్ పలని, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ నారాయణతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా , జిల్లాలో రెవెన్యూ పరిపాలన, భూములకు సంబంధించిన అంశాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందిస్తున్న సేవల పురోగతి పై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూముల క్రమబద్ధీకరణ, భూ గరిష్ఠ పరిమితి అంశాలు, రాష్ట్ర రహదారి , జాతీయ రహదారి , మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూముల అంశాలతో పాటు చెరువుల స్థితిగతులు, ప్రభుత్వ ల్యాండ్ బ్యాంక్, లీజుకు ఇచ్చిన ప్రభుత్వ భూములు, నిషేధిత భూములు, న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్‌లో ఉన్న భూములు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు సంబంధించిన అంశాలను ఆమె సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మాట్లాడుతూ నిర్ణీత గడువుల్లో దరఖాస్తులను పరిష్కరించడంతో పాటు జీరో పెండెన్సీ సాధించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. బీపాస్ , బిల్డ్‌నౌ ద్వారా అందిన దరఖాస్తుల పెండెన్సీ కి గల కారణాలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చేయూత పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, డివిజన్ స్థాయి ప్రజావాణి అర్జీలు, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే గృహ పథకాల అమలు పురోగతిని సమీక్షించడంతో పాటు మీ సేవ ద్వారా జారీ చేసే ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఇతర ధ్రువీకరణ పత్రాల పెండెన్సీని పరిశీలించి వెనువెంటనే అందజేయాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే సంబంధిత అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు రామకృష్ణ, సాయిరాం, ప్రత్యేక ఉప కలెక్టర్లు అపర్ణ (భూసేకరణ), రవి (భూ పరిరక్షణ), శ్రీనివాస్, వెంకటేశ్వర్లు (భూ గరిష్ఠ పరిమితి), భూ పరిరక్షణ అధికారి లావణ్య, జిల్లా సర్వే అధికారి వెంకట్ రెడ్డి, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ చక్రవర్తి, ప్రత్యేక కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ జ్యోతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి వెంకట్రామిరెడ్డి తో సెక్షన్ సూపరింటెండెంట్లు, డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారులు పాల్ సింగ్, ఇంద్రాణి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

గౌరవప్రదమైన సంరక్షణతో వ్యసన విముక్తి

రాయ్‌వాలా ప్రభుత్వ పునరావాస కేంద్రాన్ని సందర్శించిన మోనా కె. ఖంధార్
వైద్యం, కౌన్సెలింగ్‌కు అనుబంధంగా యోగా తదితర సాధనలపై అధ్యయనానికి ప్రతిపాదన

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29 : మాదకద్రవ్యాల వ్యసనం నుంచి కోలుకుంటున్న ప్రతి వ్యక్తికీ సంరక్షణ, గౌరవం, సహనం, జీవితాన్ని తిరిగి నిర్మించుకునే అవకాశం లభించాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి మోనా కె. ఖంధార్ పేర్కొన్నారు. ఉత్తరాఖండ్‌లోని రాయ్‌వాలా ప్రభుత్వ మాదకద్రవ్యాల వ్యసన విముక్తి, పునరావాస కేంద్రాన్ని ఆమె సందర్శించారు. సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ యూత్ అండ్ మాసెస్ (ఎస్‌పీవైఎం) నిర్వహిస్తున్న ఈ కేంద్రంలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి, వారి అనుభవాలను, అమలవుతున్న పునరావాస కార్యక్రమాలను తెలుసుకున్నారు.

వైద్య చికిత్స, నిపుణుల కౌన్సెలింగ్, క్రమబద్ధమైన దినచర్య, ఆరోగ్య సాధనలు, చికిత్స పొందుతున్న వారి భాగస్వామ్యంతో కేంద్రం అనుసరిస్తున్న సమగ్ర విధానాన్ని ఆమె పరిశీలించారు. వ్యసనం నుంచి కోలుకోవడం క్రమంగా జరిగే ప్రక్రియ అని, ఆరోగ్యకరమైన అలవాట్లు, మనసులోని విషయాలను పంచుకోవడం, ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించుకోవడం కుటుంబ, సామాజిక జీవితంలోకి తిరిగి అడుగుపెట్టేందుకు దోహదపడతాయని తెలిపారు.

వ్యసన విముక్తి కార్యక్రమాల్లో యోగా, ధ్యానం, ప్రకృతి వైద్యం వంటి తగిన ఆరోగ్య సాధనలను అనుసంధానించే అవకాశాలపై ఆయుష్ మంత్రిత్వ శాఖతో చర్చించాలని భావిస్తున్నట్లు ఖంధార్ వెల్లడించారు. రాయ్‌వాలా కేంద్రం అనుభవాలను ప్రాతిపదికగా తీసుకుని ప్రయోగాత్మక ప్రాజెక్టులను పరిశీలించవచ్చన్నారు. అయితే, శాస్త్రీయ ఆధారాలున్న వైద్య చికిత్స, వృత్తిపరమైన కౌన్సెలింగ్‌కు అనుబంధంగా, తగిన వైద్య పర్యవేక్షణలోనే ఈ సాధనలను పరీక్షించాలని స్పష్టం చేశారు.

ప్రతిపాదిత కార్యక్రమాలకు క్రమబద్ధమైన ప్రణాళిక, వివరాల నమోదు, శాస్త్రీయ మూల్యాంకనం అవసరమని ఆమె పేర్కొన్నారు. వాటి భద్రత, స్వీకరణయోగ్యత, సాధ్యమైన ప్రయోజనాలను అంచనా వేసేందుకు వైద్యులు, ఆయుష్ నిపుణులు, మానసిక ఆరోగ్య నిపుణులు, పరిశోధనా సంస్థలు, పునరావాస నిపుణులు కలిసి పనిచేయవచ్చన్నారు. అధ్యయన ఫలితాలు, సంబంధిత మంత్రిత్వ శాఖల ఆమోదానికి అనుగుణంగా విజయవంతమైన విధానాలను దేశంలోని ఇతర ప్రభుత్వ సహాయ పునరావాస కేంద్రాల్లో అనుసరించే అంశాన్ని పరిశీలించవచ్చని తెలిపారు.

పునరావాస కేంద్రాల్లో పారదర్శక నిర్వహణ, అర్హత కలిగిన నిపుణులు, సమర్థమైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలని ఖంధార్ సూచించారు. చికిత్స కోసం వచ్చిన వారికి హింస, బెదిరింపులు, అవమానాల నుంచి రక్షణ కల్పిస్తూ సురక్షితమైన, మానవీయ సేవలు అందించాలని స్పష్టం చేశారు. సిబ్బంది శిక్షణ, చికిత్స పొందుతున్న వారి భాగస్వామ్యం, నాణ్యతా ప్రమాణాల రూపకల్పనకు సంస్థల మధ్య సహకారం ఉపయోగపడుతుందన్నారు.

ఎస్‌పీవైఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్రంలో చికిత్స పొందుతున్న వారు తమ దినచర్యలు, సమూహ కార్యక్రమాలు, ఆరోగ్య సాధనలకు సంబంధించిన అనుభవాలను పంచుకున్నారని తెలిపారు. వ్యసనంతోపాటు కోలుకునే క్రమంలో ఎదురయ్యే శారీరక, మానసిక, సామాజిక సమస్యలను కూడా పరిష్కరించడం అవసరమన్నారు.

కేంద్రంలో యోగా, యోగనిద్ర, ఆక్యుప్రెషర్, మసాజ్, మడ్ థెరపీ, ఎప్సమ్ సాల్ట్ థెరపీ వంటి కార్యక్రమాలను విస్తృత పునరావాస వాతావరణంలో భాగంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇవి ఒత్తిడిని ఎదుర్కోవడానికి, ఆరోగ్యకరమైన దినచర్యను కొనసాగించడానికి ఉపయోగపడుతున్నట్లు నివాసితులు తెలిపారన్నారు. అయితే, ఈ కార్యక్రమాలు వైద్య చికిత్స, కౌన్సెలింగ్, వైద్యుల పర్యవేక్షణలో జరిగే వ్యసన విరమణ చికిత్సకు ప్రత్యామ్నాయం కావని స్పష్టం చేశారు. కోలుకునే ప్రక్రియలో వీటి భద్రత, ప్రభావాన్ని నిర్ధారించేందుకు క్రమబద్ధమైన అధ్యయనం అవసరమన్నారు.

రోజువారీ కార్యక్రమాలు, ఆహారం, వినోద కార్యకలాపాలపై నివాసితుల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. పరిసరాల నిర్వహణ, సహచరులకు సహకారం, ఉమ్మడి బాధ్యతల్లో భాగస్వామ్యం ద్వారా పరస్పర గౌరవం, ఆత్మీయత పెంపొందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన పునరావాస ప్రణాళికలు, గోప్యమైన ఫిర్యాదుల పరిష్కారం, కుటుంబ సభ్యుల భాగస్వామ్యం, చికిత్స అనంతరం సమాజంలో పునరేకీకరణ, నిరంతర సహాయ సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్శన సందర్భంగా ప్రస్తావించారు. నిరంతర పర్యవేక్షణ, స్వతంత్ర మూల్యాంకనంతో లభించే ఆధారాల మేరకే ప్రత్యేక ఆరోగ్య సాధనలను విస్తృతంగా అమలు చేయడంపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.

ఇటలీలో ఐఎన్ఎస్ త్రిశూల్ పర్యటన ముగింపు

భారత్--ఇటలీ నౌకాదళాల మధ్య వృత్తిపరమైన, సాంస్కృతిక పరస్పర కార్యక్రమాలు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29 : మధ్యధరా సముద్రంలో కొనసాగుతున్న కార్యాచరణ మోహరింపులో భాగంగా ఇటలీలోని చివిటావెక్కియా నౌకాశ్రయానికి చేరుకున్న భారత నౌకాదళ యుద్ధనౌక ఐఎన్ఎస్ త్రిశూల్ తన సందర్శనను అక్టోబర్ 28న ముగించింది. ఈ పర్యటనలో వృత్తిపరమైన చర్చలు, పరస్పర నౌకా సందర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా భారత్--ఇటలీ నౌకాదళాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు.

నౌకాశ్రయంలో ఉన్న సమయంలో ఐఎన్ఎస్ త్రిశూల్ సిబ్బంది ఇటలీ నౌకాదళ అధికారులతో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజల సందర్శనార్థం నౌకను అందుబాటులో ఉంచడంతో ప్రవాస భారతీయులు, స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

వృత్తిపరమైన పరస్పర కార్యక్రమాల్లో భాగంగా ఐఎన్ఎస్ త్రిశూల్ కమాండింగ్ అధికారి ఇటలీ నౌకాదళ ఫ్లీట్ కమాండర్‌ను కలిశారు. త్రిశూల్ సిబ్బంది చివిటావెక్కియాలోని ఇటలీ విమానవాహక నౌక ఐటీఎస్ కావూర్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమాలు ఇరు నౌకాదళాల సిబ్బందికి అనుభవాలను పంచుకునేందుకు అవకాశం కల్పించాయి.

ఇటలీలో భారత రాయబారి వాణీ రావు, ఇటలీ నౌకాదళ ఫ్లీట్ కమాండర్, సీఎన్‌సీఎన్ఏవీ వైస్ అడ్మిరల్ ఆరేలియో డి కరోలిస్ ఐఎన్ఎస్ త్రిశూల్‌ను సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. నౌకపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలోనూ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి చివిటావెక్కియా మేయర్, ఇటలీ నౌకాదళం, కోస్ట్‌గార్డ్ ఉన్నతాధికారులు, 13 దేశాల రక్షణ దౌత్య ప్రతినిధులు, పౌర ప్రముఖులు, ప్రవాస భారతీయులు హాజరయ్యారు. నౌకాదళ ప్రతినిధులు, దౌత్యాధికారులు, స్థానిక సమాజం మధ్య పరస్పర పరిచయాలకు ఈ వేదిక దోహదపడింది.

భారత్--ఇటలీ మధ్య సుదీర్ఘ సముద్ర భాగస్వామ్యాన్ని ఈ సందర్శన ప్రతిబింబించింది. పరస్పర అవగాహన, వృత్తిపరమైన సంబంధాలను పెంపొందించడంలో నిరంతర నౌకాదళ సహకారం ప్రాధాన్యాన్ని చాటింది. పర్యటన అనంతరం ఐఎన్ఎస్ త్రిశూల్ మధ్యధరా సముద్రంలో తన తదుపరి దశ కార్యాచరణ కోసం బయలుదేరింది.

హైదరాబాద్‌లో నీటి వృథాకు చెక్.. ‘పానీ’ యాప్ ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

అక్టోబర్ 29;భాగ్యనగరంలో తాగునీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు రూపొందించిన ‘పానీ’ యాప్‌ను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. తాగునీటి సంరక్షణ కోసం హైదరాబాద్ జలమండలి (ఎచ్ఎంబీఎస్ఎస్బీ) ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు నగర పౌరులను భాగస్వాములను చేస్తూ ‘పానీ’ పేరుతో యాప్‌ను సిద్ధం చేసింది. దీనిని నేడు (గురువారం) జలమండలి కార్యాలయంలో మంత్రి పొన్నం, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ‘పానీ’ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. కేవలం జలమండలి అధికారులు, సిబ్బంది ద్వారానే అన్ని ప్రాంతాల్లో నీటి సంరక్షణ సాధ్యం కాదని పేర్కొన్నారు. అందుకే ప్రజలనూ భాగస్వాములను చేస్తున్నట్లు చెప్పారు. నీటి సంరక్షణపై ఆసక్తి ఉన్న ప్రతి పౌరుడు ఇందులో ‘సేవ్ వాటర్ వాలంటీర్’గా నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు మంత్రి తెలిపారు. ఈ యాప్‌లో ప్రతి పౌరుడు నమోదు చేసుకుని, వాలంటీర్‌గా ఫిర్యాదు చేయాలని పొన్నం సూచించారు. మరోవైపు, మహా నగరంలో భారీ వర్షాలు పడినప్పుడు నీటిని సంరక్షించడంపై ప్రజలు తగిన శ్రద్ధ చూపడం లేదని మంత్రి పేర్కొన్నారు. భూగర్భ జలాలను పెంచాల్సిన అవసరం ఉందని, ఈ బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇందుకు ప్రతి ఇంటి ఆవరణలోనూ ఇంకుడుగుంత ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసిపట్టాలని పిలుపునిచ్చారు. నగర ప్రజలపై జరిమానాలు విధించడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, నీటి పొదుపుపై అవగాహన కల్పించడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

ఆర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నష్టపోయిన బాధితులను అన్నివిధాలా ఆదుకుంటా: సీఎం చంద్రబాబు

అమరావతి, ట్రైనెట్ న్యూస్,

ఆర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నష్టపోయిన బాధితులను అన్నివిధాలా ఆదుకుంటామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారు. బాధితులను అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తుఫాన్‌ను అనుక్షణం పర్యవేక్షించంతో ప్రాణనష్టం తగ్గిందని వ్యాఖ్యానించారు. తుఫాన్ బాధితులు ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. ప్రభావిత ప్రాంతాల్లో ఈరోజు (గురువారం) ఏరియల్ వ్యూ ద్వారా ఆయా ప్రాంతాల్లోని పంటలను సీఎం పరిశీలించారు. పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ముఖ్యమంత్రి పరిశీలించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఏపీలో ఆర్నబ్ తుఫాన్ ప్రభావం దారుణంగా ఉంది..

ఏపీలో ఆర్నబ్ తుఫాన్ ప్రభావం దారుణంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. చెట్లు ఎక్కడా కూడా రోడ్డుకు అడ్డంగా లేకుండా వేగంగా కట్ చేసి క్లియర్ చేశామని తెలిపారు. జనరేటర్లు పెట్టాలని చెప్పినా కొందరు అధికారులు ఆ పని చేయలేదని.. దానివల్ల కొంత ఇబ్బంది వచ్చిందని అన్నారు. కోనసీమలో 8వేల విద్యుత్ స్తంభాలు పడిపోయాయని చెప్పారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో కరెంట్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు నుంచి విద్యుత్ సిబ్బందిని పిలిపించి రెండు రోజుల్లో చివరి ప్రాంతం వరకు కరెంట్ అందిస్తామని చెప్పారు. తుఫాన్ సహాయక పర్యవేక్షణకు త్వరలో ఎస్‌ఓపీ విధానాన్ని తెస్తామని అన్నారు. రాష్ట్రంలో తుఫాన్‌కు రూ.6500 కోట్ల నష్టం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తుఫాన్ నష్టం అంచనా బృందాలు వస్తాయని.. అవసరమైతే కోనసీమకు మళ్లీ తాను వస్తానని మాటిచ్చారు. పంటలకు భీమా చేయించడంతో నష్ట పరిహారం వస్తుందని చెప్పారు. తుఫాన్ క్రాస్ అయ్యే సమయంలో 35,000 మంది అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో తాను పాల్గొన్నానని తెలిపారు. తీర ప్రాంత మండలాల్లో విద్యుత్ కేబుల్స్ అండర్ గ్రౌండ్‌లో వేస్తే నష్టం తగ్గించవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఏరియల్ వ్యూ ద్వారా పంటల పరిశీలన..

ఏరియల్ వ్యూ పర్యటనలో భాగంగా తొలుత అమరావతి నుంచి సీఎం బయలుదేరి కాట్రేనికోన మండలం చెయ్యేరుకు చేరుకున్నారు. మార్గం మధ్యలో ఏరియల్ వ్యూ ద్వారా ఆర్నబ్ తుఫాన్ వల్ల నష్టపోయిన వరిచేలు, అరటి, కొబ్బరి తోటలు, ఆక్వా చెరువులను ముఖ్యమంత్రి పరిశీలించి, రైతులకు భరోసా కల్పించారు. ఏరియల్ వ్యూ ద్వారా కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ ప్రాంతాల్లో తుఫాన్ ప్రభావాన్ని పరిశీలించారు. నిమ్మకూరు, పామర్రు, బంటుమిల్లి, నరసాపురం, పాలకొల్లు, అమలాపురం, కాట్రేనికోన ప్రాంతాల్లో నీట మునిగిన పొలాలను, కూలిన కొబ్బరి చెట్లను పరిశీలించి అన్నదాతలతో మాట్లాడారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు నష్టం జరిగిందనే అంశాలను సీఎం చంద్రబాబుకు.. తన సెక్రటరీ ప్రద్యుమ్న వివరించారు.

రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి..

వేట్లపాలెంలో ఆర్నబ్ తుఫాన్ బాధిత రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. నీట మునిగిన పొలాలను ఆయన పరిశీలించారు. అధికారులు చేపడుతున్న సహాయక చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తుఫాన్‌పై తమ ప్రభుత్వం వెంటనే వేగంగా స్పందించిందని ముఖ్యమంత్రి అన్నారు. స్థానికంగా ఉన్న ఉద్యోగులు తమకు సూచనలను అందించారని స్థానికులు తెలిపారు. 15 రోజుల్లో కోతకు వచ్చే దశలో సాగు ఉండగా తుఫాన్ రావడంతో నష్టపోయామని.. దిగుబడి పడిపోతుందని సీఎం దృష్టికి స్థానిక రైతులు తీసుకువచ్చారు. పంటల బీమా చేయించారా..?, లేదా..? అని స్థానిక అధికారులను ముఖ్యమంత్రి అడిగారు. చేయించామని అధికారులు తెలిపారు. దెబ్బతిన్న కొబ్బరి చెట్లను పరిశీలించారు. మువ్వ మొత్తం రాలిపోయిందని దీని వల్ల నష్టం ఎక్కువగా ఉంటుందని కొబ్బరి రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. 1996లో హరికేన్ తుఫాన్ సమయంలో చంద్రబాబు ముమ్మిడివరంలో హెలీకాప్టర్‌తో రోడ్డు మీద ల్యాండైన విషయాన్ని స్థానిక రైతులు గుర్తు చేశారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు తమ ప్రాంత వాసులకు ముందుగా చంద్రబాబే గుర్తుకువస్తారని స్థానికులు వివరించారు. సీఎం చంద్రబాబు పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కోనసీమ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణపై కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాతో ప్రత్యేక సమావేశం

ఖేలో ఇండియా గేమ్స్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి -- కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయాలి

క్రీడాకారులకు ప్రపంచస్థాయి సదుపాయాలు కల్పించాలి.. ఏర్పాట్లన్నీ పకడ్బందీగా పూర్తి చేయాలిలి

ఖేలో ఇండియా గేమ్స్ ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని కోరిన మంత్రి వాకిటి శ్రీహరిలి

క్రీడా రంగంలో తెలంగాణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా కార్యాచరణలి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29:
తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా గేమ్స్ విజయవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఏర్పాట్లు, కార్యాచరణ ప్రణాళికపై కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాతో న్యూఢిల్లీలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని, రాష్ట్రంలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను కేంద్ర మంత్రితో చర్చించారు. తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, దేశవ్యాప్తంగా క్రీడాకారులు, క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయా సూచించారు. ఈ జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నిర్ణీత సమయంలో అవసరమైన ఏర్పాట్లన్నింటినీ పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

క్రీడల నిర్వహణకు పకడ్బందీ ప్రణాళిక

ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణ అనేది కేవలం క్రీడా పోటీలకే పరిమితం కాకుండా, రాష్ట్ర క్రీడా సామర్థ్యాన్ని దేశానికి పరిచయం చేసే గొప్ప అవకాశమని ఈ సందర్భంగా చర్చించారు. క్రీడా వేదికల సిద్ధత, మౌలిక సదుపాయాల కల్పన, క్రీడాకారులకు వసతి, రవాణా, భద్రత, వైద్య సదుపాయాలు, సాంకేతిక ఏర్పాట్లు, పోటీల నిర్వహణకు అవసరమైన సిబ్బంది సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర మంత్రి సూచించారు.

దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, కోచ్‌లు, సహాయక సిబ్బంది, అధికారులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. క్రీడాకారులు తమ ప్రతిభను పూర్తిస్థాయిలో ప్రదర్శించేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు, పోటీల నిర్వహణలో పారదర్శకత, సమయపాలన, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఖేలో ఇండియా ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రిని ఆహ్వానించాలి–వాకిటి శ్రీహరి

ఈ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాను ప్రత్యేకంగా కోరుతూ, తెలంగాణలో జరగనున్న ఖేలో ఇండియా గేమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి ప్రారంభోత్సవానికి హాజరైతే ఖేలో ఇండియా గేమ్స్‌కు మరింత జాతీయ ప్రాధాన్యత లభిస్తుందని, దేశవ్యాప్తంగా యువ క్రీడాకారులకు స్ఫూర్తి కలుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. క్రీడలను ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అనుగుణంగా తెలంగాణలోనూ క్రీడా సంస్కృతిని మరింత విస్తరించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఖేలో ఇండియా గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి క్రీడా రంగంలో జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న క్రీడా మౌలిక సదుపాయాలను దేశానికి పరిచయం చేసే అవకాశం లభిస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు.

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ప్రజెంటేషన్

ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణ కోసం తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ రూపొందించిన సమగ్ర ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర మంత్రికి వివరించారు. క్రీడల నిర్వహణకు సంబంధించి రూపొందించిన కార్యాచరణ, క్రీడా వేదికల సన్నద్ధత, అవసరమైన మౌలిక సదుపాయాలు, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, క్రీడాకారులకు కల్పించాల్సిన సదుపాయాలు తదితర అంశాలను ప్రజెంటేషన్‌లో వివరించారు.

ఈ సందర్భంగా కేంద్ర క్రీడల శాఖ సూచనలకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లను మరింత పటిష్టం చేసుకోవడం, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో ముందుకు సాగడం, ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుంటోందని, క్రీడల నిర్వహణలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ క్రీడాకారులకు మెరుగైన అనుభవాన్ని అందించేందుకు కృషి చేస్తోందని ఈ సందర్భంగా అధికారులు వివరించారు.

తెలంగాణ యువతలో క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం

ఖేలో ఇండియా వంటి జాతీయ స్థాయి క్రీడా పోటీలు రాష్ట్రంలోని యువతకు తమ ప్రతిభను చాటుకునేందుకు గొప్ప వేదికగా నిలుస్తాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి, వారికి తగిన శిక్షణ, ప్రోత్సాహం, అవసరమైన సదుపాయాలు అందించేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు దోహదపడతాయి.

తెలంగాణలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే క్రీడాకారులను తయారు చేయడం వంటి లక్ష్యాల సాధనకు ఖేలో ఇండియా గేమ్స్ ఒక కీలక అవకాశంగా నిలవనున్నాయి. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అవకాశాలు, ప్రతిభావంతులైన యువతకు తగిన ప్రోత్సాహం కల్పించడం ద్వారా తెలంగాణను క్రీడా రంగంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

ఈ ప్రత్యేక సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కేంద్ర క్రీడల శాఖతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం సమష్టి కృషితో ఖేలో ఇండియా గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేశారు.

తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణను రాష్ట్ర ప్రతిష్టకు ప్రతీకగా నిలిపి, యువ క్రీడాకారులకు గొప్ప అవకాశాలను కల్పించడంతో పాటు, దేశ క్రీడా రంగంలో తెలంగాణ పాత్రను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

అటానమస్ వ్యవస్థలు, రోబోటిక్స్‌తో పరిశోధనల్లో కొత్త అవకాశాలు

ఫిజికల్ ఏఐ పురోగతికి పరిశ్రమలు--విద్యాసంస్థల సమన్వయం కీలకం

ఎస్టిక్--2026 సదస్సులో నిపుణుల చర్చ

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29 :
స్వయంప్రతిపత్తితో పనిచేసే అటానమస్ వ్యవస్థలు, ఫిజికల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్ రంగాలు సమీప భవిష్యత్తులో శాస్త్రీయ పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణల్లో తీసుకురానున్న మార్పులపై నిపుణులు చర్చించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్ (ఎస్టిక్)--2026లో ఈ అంశాలపై ప్రత్యేక సమావేశం జరిగింది.

సమావేశాన్ని ప్రారంభించిన కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ (డీఎస్‌టీ) కార్యదర్శి ప్రొఫెసర్ ఉమేష్ వి. వాఘ్మారే మాట్లాడుతూ.. శాస్త్రీయ ఆలోచనలను సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలుగా మార్చేందుకు పరిశ్రమలు, విద్యాసంస్థలు, పరిశోధకులు, స్టార్టప్‌లు, సాంకేతిక వినియోగదారుల మధ్య సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పరిశోధన ఫలితాలను ఆచరణాత్మక అనువర్తనాలుగా తీర్చిదిద్దేందుకు ఆయా వర్గాల నిరంతర పరస్పర చర్చలు దోహదపడతాయన్నారు.

నేషనల్ మిషన్ ఆన్ ఇంటర్‌డిసిప్లినరీ సైబర్--ఫిజికల్ సిస్టమ్స్ కింద దేశంలోని 25 ప్రముఖ విద్యాసంస్థల్లో టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రయోగశాలల్లో రూపుదిద్దుకున్న ఆలోచనలను మార్కెట్‌లోకి తీసుకెళ్లేందుకు ఈ హబ్‌లు విద్యాసంస్థలు, పరిశ్రమలు, స్టార్టప్‌ల మధ్య అనుసంధాన వేదికలుగా పనిచేస్తున్నాయన్నారు.

ఈ మిషన్ తొలి దశ 2027 డిసెంబర్‌లో ముగియనుందని

వాఘ్మారే వెల్లడించారు. రెండో దశ ప్రణాళికల రూపకల్పనకు సమావేశంలో నిపుణులు, భాగస్వాములు అందించే అభిప్రాయాలు, సూచనలు ఉపయోగపడతాయని చెప్పారు. కీలకోపన్యాసం, ఆహ్వానిత ప్రసంగాలు, ప్యానెల్ చర్చల ద్వారా విభిన్న రంగాల అనుభవాలను పంచుకునేందుకు సమావేశం అవకాశం కల్పించింది.

నీతి ఆయోగ్ సభ్యుడు ప్రొఫెసర్ అభయ్ కరందికర్ మాట్లాడుతూ.. ఫిజికల్ ఏఐ అభివృద్ధిలో కృత్రిమ మేధతోపాటు సమగ్ర వ్యవస్థల రూపకల్పన కూడా కీలకమని వివరించారు. భౌతిక ప్రపంచంలో పనిచేసే మేధో వ్యవస్థల విజయానికి విశ్వసనీయ సెన్సర్లు, సమర్థమైన యాక్చుయేటర్లు, తక్షణ కంప్యూటింగ్, పటిష్ఠ నియంత్రణ అల్గోరిథమ్‌లు, తక్కువ జాప్యంతో సమాచార ప్రసారం, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించే హార్డ్‌వేర్ అవసరమన్నారు.

కర్మాగారాల్లో పనిచేసే రోబోలు, స్వయంచాలక వాహనాల్లో పొరపాట్లు జరిగితే తక్షణ భౌతిక ప్రభావాలు ఉంటాయని కరందికర్ పేర్కొన్నారు. అందువల్ల ఈ రంగ పరిశోధనల్లో విశ్వసనీయత, పనితీరు ధ్రువీకరణ, ప్రమాద నివారణ, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

సిస్టమ్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్, తయారీ, ఎంబెడెడ్ వ్యవస్థలు, డిజైన్, టెలికమ్యూనికేషన్స్, సాఫ్ట్‌వేర్ రంగాల్లో భారత్‌కు ఉన్న సామర్థ్యాలు అటానమస్ సాంకేతికతల అభివృద్ధికి పునాదిగా నిలుస్తాయని తెలిపారు. రోబోటిక్స్, స్వయంచాలక వాహనాలు, ఇతర సైబర్--ఫిజికల్ వ్యవస్థల్లో అధునాతన అల్గోరిథమ్‌లను అనుసంధానించడం ద్వారా మరింత సురక్షితమైన, నమ్మదగిన సాంకేతికతలను అభివృద్ధి చేయవచ్చన్నారు.

ఫిజికల్ ఏఐలో పురోగతికి ఎంబెడెడ్ వ్యవస్థలు, ఏఐ నమూనాలు, అల్గోరిథమ్‌లపై పనిచేస్తున్న నిపుణుల సమన్వయం అవసరమని కరందికర్ చెప్పారు. ప్రత్యేక ఫిజికల్ ఏఐ మిషన్ ప్రతిపాదనపై భాగస్వామ్య వర్గాలతో సంప్రదింపులు జరిగినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమలవుతున్న సైబర్--ఫిజికల్ సిస్టమ్స్ మిషన్ ద్వారా ఏర్పడిన సామర్థ్యాల ఆధారంగా, దాని తదుపరి దశలో ఈ రంగానికి ప్రాధాన్యం కల్పించే అవకాశాన్ని పరిశీలించవచ్చని సూచించారు.

అక్టోబర్ 27 నుంచి 29 వరకు జరిగిన ఎస్టిక్--2026లో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో యాడ్‌వెర్బ్ టెక్నాలజీస్ చైర్మన్ జలజ్ ఎ. దానీ, ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ పి. రాజలక్ష్మి, ఐఐటీ ఢిల్లీకి చెందిన అశుతోష్ దత్ శర్మ, డాక్టర్ రోహన్ పాల్, ఐఐటీ ఇండోర్‌కు చెందిన ప్రొఫెసర్ సంతోష్ కె. విశ్వకర్మ పాల్గొన్నారు. మైక్రోసాఫ్ట్ ఇండియా మాజీ సీటీఓ డాక్టర్ రోహిణి శ్రీవత్స, ప్రొఫెసర్ కె. మాధవ కృష్ణ, ఎక్స్‌టెర్రా రోబోటిక్స్‌కు చెందిన ఆదిత్య ప్రతాప్ రాజావత్, డీటౌన్ రోబోటిక్స్‌కు చెందిన మానస్ ఉపాధ్యాయ్, ఒట్టోనమీ.ఐఓకు చెందిన రితుకర్ విజయ్ తదితరులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

గంగా పరివాహక ప్రాంతంలో సమగ్ర వరద నిర్వహణకు ప్రాధాన్యం

కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ అధ్యక్షతన గంగా వరద నియంత్రణ బోర్డు సమావేశం

భూగర్భ జలాల పునరుద్ధరణకు 'పునః భరణ్' మొబైల్ యాప్ ప్రారంభం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29 :
గంగా పరివాహక ప్రాంతంలో వరదలు, నదీ తీరాల కోత, మురుగునీటి పారుదల సమస్యల పరిష్కారానికి కేంద్రం--రాష్ట్రాల సమన్వయంతో సమగ్ర చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని గంగా వరద నియంత్రణ బోర్డు సమావేశం పునరుద్ఘాటించింది. కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ అధ్యక్షతన అక్టోబర్ 27న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో బోర్డు 19వ సమావేశం జరిగింది.

సమావేశంలో గంగా పరివాహక ప్రాంతంలో కొనసాగుతున్న వరద నియంత్రణ కార్యక్రమాలు, అంతర్రాష్ట్ర సమన్వయం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై చర్చించారు. వరద ముప్పు అంచనాల ఆధారంగా ప్రణాళికలు రూపొందించడం, సాంకేతిక ప్రమాణాలను మెరుగుపరచడం, ప్రాజెక్టులను సకాలంలో అమలు చేయడంపై దృష్టి సారించారు.

ఈ సందర్భంగా మంత్రి పాటిల్ 'పునః భరణ్' మొబైల్ యాప్‌ను ప్రారంభించారు. జాతీయ జల మిషన్ సహకారంతో భాస్కరాచార్య నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్పేస్ అప్లికేషన్స్ అండ్ జియోఇన్ఫర్మాటిక్స్ అభివృద్ధి చేసిన ఈ యాప్.. భూగర్భ జలాలను కృత్రిమంగా పునర్భరణ చేసేందుకు అనువైన ప్రదేశాలను శాస్త్రీయంగా గుర్తించడానికి ఉపయోగపడనుంది.

గంగా వరద నియంత్రణ కమిషన్ (జీఎఫ్‌సీసీ) సవరించిన విధులు, పునర్వ్యవస్థీకరణపై బోర్డు చర్చించింది. పరివాహక ప్రాంత స్థాయిలో వరద నిర్వహణ ప్రణాళికలను బలోపేతం చేయడం, వరద నియంత్రణ పథకాల సాంకేతిక పరిశీలన, నదీ స్వరూపం, పూడిక నిక్షేపాలపై అధ్యయనాలు, వరద నిర్వహణ సమాచార వ్యవస్థ అభివృద్ధి వంటి అంశాలను పరిశీలించారు. ఈ మార్పులు సమన్వయం, సాంకేతిక మూల్యాంకనం, సకాల నిర్ణయాలకు తోడ్పడతాయని సమావేశం పేర్కొంది.

వరద ప్రమాదాల ఆధారంగా పరివాహక ప్రాంత మాస్టర్ ప్లాన్ల తయారీ, వంతెనల కింద నీటి ప్రవాహానికి తగిన మార్గాలు ఉన్నాయా అనే అంచనా, సమగ్ర ప్రాజెక్టు నివేదికల నాణ్యత పెంపుపైనా చర్చించారు. ఆధునిక సర్వే పద్ధతులు, పటిష్ఠ సాంకేతిక పరిశోధనలు, అవసరమైన చట్టబద్ధ అనుమతులు, ప్రాజెక్టుల అమలులో ఎదురయ్యే అడ్డంకుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

నదీ స్వరూపంలో మార్పులు, నీటి పారుదలకు అడ్డంకులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వరదలను తట్టుకునే సామర్థ్యం పెంపు వంటి అంశాల్లో కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని సమావేశం నొక్కిచెప్పింది.

గంగా పరివాహక ప్రాంతంలో వరదలు, తీరాల కోత, నీటి పారుదల సమస్యలపై సమన్వయ ప్రణాళికలు, చర్యల కోసం 1972 ఏప్రిల్ 18న గంగా వరద నియంత్రణ బోర్డును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కేంద్ర జలశక్తి మంత్రి అధ్యక్షతన పనిచేసే ఈ బోర్డులో సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలు, పరివాహక రాష్ట్రాల ముఖ్యమంత్రులు లేదా వారి ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. జీఎఫ్‌సీసీ చైర్మన్ సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

సమావేశంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి, కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్, నీతి ఆయోగ్ సభ్యుడు ప్రొఫెసర్ కె.వి. రాజు, బిహార్ ఉప ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి విజయ్ కుమార్ చౌదరి, ఉత్తరప్రదేశ్ జలశక్తి మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. గంగా పరివాహక రాష్ట్రాల ప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, సంబంధిత సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

వాతావరణ కార్యాచరణలో నగరాలకు కీలక పాత్ర కల్పించాలి

అరైజ్ సిటీస్ ఫోరంలో 'ఢిల్లీ డిక్లరేషన్--2026' ఆమోదం

స్థానిక సంస్థలకు నిధులు, నిర్ణయాల్లో భాగస్వామ్యం కల్పించాలని పిలుపు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29 : ప్రపంచ వాతావరణ లక్ష్యాలను సాధించేందుకు నగరాలు, స్థానిక ప్రభుత్వాలకు విధాన నిర్ణయాల్లో సముచిత భాగస్వామ్యం కల్పించాలని అరైజ్ సిటీస్ ఫోరం--2026 పిలుపునిచ్చింది. జాతీయ స్థాయి హామీలను స్థానిక కార్యాచరణగా మార్చేందుకు అన్ని స్థాయిల ప్రభుత్వాల మధ్య సమన్వయం, నగరాలకు నిధుల అందుబాటు, ప్రజల భాగస్వామ్యం అవసరమని స్పష్టం చేసింది. ఈ మేరకు అక్టోబర్ 28న 'ప్రపంచ వాతావరణ లక్ష్యాల కోసం స్థానిక కార్యాచరణపై ఢిల్లీ డిక్లరేషన్--2026'ను ఆమోదించింది. న్యూఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో అక్టోబర్ 27, 28 తేదీల్లో ఈ రెండో విడత సదస్సు జరిగింది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మద్దతుతో జాతీయ పట్టణ వ్యవహారాల సంస్థ (ఎన్ఐయూఏ) సహకారంతో ఐసీఎల్ఈఐ దక్షిణాసియా నిర్వహించింది. 18కుపైగా దేశాల్లోని 50కుపైగా నగరాల నుంచి 200 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. మూడు సాంకేతిక ప్రధాన సమావేశాలు, 14 సాంకేతిక చర్చా కార్యక్రమాలను నిర్వహించారు. 'భారత్ నుంచి అంటాల్యా వరకు--కట్టుబాటు, అమలు, ఫలితాలు' ఇతివృత్తంతో జరిగిన సదస్సు.. అభివృద్ధి చెందుతున్న దేశాల నగరాల అవసరాలు, అనుభవాలను అంతర్జాతీయ వాతావరణ చర్చల్లో ముందుకు తీసుకెళ్లాలని తీర్మానించింది. తుర్కియేలోని అంటాల్యాలో జరగనున్న కాప్--31కు ఢిల్లీ డిక్లరేషన్ ద్వారా ఉమ్మడి ప్రాధాన్యాలను తీసుకెళ్లనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముగింపు సమావేశంలో భారత్‌లో తుర్కియే రాయబారి అలీ మురాత్ ఎర్సోయ్ మాట్లాడుతూ.. 'భారత్ నుంచి అంటాల్యా' ప్రయాణం నిరంతర కార్యాచరణకు వేదిక కావాలని ఆకాంక్షించారు. వాతావరణ చర్చల్లో భారత్

అనుసరిస్తున్న 'వసుధైవ కుటుంబకం' భావనతో తమ ప్రాధాన్యాలకు అనుసంధానం ఉందన్నారు.

ఢిల్లీ మేయర్ ప్రవేశ్ వాహి మాట్లాడుతూ.. ప్రజా రవాణా ప్రోత్సాహం, ఎలక్ట్రిక్ బస్సుల విస్తరణ, చివరి గమ్యం వరకు రవాణా అనుసంధానం మెరుగుదలలో ఐసీఎల్ఈఐ దక్షిణాసియా సహకారాన్ని ప్రస్తావించారు. ఢిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతంలోని పురపాలక సంస్థలతో కలిసి వాయు నాణ్యత మెరుగుదలకు అవగాహన, ప్రయోగాత్మక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

యూఎన్ఎస్కాప్ దక్షిణ, నైరుతి ఆసియా ఉపప్రాంతీయ కార్యాలయ అధిపతి మికికో తనకా మాట్లాడుతూ.. జాతీయ వాతావరణ కార్యాచరణలో నగరాలను కేంద్రస్థానంలో ఉంచాలని సూచించారు. జాతీయంగా నిర్దేశిత వాతావరణ కట్టుబాట్లను స్థానిక ప్రణాళికలుగా మార్చాలని, నిర్ణయ ప్రక్రియలో మేయర్లకు భాగస్వామ్యం కల్పించాలని కోరారు. వాతావరణ నిధులు నగరాలకు చేరడంతోపాటు వాటిని సమర్థంగా వినియోగించే సామర్థ్యాన్ని పెంపొందించాలన్నారు.

డాక్టర్ వినయ్ పి. సహస్రబుద్ధే మాట్లాడుతూ.. సుస్థిర పట్టణ పాలనకు ప్రజల్లో నగరంతో అనుబంధ భావన పెరగడం అవసరమన్నారు. నగరాలను భవన సముదాయాలుగానే చూడకుండా, పరస్పర సహకారం, ఆత్మీయతతో కూడిన జీవన కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు.

వర్చువల్‌గా ప్రసంగించిన కాప్--31 క్లైమేట్ చాంపియన్, జీరో వేస్ట్ ఫౌండేషన్ అధ్యక్షుడు సమేద్ అగిర్‌బాష్.. స్థానిక నాయకులకు తమ సమాజాల అవసరాలు తెలుసని, వాటిని తీర్చేందుకు ఆర్థిక వనరులు, భాగస్వామ్యాలు అందించాలని పేర్కొన్నారు. ఢిల్లీ డిక్లరేషన్‌లో వ్యర్థరహిత విధానాలకు ప్రాధాన్యం ఇవ్వడాన్ని స్వాగతించారు.

ఎన్ఐయూఏ డైరెక్టర్ డాక్టర్ దేబోలినా కుందూ మాట్లాడుతూ.. సమగ్ర స్థానిక కార్యాచరణ, న్యాయబద్ధమైన స్వచ్ఛ ఇంధన పరివర్తన, అందుబాటులో నిధులు, అర్థవంతమైన ప్రజా భాగస్వామ్యానికి డిక్లరేషన్ ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ఐసీఎల్ఈఐ సెక్రటరీ జనరల్ జినో వాన్ బిగిన్ మాట్లాడుతూ.. పట్టణాల్లో అధిక ఉష్ణోగ్రతలు, నీటి కొరత, మౌలిక సదుపాయాలు, రవాణా సమస్యలను ఎదుర్కొనేందుకు పెట్టుబడులు, వేగవంతమైన అమలు, సమ్మిళిత భాగస్వామ్యాలు అవసరమని తెలిపారు.

ఢిల్లీ డిక్లరేషన్‌లో పది ఉమ్మడి కట్టుబాట్లను పొందుపరిచారు. కాప్--31కు ముందు నుంచి ప్రపంచ వాతావరణ కార్యాచరణను ముందుకు తీసుకెళ్లడం, అనుకూలన చర్యలను వేగవంతం చేయడం, అంతర్జాతీయ ఒప్పందాల మధ్య సమన్వయం, వనరుల పునర్వినియోగ ఆధారిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం వీటిలో ఉన్నాయి. ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేసే మార్గంలో ఇంధన పరివర్తనకు రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల కృషిని గుర్తించడం, న్యాయబద్ధమైన పరివర్తనలకు ప్రాధాన్యం ఇవ్వడం, అన్ని స్థాయిలకు వాతావరణ నిధులు చేరే వ్యవస్థలను బలోపేతం చేయాలని పేర్కొన్నారు.

స్వతంత్ర శాస్త్రీయ పరిశోధనలు, సమాచార వ్యవస్థల పరిరక్షణ, వివిధ స్థాయిల ప్రభుత్వాల ఉమ్మడి కార్యాచరణకు స్థిరమైన వేదిక, అభివృద్ధి చెందుతున్న దేశాల పట్టణ నాయకత్వ ప్రోత్సాహం, యువత, సమాజాల నాయకత్వ బలోపేతాన్ని కూడా డిక్లరేషన్‌లో చేర్చారు. వాతావరణం, జీవవైవిధ్యం, భూసంబంధ అంశాలపై సమన్వయ చర్యల అవసరాన్ని స్పష్టం చేశారు.

ముగింపు కార్యక్రమంలో ఐసీఎల్ఈఐ దక్షిణాసియా రూపొందించిన 'ఢిల్లీ జీవవైవిధ్య పటం'ను ఆవిష్కరించారు. అనంతరం ఢిల్లీ డిక్లరేషన్‌ను జినో వాన్ బిగిన్‌కు అధికారికంగా అందజేశారు. స్థానిక అవసరాలు, వనరులు, అమలు సామర్థ్యాలను వాతావరణ నిర్ణయాల్లో భాగం చేసినప్పుడే ప్రపంచ లక్ష్యాలను సాధించగలమని సదస్సు పేర్కొంది.

వృద్ధులకు ఆరోగ్య భరోసా.. ఆయుష్మాన్ వయ వందనకు రెండేళ్లు

రూ.5,668.80 కోట్ల విలువైన 23.46 లక్షల ఆసుపత్రి ప్రవేశాలకు అనుమతి
70 ఏళ్లు నిండిన వారందరికీ ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ఆరోగ్య కవరేజీ

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29 :
వృద్ధులకు నగదురహిత ఆసుపత్రి చికిత్స అందించేందుకు ప్రారంభించిన 'ఆయుష్మాన్ వయ వందన' కార్యక్రమం గురువారంతో రెండేళ్లు పూర్తి చేసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2024 అక్టోబర్ 29న ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా సామాజిక, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా 70 ఏళ్లు, అంతకుపైబడిన పౌరులందరికీ ఆయుష్మాన్ భారత్--ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (ఏబీ పీఎం--జేఏవై) ప్రయోజనాలను విస్తరించారు.
కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏ) ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు 4.5 కోట్ల కుటుంబాలకు చెందిన ఆరు కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య రక్షణ, ఆసుపత్రి ఖర్చుల నుంచి ఆర్థిక భద్రత కల్పించడం దీని ఉద్దేశం.
ఈ పథకం కింద అర్హులైన వృద్ధులకు ద్వితీయ, తృతీయ స్థాయి ఆసుపత్రి చికిత్సల కోసం కుటుంబానికి ఏడాదికి రూ.5 లక్షల వరకు ఆరోగ్య కవరేజీ లభిస్తుంది. ఇప్పటికే ఏబీ పీఎం--జేఏవై పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు నిండిన వృద్ధులకు ప్రత్యేకంగా ఏడాదికి అదనంగా రూ.5 లక్షల వరకు టాప్‌అప్ కవరేజీ అందుబాటులో ఉంటుంది. ఇది ఆ కుటుంబంలోని 70 ఏళ్లలోపు సభ్యులకు ఉన్న కవరేజీకి వేరుగా వర్తిస్తుంది.



2026 అక్టోబర్ 20 నాటికి ఈ కార్యక్రమం కింద 23.46 లక్షల ఆసుపత్రి ప్రవేశాలకు అనుమతి ఇచ్చినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. వీటి మొత్తం విలువ రూ.5,668.80 కోట్లుగా నమోదైంది. వృద్ధులు సాధారణ శస్త్రచికిత్సల నుంచి సంక్లిష్టమైన గుండె, మూత్రపిండాల చికిత్సల వరకు సేవలను పొందుతున్నట్లు పేర్కొంది.
అత్యధికంగా 4.71 లక్షల కంటిశుక్లం శస్త్రచికిత్సలు నమోదయ్యాయి. మొత్తం అనుమతించిన చికిత్సల్లో వీటి వాటా సుమారు 20.1 శాతంగా ఉంది. వృద్ధులకు నేత్ర వైద్యం అందుబాటులో ఉన్న లోటును తగ్గించడంలో ఈ కార్యక్రమం తోడ్పడుతున్నట్లు మంత్రిత్వ శాఖ వివరించింది.
దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు అవసరమైన హీమోడయాలసిస్ చికిత్సలు సుమారు 2.90 లక్షలు నమోదయ్యాయి. అనుమతించిన చికిత్సల విలువ పరంగా గుండె రక్తనాళాల్లో అడ్డంకులను తొలగించే పీటీసీఏ యాంజియోప్లాస్టీ చికిత్సలు సుమారు రూ.649 కోట్లతో అగ్రస్థానంలో నిలిచాయి. ఖరీదైన ప్రత్యేక గుండె చికిత్సల ఆర్థిక భారం నుంచి వృద్ధులకు రక్షణ కల్పించడంలో పథకం పాత్రను ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.
మోకాలి కీలు మార్పిడి, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధి (సీఓపీడీ) తీవ్రత పెరిగిన సందర్భాల్లో చికిత్స, తీవ్రమైన జ్వర సంబంధిత అనారోగ్యాలు, ఆకస్మిక మూత్రపిండాల దెబ్బతినడం, మూత్రపిండాల వైఫల్యం వంటి సమస్యలకూ ఈ కార్యక్రమం ద్వారా ఆసుపత్రి సేవలు అందుతున్నాయి.
ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఏ సీఈఓ డాక్టర్ సునీల్ కుమార్ బర్న్‌వాల్ మాట్లాడుతూ.. వృద్ధులు గౌరవంగా, భద్రతతో, నిశ్చింతగా వైద్య సేవలను పొందేలా చేయడమే ఆయుష్మాన్ వయ వందన లక్ష్యమని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు అవసరమైన ఆసుపత్రి చికిత్సకు అడ్డంకిగా మారకుండా ఈ కార్యక్రమం రక్షణ కల్పిస్తోందన్నారు. వృద్ధుల అవసరాలను గుర్తించే సమ్మిళిత ఆరోగ్య వ్యవస్థ నిర్మాణంలో ఇది ముఖ్యమైన ముందడుగని పేర్కొన్నారు.
మూడో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ నిధులతో అందించే ఆరోగ్య కవరేజీని మరింత విస్తరించి, వృద్ధులు, వారి కుటుంబాలపై ఆసుపత్రి ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు కృషి కొనసాగించనున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

నాణ్యత, భారీ ఉత్పత్తితో పారిశ్రామిక పరివర్తన

ప్రపంచ మార్కెట్లలో అవకాశాలను అందిపుచ్చుకోవాలి: పీయూష్ గోయల్
జాతీయ ప్రయోజనాలను కాపాడుతూనే సమగ్ర వాణిజ్య భాగస్వామ్యాలు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29 :
నాణ్యత, భారీ స్థాయి ఉత్పత్తితో వ్యయాల తగ్గింపు, అంతర్జాతీయ మార్కెట్లలో ప్రవేశం, సమ్మిళిత వృద్ధి భారత పారిశ్రామిక పరివర్తనకు ప్రధాన చోదకశక్తులుగా నిలవాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రైవేటు రంగం, విద్యాసంస్థల సమన్వయంతో ఆవిష్కరణలను ప్రోత్సహించి, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన తయారీ దేశంగా భారత్ ఎదగాలని పిలుపునిచ్చారు. ఐఎస్ఐడీ, ఐడీఆర్ఏ సంయుక్తంగా నిర్వహించిన భారత పారిశ్రామిక పరివర్తనపై నాలుగో జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు.
పారిశ్రామిక అభివృద్ధిలో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని గోయల్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించిన 'జీరో డిఫెక్ట్--జీరో ఎఫెక్ట్' స్ఫూర్తితో లోపరహిత ఉత్పత్తులు, పర్యావరణంపై ప్రతికూల ప్రభావాన్ని తగ్గించే తయారీ విధానాలను అనుసరించాలన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో ప్రపంచ మార్కెట్లలో లభిస్తున్న ప్రాధాన్య ప్రవేశ అవకాశాలను భారత పరిశ్రమలు వినియోగించుకోవాలని సూచించారు. దేశంలోని 140 కోట్ల జనాభాతో కూడిన విస్తృత మార్కెట్‌కు అంతర్జాతీయ అవకాశాలు తోడైతే భారీ స్థాయి ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. తద్వారా ఉత్పత్తి వ్యయాలను తగ్గించి, పోటీ ధరలకు వస్తువులను అందించవచ్చన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ చేరేలా సుస్థిరమైన, సమ్మిళిత వృద్ధిని సాధించాలన్నారు. 'వికసిత్ భారత్--2047' దేశ ప్రజల ఉమ్మడి సంకల్పమని గోయల్ పేర్కొన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సీనియర్ నిపుణుల అనుభవం, యువత ఉత్సాహం కలిస్తే సమకాలీన సవాళ్లకు సమర్థమైన పరిష్కారాలు లభిస్తాయన్నారు. భారత్ కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాలు కేవలం సుంకాల తగ్గింపు, మూలస్థాన నిబంధనలు, మార్కెట్ ప్రవేశానికి మాత్రమే పరిమితం కావని మంత్రి వివరించారు. ఎగుమతి అవకాశాలు, సున్నితమైన రంగాల పరిరక్షణ, అధునాతన సాంకేతిక ఉత్పత్తుల లభ్యతతోపాటు సేవలు, పెట్టుబడులు, విద్య, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక భాగస్వామ్యాలు, వాతావరణ లక్ష్యాల్లో సహకారాన్ని కూడా కలిగి ఉన్నాయన్నారు. జీపీయూలు, మెమరీ సాంకేతికత, వైద్య సాంకేతిక పరికరాలు వంటి అభివృద్ధికి అవసరమైన ఉత్పత్తుల ప్రాప్తికీ ఇవి తోడ్పడతాయని చెప్పారు. సంబంధిత వర్గాలతో విస్తృత సంప్రదింపుల ద్వారా జాతీయ ప్రయోజనాలను పరిరక్షిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో భారత్ అనుసంధానాన్ని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. భారత్--అమెరికా వాణిజ్య చర్చలను ప్రస్తావిస్తూ.. ఒప్పంద వివరాలు వెల్లడైనప్పుడు రైతులు, ఇతర భాగస్వామ్య వర్గాల సున్నితమైన ప్రయోజనాల విషయంలో రాజీ పడలేదనే విషయం ప్రజలకు స్పష్టమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వాణిజ్యంలో పరస్పర పోటీ సామర్థ్యం, తులనాత్మక ప్రయోజనాలు కీలకమని గోయల్ పేర్కొన్నారు. భారత వాణిజ్య ఒప్పందాలు 38 అభివృద్ధి చెందిన, సాపేక్షంగా సంపన్న దేశాలను కలుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం కుదుర్చుకున్న తొమ్మిది స్వేచ్ఛా, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలతో మొత్తం 60 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల జీడీపీ కలిగిన ఆర్థిక వ్యవస్థల్లో ప్రాధాన్య మార్కెట్ అవకాశాలు ఏర్పడ్డాయన్నారు. 2014కు ముందు కుదిరిన ఒప్పందాల పరిధిలోని ఆర్థిక వ్యవస్థల జీడీపీ 10 ట్రిలియన్ డాలర్లుగా ఉండేదని చెప్పారు. ఒప్పందాలు న్యాయబద్ధంగా, సమతుల్యంగా, ఇరుపక్షాలకు ప్రయోజనకరంగా ఉండాలని స్పష్టం చేశారు. భారత ప్రతిభ, నైపుణ్యాలకు అంతర్జాతీయంగా డిమాండ్ పెరుగుతోందని మంత్రి తెలిపారు. జర్మనీకి ఏటా 90 వేల మంది భారతీయుల అవసరంపై ఆ దేశ విదేశాంగ మంత్రితో జరిగిన సంభాషణను గుర్తుచేస్తూ.. అంతకంటే ఎక్కువ మంది భారత నిపుణులు అవసరమని తనకు తెలిపారన్నారు. ఫార్చ్యూన్--500 సంస్థల్లో ఉన్నత స్థానాల్లోనూ, అత్యాధునిక సాంకేతికతల అభివృద్ధిలోనూ భారతీయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ప్రతిభ, నైపుణ్యాలు, ఉత్సాహంతో మరో 20 నుంచి 25 ఏళ్లపాటు ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. వాతావరణ చర్యల్లో కాలుష్యానికి కారణమైనవారు బాధ్యత వహించాలనే సూత్రంతోపాటు ఉమ్మడి, భిన్నస్థాయి బాధ్యతలను గౌరవించాలని గోయల్ అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు తగిన ఆర్థిక, సాంకేతిక సహకారం అందించాలన్నారు. భారత స్థాపిత విద్యుత్ సామర్థ్యంలో హరిత, పునరుత్పాదక వనరుల వాటా 60 శాతంగా ఉందని పేర్కొన్నారు. ఇంధన భద్రత, అందుబాటు ధరల్లో విద్యుత్ సరఫరాకు బొగ్గు కూడా అవసరమని తెలిపారు. 'మేక్ ఇన్ ఇండియా', వివిధ రంగాల్లో దశలవారీ తయారీ కార్యక్రమాలు దేశీయ ఉత్పత్తిని పెంచాయని మంత్రి చెప్పారు. ఇతర దేశాల్లో తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేసే స్థాయి నుంచి తయారీ సామర్థ్యంతో గుర్తింపు పొందే దిశగా భారత్ ముందుకు సాగుతోందన్నారు. పారిశ్రామిక పరివర్తనలో ఆవిష్కరణలు కేంద్రస్థానంలో ఉండాలని గోయల్ సూచించారు. ప్రైవేటు రంగం ముందుండి చేపట్టే పరిశోధనలకు ప్రభుత్వం అనుకూల వాతావరణం కల్పించాలని తెలిపారు. ఐఐటీలు, ఇంజినీరింగ్ కళాశాలలు, ఉన్నత విద్యా, శాస్త్రీయ సంస్థల్లోని పరిశోధనా సామర్థ్యాలను పరిశ్రమల అవసరాలతో అనుసంధానించాలని కోరారు. స్టార్టప్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ తొలి నిధిని పూర్తిగా వినియోగించామని, రెండో నిధి అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల నిధి వంటి చర్యలు దేశ స్టార్టప్ వ్యవస్థ పురోగతికి తోడ్పడుతున్నాయని చెప్పారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్ ఎదిగిందని పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యానికి అవకాశాలు కల్పించడం కొత్త వృద్ధికి దోహదపడుతోందన్నారు. ప్రస్తుతం 8.4 బిలియన్ డాలర్ల విలువైన భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు చేరే సామర్థ్యం కలిగి ఉందని తెలిపారు. అంతరిక్షం, కృత్రిమ మేధ, కంప్యూటింగ్, స్టార్టప్ రంగాల్లో భారత్‌తో సహకారానికి అంతర్జాతీయ భాగస్వాములు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. ఇటీవలి జర్మనీ పర్యటనలో అక్కడి పరిశోధనా సంస్థలు భారత్‌తో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేసినట్లు గోయల్ వెల్లడించారు. దేశీయ సామర్థ్యాలకు అంతర్జాతీయ నైపుణ్యం, పెట్టుబడులను జోడించడం ద్వారా ఉమ్మడి పరిశోధన, సాంకేతిక అభివృద్ధి, పారిశ్రామిక సహకారానికి కొత్త అవకాశాలు ఏర్పడతాయన్నారు. నాణ్యత, ప్రపంచ మార్కెట్ల ప్రాప్తి, భారీ స్థాయి ఉత్పత్తి, సమ్మిళిత వృద్ధిపై నిరంతర దృష్టితో వికసిత్ భారత్--2047 లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని వర్గాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కచ్‌లో మొబైల్ నెట్‌వర్క్‌ల నాణ్యతపై ట్రాయ్ పరీక్షలు

డౌన్‌లోడ్ వేగంలో జియో ముందంజ.. నగర ప్రాంతాల్లో అప్‌లోడ్‌లో ఎయిర్‌టెల్ ఆధిక్యం
గాంధీధామ్, భుజ్‌తోపాటు భుజ్--భచావు రహదారిపై సేవల పరిశీలన

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29 :
గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో మొబైల్ వాయిస్, డేటా సేవల నాణ్యతను పరిశీలించిన భారత టెలికాం నియంత్రణ ప్రాధికార సంస్థ (ట్రాయ్) స్వతంత్ర డ్రైవ్ టెస్ట్ ఫలితాలను విడుదల చేసింది. గాంధీధామ్, భుజ్ నగరాలతోపాటు భుజ్--భచావు రహదారిపై సెప్టెంబర్ 8 నుంచి 11 వరకు పరీక్షలు నిర్వహించింది. వినియోగదారులకు నెట్‌వర్క్ పనితీరుపై సమాచారం అందించడం, సేవల మెరుగుదలకు టెలికాం సంస్థలను ప్రోత్సహించడం ఈ పరీక్షల లక్ష్యమని తెలిపింది.
ట్రాయ్ జైపూర్ ప్రాంతీయ కార్యాలయ పర్యవేక్షణలో నియమిత ఏజెన్సీ ఈ పరీక్షలు చేపట్టింది. నగర ప్రాంతాల్లో 245.2 కిలోమీటర్లు, భుజ్--భచావు రహదారిపై 75.7 కిలోమీటర్ల మేర పరిశీలించింది. తొమ్మిది హాట్‌స్పాట్ ప్రదేశాల్లోనూ సేవలను పరీక్షించింది. వివిధ సంస్థల సిమ్‌కార్డులు, అధునాతన మొబైల్ పరికరాలు, సాఫ్ట్‌వేర్ సాయంతో అందుబాటులోని 2జీ, 3జీ, 4జీ, 5జీ నెట్‌వర్క్‌లపై వాయిస్, డేటా పనితీరును అంచనా వేసింది.

నగర ప్రాంతాల్లో డేటా వేగాలు
కచ్ ప్రాంతంలోని గాంధీధామ్, భుజ్ తదితర ప్రాంతాల్లో సగటు డౌన్‌లోడ్ వేగంలో రిలయన్స్ జియో ముందంజలో నిలిచింది. అప్‌లోడ్ వేగంలో ఎయిర్‌టెల్ ఆధిక్యం సాధించింది.

సంస్థ	సగటు డౌన్‌లోడ్ వేగం	సగటు అప్‌లోడ్ వేగం
ఎయిర్‌టెల్	177.25 ఎంబీపీఎస్	34.26 ఎంబీపీఎస్
బీఎస్ఎన్ఎల్	10.27 ఎంబీపీఎస్	7.32 ఎంబీపీఎస్
రిలయన్స్ జియో	231.92 ఎంబీపీఎస్	29.44 ఎంబీపీఎస్
వొడాఫోన్ ఐడియా	31.68 ఎంబీపీఎస్	16.86 ఎంబీపీఎస్

విజయవంతంగా అనుసంధానమైన కాల్స్‌లో ఎయిర్‌టెల్‌కు 496 కాల్స్‌కుగాను ఒక్క కాల్ కూడా మధ్యలో తెగిపోలేదు. వొడాఫోన్ ఐడియాకు 499 కాల్స్‌లోనూ కాల్ డ్రాప్ నమోదు కాలేదు. బీఎస్ఎన్ఎల్‌కు 496 కాల్స్‌లో 10, జియోకు 495 కాల్స్‌లో మూడు కాల్ డ్రాప్‌లు నమోదయ్యాయి.
మూడు సెకన్లకు మించి మాటలు వినిపించని ఘటనలు ఎయిర్‌టెల్‌లో నమోదు కాలేదు. బీఎస్ఎన్ఎల్‌లో ఆరు, జియోలో ఏడు, వొడాఫోన్ ఐడియాలో రెండు ఘటనలు గుర్తించారు. నిర్దేశిత కనీస స్థాయి కంటే తక్కువ సిగ్నల్ ఉన్న నమూనాలు ఎయిర్‌టెల్‌లో 56,687కుగాను 242, బీఎస్ఎన్ఎల్‌లో 56,051కుగాను 575, జియోలో 55,391కుగాను 290, వొడాఫోన్ ఐడియాలో 56,876కుగాను 245 నమోదయ్యాయి.
డేటా ప్యాకెట్ నష్టం డౌన్‌లింక్‌లో ఎయిర్‌టెల్‌కు 0.17 శాతం, బీఎస్ఎన్ఎల్‌కు 1.52 శాతం, జియోకు 0.93 శాతం, వొడాఫోన్ ఐడియాకు 0.42 శాతంగా నమోదైంది. అప్‌లింక్‌లో వరుసగా 0.22 శాతం, 2.40 శాతం, 0.79 శాతం, 0.39 శాతంగా ఉంది.

భుజ్--భచావు రహదారిపై జియోకు అధిక డేటా వేగం
భుజ్--భచావు రహదారిపై నిర్వహించిన పరీక్షల్లో సగటు డౌన్‌లోడ్, అప్‌లోడ్ వేగాల్లో జియో ముందంజలో నిలిచింది.

సంస్థ	సగటు డౌన్‌లోడ్ వేగం	సగటు అప్‌లోడ్ వేగం
ఎయిర్‌టెల్	139.15 ఎంబీపీఎస్	17.68 ఎంబీపీఎస్
బీఎస్ఎన్ఎల్	10.66 ఎంబీపీఎస్	3.80 ఎంబీపీఎస్
రిలయన్స్ జియో	241.22 ఎంబీపీఎస్	19.41 ఎంబీపీఎస్
వొడాఫోన్ ఐడియా	22.97 ఎంబీపీఎస్	13.80 ఎంబీపీఎస్

రహదారి పరీక్షల్లో ఎయిర్‌టెల్, జియోలకు చెరో 54 విజయవంతంగా అనుసంధానమైన కాల్స్‌లో కాల్ డ్రాప్‌లు నమోదు కాలేదు. బీఎస్ఎన్ఎల్‌కు 56 కాల్స్‌లో ఏడు, వొడాఫోన్ ఐడియాకు 55 కాల్స్‌లో ఒక కాల్ డ్రాప్ నమోదైంది. మూడు సెకన్లకు మించి మాటలు వినిపించని ఘటనలు ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్‌లో నమోదు కాలేదు. జియో, వొడాఫోన్ ఐడియాలో ఒక్కో ఘటన గుర్తించారు.
తక్కువ సిగ్నల్ ఉన్న నమూనాలు ఎయిర్‌టెల్‌లో 11,015కుగాను 202, బీఎస్ఎన్ఎల్‌లో 10,423కుగాను 1,718, జియోలో 10,902కుగాను 187, వొడాఫోన్ ఐడియాలో 11,198కుగాను 164 నమోదయ్యాయి.
రహదారిపై డౌన్‌లింక్ ప్యాకెట్ నష్టం ఎయిర్‌టెల్‌కు 0.50 శాతం, బీఎస్ఎన్ఎల్‌కు 3.88 శాతం, జియోకు 0.98 శాతం, వొడాఫోన్ ఐడియాకు 1.11 శాతంగా నమోదైంది. అప్‌లింక్‌లో వరుసగా 0.43 శాతం, 4.19 శాతం, 0.65 శాతం, 1.12 శాతంగా ఉంది.
సుఖ్‌పర్, ఉమా నగర్, ఎయిర్‌పోర్ట్ రింగ్ రోడ్, సంస్కార్ నగర్, అంజార్, గాంధీధామ్, కాండ్లా, ముంద్రా తదితర ప్రాంతాలను పరీక్షల్లో కవర్ చేశారు. రహదారి మార్గంలో పధర్, బుధర్‌మోరా, అమర్డి, కుంభర్డి తదితర ప్రాంతాల్లో పరిశీలన చేపట్టారు. ఈ ఫలితాలు పరీక్షలు నిర్వహించిన నిర్దిష్ట ప్రాంతాలు, మార్గాలు, తేదీలు, సమయాల్లో నమోదైన నెట్‌వర్క్ పనితీరును మాత్రమే ప్రతిబింబిస్తాయని ట్రాయ్ స్పష్టం చేసింది. అవసరమైన తదుపరి చర్యల కోసం నివేదికను సంబంధిత టెలికాం సంస్థలకు పంపినట్లు తెలిపింది. పూర్తి నివేదికను ట్రాయ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది.

స్పెషల్ క్యాంపెయిన్--6లో లక్ష్యాలను అధిగమించిన రైల్వే

5,884 రైల్వే స్టేషన్లలో 'రైల్ జన్ సంవాద్'
పరిశుభ్రత, ప్రయాణికుల సౌకర్యాలు, సేవలపై అభిప్రాయాల సేకరణ

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29 :
స్పెషల్ క్యాంపెయిన్--6 ముగింపు గడువుకు ముందే భారతీయ రైల్వే పలు కీలక లక్ష్యాలను అధిగమించింది. అక్టోబర్ 2 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో పరిశుభ్రత, తుక్కు సామగ్రి తొలగింపు, ఈ--వ్యర్థాల నిర్వహణ, పెండింగ్ అంశాల పరిష్కారం, ప్రక్రియల సరళీకరణలో గణనీయమైన పురోగతి సాధించినట్లు రైల్వే వెల్లడించింది. పెండింగ్ అంశాల పరిష్కారానికి చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం ఎస్‌సీడీపీఎం--6కు ఈ చర్యలు తోడ్పడ్డాయని తెలిపింది. ప్రజలతో నేరుగా మమేకమయ్యే కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 22న దేశవ్యాప్తంగా 5,884 రైల్వే స్టేషన్లలో 'రైల్ జన్ సంవాద్' నిర్వహించారు. స్టేషన్ల పరిశుభ్రత, ప్రయాణికులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, సేవల నాణ్యతపై ప్రయాణికుల అభిప్రాయాలు, సూచనలను సేకరించారు. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రైల్వే బోర్డు చైర్మన్, సీఈఓ సతీష్ కుమార్ సంబంధిత వర్గాలతో ముఖాముఖి చర్చించారు. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (డీఏఆర్‌పీజీ) కార్యదర్శి పాల్గొన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి, ప్రయాణికుల సేవలను మెరుగుపరిచేందుకు అవసరమైన తదుపరి చర్యలు చేపట్టడానికి ఈ కార్యక్రమం అవకాశం కల్పించింది. అక్టోబర్ 31న ప్రత్యేక కార్యక్రమం ముగియనున్న నేపథ్యంలో సాధించిన ఫలితాలను స్థిరపరచడం, అమలు చేసిన ఉత్తమ విధానాలను కొనసాగించడంపై భారతీయ రైల్వే దృష్టి సారించింది. పరిశుభ్రత, వనరుల సమర్థ వినియోగం, పెండింగ్ అంశాల సకాల పరిష్కారం, మెరుగైన ప్రయాణికుల సేవలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొంది.

స్పెషల్ క్యాంపెయిన్--6.0లో నిక్సీ పరిశుభ్రత చర్యలు

నిరుపయోగ సామగ్రి తొలగింపుతో కార్యాలయ స్థలం అందుబాటులోకి

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29 :
కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ అంశాల తగ్గింపు లక్ష్యంగా నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ సర్వీసెస్ ఇన్‌కార్పొరేటెడ్ (నిక్సీ) స్పెషల్ క్యాంపెయిన్--6.0 కింద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈ ప్రభుత్వ సంస్థ ఢిల్లీ--ఎన్‌సీఆర్‌లోని తన కార్యాలయాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టింది. కార్యాలయాలను శుభ్రంగా ఉంచడం, పాత, నిరుపయోగ సామగ్రిని తొలగించడం, స్థలాన్ని సమర్థంగా వినియోగించడం, రికార్డుల నిర్వహణను మెరుగుపరచడంపై దృష్టి సారించింది. అధికారులు, సిబ్బంది పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఢిల్లీలోని భికాజీ కామా ప్లేస్‌లో ఉన్న నిక్సీ ప్రధాన కార్యాలయంలో సాధారణ శుభ్రత పనులు చేపట్టారు. డబ్ల్యూటీసీలోని కార్యాలయంలో అవసరం లేని సామగ్రిని తొలగించి, వెలుపలి ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. న్యూఢిల్లీలోని నిక్సీ, నోయిడాలోని ఎస్‌పీడీసీ ప్రాంగణాల్లో కార్యాలయాల లోపల, వెలుపల పరిశుభ్రత పనులు నిర్వహించారు. కారిడార్లు, ఉమ్మడి ప్రదేశాలు, మరుగుదొడ్లను శుభ్రపరిచారు. ఎల్ఎన్‌డీసీలో కార్యాలయ, ఉమ్మడి ప్రదేశాలను శుభ్రం చేయడంతోపాటు అన్ని కేంద్రాల్లో పాత, వినియోగంలో లేని వస్తువులను తొలగించారు. ఈ చర్యలతో కార్యాలయాల్లో పరిశుభ్రత మెరుగుపడటంతోపాటు నిరుపయోగ సామగ్రి ఆక్రమించిన స్థలం అందుబాటులోకి వచ్చిందని నిక్సీ తెలిపింది. సాధించిన ఫలితాలను కొనసాగించేందుకు నిత్య శుభ్రత, నిర్ణీత వ్యవధుల్లో రికార్డుల సమీక్ష, నిబంధనల ప్రకారం అవసరం లేని రికార్డుల తొలగింపు చేపట్టనున్నట్లు పేర్కొంది. వినియోగానికి పనికిరాని ఆస్తులను సంబంధిత నిబంధనలకు అనుగుణంగా సకాలంలో తొలగించనున్నట్లు వెల్లడించింది.

అక్టోబర్ 30న తమిళనాడుకు ఉపరాష్ట్రపతి

ముత్తురామలింగ తేవర్‌కు నివాళులు.. గాంధీగ్రామ్ స్నాతకోత్సవానికి హాజరు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29 :
భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అక్టోబర్ 30న తమిళనాడులో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో రామనాథపురం జిల్లాలోని పసుంపొన్‌లో ముత్తురామలింగ తేవర్ జయంతి సందర్భంగా ఆయనకు పుష్పాంజలి ఘటించనున్నారు.
అనంతరం దిండిగల్‌లోని గాంధీగ్రామ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్ (డీమ్డ్ విశ్వవిద్యాలయం) స్వర్ణోత్సవ వేడుకలు, 39వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి పాల్గొననున్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకురాలు సదా భార్గవి

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం నెల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల పరిశీలకురాలు సదా భార్గవి పరిశీలించారు. నెల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని వి ఆర్ సి కళాశాల, పిఎన్ఎమ్ హై స్కూల్ లోని 54/2,54/5,54/6,54/758/1, 58/2,58/3,58/4,58/5, 58/6,58/7,58/8 ఓ 58/9 నంబర్లు గల హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను ఆమె తనిఖీ చేసి, అక్కడ చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల ఏర్పాటు తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి అప్రమత్తతతో

శుక్రవారం అక్టోబర్ 30, 2026

www.trinetnews.com

తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ప్రతి ఎకరా పంటకూ నష్టపరిహారం అందిస్తాం: కైకలూరు ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 29 :?కైకలూరు మండలం వేమవరప్పాడు గ్రామంలో ముంపునకు గురైన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే, ఎన్డీఏ నాయకులు మరియు అధికారులు.

? ఎకరాకు రూ. 20,000/- పరిహారం ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఏ ఒక్క రైతుకూ నష్టం జరగకుండా తక్షణమే ఉమ్మడి సర్వే (జాయింట్ ఇన్స్పెక్షన్) చేపట్టి రికార్డు చేయాలని అధికారులకు ఆదేశం.

కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ గురువారం కైకలూరు మండలం వేమవరప్పాడు గ్రామంలో 'అర్నాబ్' తుఫాన్ ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న వరి పంటలను ఎన్డీఏ కూటమి నాయకులు మరియు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, అర్నాబ్ తుఫాన్ సృష్టించిన బీభత్సాన్ని, నేలకొరిగిన వరి చేలను చూస్తుంటే ఎంతో బాధ కలిగిస్తోందన్నారు. ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి చేతికొచ్చే దశలో ఉన్న పంట ఒక్క రోజులోనే నీటిపాలు కావడం ప్రతీ ఒక్కరినీ కలచివేస్తోంది. నిన్నటివరకు పచ్చని పంటలతో కళకళలాడిన పొలాలు ఈ రోజు నీటమునిగిపోవడం దురదృష్టకరం" అని వాపోయారు.

రైతాంగానికి భరోసా -- ప్రభుత్వ సహాయక చర్యలు:

రైతులు అధైర్యపడవద్దు: బాధిత రైతులు ఎవ్వరూ ధైర్యం కోల్పోవద్దని, కూటమి ప్రభుత్వం ప్రతి రైతుకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

ఉమ్మడి సర్వే ఆదేశాలు: రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖల అధికారులు ఉమ్మడిగా (జాయింట్ ఇన్స్పెక్షన్) ప్రతి గ్రామంలో, ప్రతీ పొలంలో పర్యటించి, పంట నష్టాన్ని సమగ్రంగా రికార్డు చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు.

ఎకరాకు రూ. 20,000/- పరిహారం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే అర్నాబ్ తుఫాన్ బాధితులను ఆదుకునేందుకు, నష్టపోయిన రైతాంగానికి ప్రత్యేక పరిహారంగా ఎకరాకు రూ. 20,000/- (ఇరవై వేల రూపాయిలు) ప్రకటించారని తెలిపారు.

యుద్ధపాతిపదికన పునరుద్ధరణ పనులు: తుఫాన్ ధాటికి

కూలిపోయిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న రోడ్లను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు విద్యుత్ మరియు ఆర్అండ్బీ అధికారులను ఇప్పటికే రంగంలోకి దించామని తెలిపారు.

డ్రైనేజీ క్లియరెన్స్: పొలాల్లో నిలిచిన వరద నీరు త్వరగా బయటకు పోయేలా డ్రైనేజీ ఛానల్స్ క్లియరెన్స్ పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ నాయకులు, వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైతిక విలువలు, దేశభక్తి పెంపొందించాలి

•స్వామి వివేకానంద ఆశయాలను ఆచరించాలి: మెట్టు గోవిందరెడ్డి

విద్యార్థి దశ నుంచే నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించుకొని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ మంచి పౌరులుగా ఎదగాలని శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 164వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, రామకృష్ణ మఠం రాజమండ్రి వారి సౌజన్యంతో శ్రీరామకృష్ణ సేవా సమితి మాచర్ల ఆధ్వర్యంలో పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు జాగృతి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, మెట్టు గోవిందరెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. ఈ ఏడాది 'వివేకానంద ఫర్ యూత్' పుస్తకం ఆధారంగా విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు గోవిందరెడ్డి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ, దేశభక్తిని అలవర్చుకొని విద్యలో రాణించాలని సూచించారు. విద్య ద్వారా మంచి ఉపాధి పొందిన అనంతరం పేద ప్రజలకు, సమాజానికి, దేశానికి సేవ చేయాలన్నారు. సేవాభావం, త్యాగనిరతి ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆకాంక్షించారు. స్త్రీ విద్యతో సమాజాభివృద్ధి సాధ్యం

సమాజంలోని అనేక సమస్యలకు విద్య పరిష్కార మార్గమని, ముఖ్యంగా స్త్రీ విద్య సమాజాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. స్వామి వివేకానంద బోధనలు, సూక్తులను విద్యార్థులు ఆచరణలో పెట్టాలని సూచించారు. విద్యార్థినులు సీత, సావిత్రి, దమయంతి వంటి ఆదర్శనీయ మహిళల జీవిత చరిత్రలను చదివి, వారి ఉన్నత ఆశయాలను అలవర్చుకోవాలని కోరారు. తద్వారా స్వామి వివేకానంద కలలుగన్న నవభారత నిర్మాణానికి యువత నాంది పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముత్యాల పాపిరెడ్డి, సంగీత ఉపాధ్యాయులు షేక్ చిన్న లాలు సాహెబ్, ఎర్రబోతుల నాగ శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పోలూరి మల్లికార్జునరావు, రత్నం, పీఈటీ తదితరులు పాల్గొన్నారు.

భలే ఏసురాజు, బొల్లా ఈశ్వరి, విజయమే లక్ష్యంగా కూటమి నేతలు ప్రచారం

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 29: కైకలూరు మండలం కైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ - శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొత్త న ా ే గ ం (ద ్ కు వా ర్ (నా గ బా బు) సారథ్యంలో తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ - భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కైకలూరు మండల తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా " భలే ఏసురాజు "కైకలూరు -3 వ సెగ్మెంట్ యమ్.పి.టి.సి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గా " బొల్లా ఈశ్వరి " ఇంటింటికి వెళ్లి ప్రజలను ఓట్లు అభ్యర్థించి వారి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచార కార్యక్రమం లో పాల్గొన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కో కన్వీనర్ పి.రాధకృష్ణ, టిడిపి క్లస్టర్ -5 కన్వీనర్ పోలవరపు లక్ష్మీరాణి,జిల్లా టిడిపి నాయకులు కోట కోటిలింగం బాబు (కె.కె.బాబు),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,బిజేపి నాయకులు కీర్తి వెంకట రామ ప్రసాద్,భలే ఏసురాజు సతీమణి శ్రీమతి భువనేశ్వరి, కైకలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటి డైరెక్టర్ గుజ్జుల రామలక్ష్మీ, శీలం కృష్ణవేణి,ముంగర సీత, పెద్దింటి కళ్యాణి,దైతగుంజ రామస్వామి,బొల్లా శ్యామలరాజు, యమ్.డి.జహీర్,భలే చిరంజీవి,కొండరాజు తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో..

•శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మహిళా నాయకురాలు శోభారాణి జూలకంటి మరియు యువ నాయకులు గౌతమ్ రెడ్డి ప్రచార సంబంధించిన షెడ్యూల్ వివరాలు

నేడు అనగా 30.10.2026 శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రచారం ఉదయం 8 గంటలకు మాచర్ల పట్టణంలోని 22,23వ వార్డులలో కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు 15,25,27వ వార్డులలో కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారు. గౌతమ్ రెడ్డి ఉదయం 8 గంటలకు 6,7వ వార్డులలో కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు 16,17వ వార్డులలో కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారు. శోభారాణి ప్రచారం ఉదయం 8 గంటలకు 20,21వ వార్డులలో కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారంలో, మధ్యాహ్నం 2 గంటలకు 18,19వ వార్డులలో కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారని మాచర్ల శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

పట్లవీడు ఎంపీటీసీ అభ్యర్థి గా ఏకగ్రీవంగా ఎన్నికైన నక్కా లక్ష్మీ

మాచర్ల నియోజకవర్గం లోని వెల్దుర్తి మండలం పట్లవీడు గ్రామానికి చెందిన నక్కా లక్ష్మీ / శ్రీనివాసరావు ఎంపీటీసీ అభ్యర్థి గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు వెల్దుర్తి లోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఆమెకు ఆమోదం పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లొంగవద్దు - సీఐ శ్రీకృష్ణ

ద్వారకాతిరుమల మండలం ఎం. నాగులపల్లి గ్రామంలో పోలీసులు ఎన్నికల అవగాహన సదస్సు గురువారం రాత్రి నిర్వహించారు. ఈ సదస్సులో భీమడోలు సీఐ శ్రీకృష్ణ, ద్వారకాతిరుమల ఎస్సై టి. సుధీర్ పాల్గొని గ్రామస్తులకు ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ , ఎస్సై మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఎవరైనా డబ్బులు, మద్యం పంపిణీ చేస్తూ ఓటర్లను ప్రలోభపెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ఎలాంటి

ఐ పి ఎం ఎస్ లో తప్పనిసరి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి - జిల్లా వ్యవసాయ అధికారి

మాచర్ల పట్టణం మరియు దుర్గి మండలాల పరిధిలోని పురుగు మందుల డీలర్లందరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ పెస్టిసైడ్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్ లో తమ లైసెన్స్ వివరాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు సూచించారు. ఈ మేరకు బుధవారం మాచర్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పురుగు మందుల డీలర్లకు ఐ పి ఎం స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వి. జగదీశ్వర రెడ్డి మాట్లాడుతూ, భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పురుగు మందుల డీలర్ ఐ పి ఎం ఎస్ విధానంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాతనే వ్యాపారం కొనసాగించాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ చేయని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. మార్కండేయులు, ఓ. అభిశిక్త వర్మ, ఎం.పి.ఈ.ఓ జి. ప్రతాప్ కుమార్, మాచర్ల పట్టణ పురుగు మందుల డీలర్లు పాల్గొన్నారు.

మాచర్ల మండలంలో పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి -రైతులకు సూచనలు

మాచర్ల మండలం రాయవరం గ్రామంలో మరియు కంభంపాడు గ్రామంలో గురువారం నాడు జిల్లా వ్యవసాయ అధికారి యం. జగ్గారావు పంట పొలాలను స ం ద ర్శి ం చా ర ు . ఈ సందర్శనలో భాగంగా రాయవరం గ్రామంలో ప్రత్తి మరియు కంది పంటలను, కంభంపాడు గ్రామంలో వరి పంటను పరిశీలించారు.

ప్రత్తి రైతులకు సూచన:

ప్రత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఉధృతిని ముందుగా గుర్తించి నివారించడానికి ఎకరానికి 20 చొప్పున ఆకర్షణ ఉచ్చులు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. దీని ద్వారా పురుగు ఉనికిని గుర్తించి సకాలంలో నివారణ చర్యలు చేపట్టవచ్చని తెలిపారు.

కంది రైతులకు సూచన:

కంది పంటలో నేల సారాన్ని పెంచడానికి మరియు దిగుబడి వృద్ధికి జీవన ఎరువులను తప్పనిసరిగా వాడాలని తెలియజేశారు. జీవన ఎరువుల వినియోగం వల్ల నీటి కొరత పరిస్థితుల్లో కూడా మొక్కలకు అవసరమైన పోషకాలు అందుతాయని, మొక్కలు బలంగా పెరుగుతాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వి. జగదీశ్వర రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. మార్కండేయులు, ఓ. అభిశిక్త వర్మ తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందుల డీలర్లు ఐపీఎంఎస్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

పురుగుమందుల వ్యాపారులు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐపీఎంఎస్)లో తమ లైసెన్స్ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు సూచించారు. గురువారం మాచర్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మాచర్ల పట్టణం, దుర్గి మండలాలకు చెందిన పురుగుమందుల డీలర్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకుడు వి. జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ.. పురుగుమందుల డీలర్లు ఐపీఎంఎస్ విధానంలో తమ లైసెన్స్ వివరాలను నమోదు చేసుకున్న తర్వాతే వ్యాపారం నిర్వహించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియపై డీలర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. మార్కండేయులు, ఓ. అభిశిక్త వర్మ, ఎంపీఈఓ జి. ప్రతాప్‌కుమార్, మాచర్ల పట్టణం, దుర్గి మండలాలకు చెందిన పురుగుమందుల డీలర్లు పాల్గొన్నారు.

భువనగిరి పట్టణంలో 6, వార్డులో ఎంఎస్ఎఫ్ కమిటీలు

విద్యార్థులు చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలి
మంద కృష్ణ మాదిగ సాధించిన వర్గీకరణ ఫలితాలు అందుకోవాలి
ఎమ్మార్పీఎస్ భువనగిరి పట్టణ అధ్యక్షులు అందె సాయి మాదిగ

యాదాద్రి భువనగిరి, అక్టోబరు29/ట్రైనెట్ న్యూస్:

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హన్మాన్ వాడ (6వ వార్డు)లో మాదిగ విద్యార్థి సమాఖ్య (మీఫ్) నూతన కమిటీని ఎమ్మార్పియస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి పట్టణ ఎమ్మార్పియస్ అధ్యక్షులు అందె సాయి మాదిగ మాట్లాడుతూ ముప్పై ఏండ్లపై చిలుకుగా ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ మాదిగల కోసం పోరాడి సాధించిన ఎస్సీ వర్గీకరణ ఫలితాలు మాదిగ విద్యార్థులు అందుకొని ఉన్నత చదువులు అభ్యసించి ఉద్యోగాలు సాధించి ఉన్నతమైన స్థానాన్ని పొందాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు.

మాదిగ విద్యార్థి సమాఖ్య నూతన కమిటీ అధ్యక్షులు : పల్లెర్ల ప్రవీణ్ మాదిగ,అధికార ప్రతినిధి :దేశపాక మనోజ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి :దండు రిత్విక్ మాదిగ, ఉపాధ్యక్షులు : వద్దే దిలీప్ కుమార్ మాదిగ, కార్యదర్శి : దండు తరుణ్ మాదిగ, సహాయ కార్యదర్శి :పల్లెర్ల విగ్నేష్ మాదిగ, ప్రచార కార్యదర్శి :దండు ధనలక్ష్మి మాదిగ, సంయుక్త కార్యదర్శి :దండు నిఖిల్ మాదిగ ఎన్నికయ్యారు.

మైనారిటీల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత :దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

- మైనారిటీ మహిళల ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ముస్లిం సోదరీమణులకు కుట్టు మిషన్ల పంపిణీ

మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, తమ కాళ్లపై తాము నిలబడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణం సాయిశివ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ, తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో లిఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మైనారిటీ సోదరీమణులకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే సొంత నిధులతో ముస్లిం సోదరీమణులకు కుట్టు మిషన్లు అందజేశామని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మరోసారి మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కుట్టు పనుల ద్వారా ఉపాధి పొందుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు.

మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

దేవరకొండ నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని, అన్ని రంగాల్లో వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మసీదుల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించామని పేర్కొన్నారు.

కబరస్తాన్‌కు ప్రహరీ గోడ.. బజార్లలో సీసీ రోడ్లు

దేవరకొండ పట్టణంలోని ముస్లిం సోదరులకు చెందిన కబరస్తాన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పట్టణంలోని ముస్లిం బజార్లతో పాటు అన్ని వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, ఇంకా అవసరమైన ప్రాంతాల్లో కూడా రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

బాలికల పాఠశాలలో ఉర్దూ మీడియం బోధనకు చర్యలు

దేవరకొండ బాలికల పాఠశాలలో ఉర్దూ మీడియం విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయినులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. మైనారిటీ విద్యార్థినులకు విద్యా అవకాశాలు మెరుగుపడేలా కృషి చేస్తామని, వారి భవిష్యత్తుకు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మైనారిటీ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యా సదుపాయాలను మెరుగుపరచడం, మౌలిక వసతులు అభివృద్ధి చేయడం వంటి అంశాల్లో నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మహమ్మద్ రయీస్, ఆలంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, దూదిపాలా వేణుధర్ రెడ్డి, లోకసాని శ్రీధర్ రెడ్డి, ముచ్చర్ల గిరి, మహమ్మద్ నజీరోద్దీన్, అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ కోటాలో అమరవాది లక్ష్మీనారాయణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

- మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు బిక్కుమాండ్ల శ్రీనివాసులు

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని స్వాతంత్ర సమరయోధులు వెల్దండ తొలి సర్పంచ్ బిక్కుమాండ్ల ముత్యాలు గారి మనవడు ఆర్యవైశ్య సంఘము నాయకుడు బిక్కుమాండ్ల శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అమరావది లక్ష్మీనారాయణ ఆర్యవైశ్య సంఘానికి ఉమ్మడి రాష్ట్రంలో అధ్యక్షుడిగా పని చేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని శ్రీనివాసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా నేటికీ కొనసాగుతున్నారని నిరుపేద ఆర్యవైశ్యుల కుటుంబాలను గుర్తించి విద్యాపరంగా, ఆర్థికపరంగా వారిని ఆదుకుంటున్నారని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐ స్ సదన్ కార్పొరేటర్ గా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి అమరవాది లక్ష్మీనారాయణ స్వల్ప ఓట్లతో ఓటమిపాలయ్యారని, నాటినుండి కాంగ్రెస్ పార్టీకి లక్ష్మీనారాయణ సేవలందిస్తున్నారని శ్రీనివాసులు పేర్కొన్నారు. కావున ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవాది లక్ష్మీనారాయణ చేస్తున్న సేవలను గుర్తించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేసి ఆర్యవైశ్యులకు తగిన న్యాయం చేయాలని బిక్కుమండ్ల శ్రీనివాసులు ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు

ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి: దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో దేవరకొండ నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించి, తాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడమే లక్ష్యంగా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

విజిలెన్స్ వారోత్సవం -- 2026 సందర్భంగా అవినీతి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

విజిలెన్స్ వారోత్సవం -- 2026 సందర్భంగా, అక్టోబర్ 26 నుండి నవంబర్ 1 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా "ప్రోబిటీ ఫర్ ప్రాస్పెరిటీ "సత్యనిష్ఠతో సమృద్ధి" అనే నినాదంతో కలెక్టరేట్ కార్యాలయం, మహబూబాబాద్ జిల్లాలో అవినీతి నిర్మూలన, నిజాయితీ, పారదర్శకత మరియు నైతిక విలువల ప్రాముఖ్యతపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), వరంగల్ రేంజ్ డీఎస్పీ శ్రీ పి. సాంబయ్య అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా పాల్గొన్న అధికారులతో "అవినీతికి దూరంగా ఉంటూ, విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధత, పారదర్శకత పాటిస్తామని, అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని" ప్రతిజ్ఞ చేయించారు.

ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను నిజాయితీతో, నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ప్రభుత్వ అధికారాలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయరాదని తెలిపారు. అవినీతి వల్ల ప్రజాధనం దుర్వినియోగం కావడమే కాకుండా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసేవలు మరియు ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని వివరించారు.

ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే తెలంగాణ (ఏసీబీ) టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిజాయితీ మరియు నైతిక విలువలను పాటిస్తూ దేశ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.

అవినీతిని నివారించడంలో పారదర్శకమైన పరిపాలన, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఆకస్మిక తనిఖీలు మరియు ఫిర్యాదులపై సత్వర చర్యలు కీలకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ కె.అనిల్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మహబూబాబాద్, శ్రీ పురుషోత్తం, (సీఈవో) జడ్పీ, శ్రీ శ్రీనివాస్, (చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్) శ్రీ గణేష్, రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో), తొర్రూరు, అలాగే జిల్లాలోని తహసీల్దార్లు, (ఎంపీడీవో)లు మరియు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

"నిజాయితీ ప్రతి ఒక్కరి బాధ్యత -- అవినీతి రహిత సమాజమే మన లక్ష్యంబి

కాషాయ కండువా కప్పుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు

- శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామేరా గ్రామానికి చెందిన కందికొండ కోటిలింగం, పాండ్రాల సదానందం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి భారతీయ జనతా పార్టీలో చేరారు. మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ బీజేపీ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, బీజేపీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు అల్లి కుమార్, చిదురల వెంకటేష్, ఉపాధ్యక్షుడు అంబీర్ శ్రీనివాస్, దామేరా శక్తి కేంద్ర ఇన్‌చార్జి ఠాకూర్ శాంసింగ్, సాతూరి ప్రభాకర్, చల్ల రవీందర్ రెడ్డి, మంతుర్తి సమ్మయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పండ్రాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న అధికారుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం: కే. బాబురామ్ నాయక్

- పాఠశాల బోధనా సమయాల్లో రిటైర్మెంట్ వేడుకలు, బలవంతపు వసూళ్లు
- రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ సొసైటీ

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన బాధ్యత కలిగిన అధికారులే, తమ స్వార్థం కోసం నిబంధనలను గాలికి వదిలి విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ ం జాతీయ అధ్యక్షులు కే. బాబురామ్ నాయక్ తీవ్రంగా ఖండించారు. నేరేడుగొమ్ము మండల విద్యాశాఖ అధికారి తాటికొండ బ్రహ్మచారి ఉద్యోగ విరమణ వేడుకల పేరుతో జరుగుతున్న అరాచకాలు, బలవంతపు వసూళ్ల పర్వంపై ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, పాఠశాల వేళల్లో చదువు చెప్పాల్సిన బదులను వేడుకల అడ్డాలుగా మార్చడం అత్యంత దుర్మార్గమని స్పష్టం చేశారు.

ఒకవైపు ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే, నేరేడుగొమ్ము మండలంలో మాత్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. మండల విద్యాశాఖ అధికారి తాటికొండ బ్రహ్మచారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తూల శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యా ప్రణాళికను, విద్యా హక్కు చట్టం నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల పనివేళల్లో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను కూడా తరగతులకు దూరం చేసి ఇలాంటి సన్మాన సభలు నిర్వహించడం ఏమాత్రం మంచి పద్ధతి కాదు. బోధనా సమయాన్ని పూర్తిగా విద్యార్థుల చదువుకోసం కేటాయించాల్సింది పోయి, బడి వేళల్లో అందరినీ ఉత్సవాలకు తరలించడం ద్వారా విద్యార్థుల ప్రాథమిక హక్కులను మరియు భవిష్యత్తును కాలరాయడమే అవుతుంది. విద్యను అందించాల్సిన దేవాలయాలు లాంటి బడులను వ్యక్తిగత సన్మానాలకు వేదికలుగా మలచడం విద్యా వ్యవస్థకే తీరని కళంకం.

ఇది కేవలం సన్మాన వేడుక మాత్రమే కాకుండా, కిందిస్థాయి ఉపాధ్యాయులపై జరుగుతున్న తీవ్రమైన ఆర్థిక దోపిడీ అని ఆయన విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి బలవంతంగా వసూళ్లకు పాల్పడుతూ.. ప్రాథమిక పాఠశాలల నుండి వెయ్యి రూపాయలు (ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో ఈ బలవంతపు వసూళ్ల డబ్బులు జమ చేయడం గమనించదగిన విషయం), ప్రాథమికోన్నత పాఠశాలల నుండి పదిహేను వందల రూపాయలు, ఉన్నత పాఠశాలలు మరియు ఆశ్రమ పాఠశాలల నుండి రెండు వేల రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా, మోడల్ పాఠశాల నుండి బియ్యం, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నుండి చికెన్ రూపంలో వసూళ్లు చేయడం చూస్తుంటే ఇక్కడ చట్టాలు నడుస్తున్నాయా లేక అధికారుల దౌర్జన్యాలు నడుస్తున్నాయా అనే తీవ్రమైన సందేహం కలుగుతోంది. ప్రభుత్వ ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఈ విధంగా వేధింపులకు గురిచేసి వసూళ్లు చేయడం సేవా నిబంధనల ప్రకారం నేరం మరియు అవినీతి నిరోధక చట్టం కిందకు వస్తుంది.

సమాజానికి మార్గదర్శనం చేయాల్సిన బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న మండల విద్యాశాఖ అధికారి తాటికొండ బ్రహ్మచారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తూల శ్రీనివాసులు ఇటువంటి అక్రమాలకు పాల్పడటాన్ని మా సొసైటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇలాంటి పద్ధతులు ఏమాత్రం మంచివి కావు, వ్యవస్థను నాశనం చేసే ఇలాంటి అధికారులను ఉపేక్షించడం వల్ల భవిష్యత్తు తరాల విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి వెళ్తాయి.

కాబట్టి, ప్రభుత్వం మరియు విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి.. పాఠశాల పనివేళల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులతో నిబంధనలకు విరుద్ధంగా సన్మాన సభలు నిర్వహించి, ఉపాధ్యాయులపై ఒత్తిడి తెచ్చి ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఖాతాలో డబ్బులు జమ చేయిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడిన మండల విద్యాశాఖ అధికారి తాటికొండ బ్రహ్మచారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తూల శ్రీనివాసులులపై తక్షణమే సస్పెన్షన్ వేటు వేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. ఈ బలవంతపు వసూళ్లు, బ్యాంకు ఖాతాల లావాదేవీలు మరియు సరుకుల సేకరణపై జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన అందరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ అక్రమ తంతును మరియు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న తీరును మార్చుకోకపోతే, బాధితులైన ఉపాధ్యాయులను కలుసుకొని, మా సొసైటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజాస్వామ్యయుత మరియు చట్టపరమైన ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరిస్తున్నాము.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- బి ఆర్ ఎస్ యువ నాయకులు ఆరెపల్లి సతీష్

వరంగల్/ ఖమ్మం/ నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ (గ్రాడ్యుయేట్లు) రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అమనగల్ బి ఆర్ ఎస్యువ నాయకులు ఆరెపల్లి సతీష్ అన్నారు ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కావడానికి విద్యావంతుల గలాన్ని వినిపించడానికి ఇది ఒక గొప్ప అవకాశం అని ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగులు,నిరుద్యోగులు, యువ పట్టభద్రులు, మేధావులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని గడువు ముగిసే లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, మీ స్నేహితులు, కుటుంబ సభ్యుల్లోని పట్టబద్దరు అందరిచేత నమోదు చేయించాలని ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆరెపల్లి సతీష్ తెలిపారు!

కీర్తి సురేశ్‌కు విమానంలో చేదు అనుభవం

అభిమానుల అత్యుత్సాహం, అనుచిత ప్రవర్తనతో సినీ తారలు పలు సందర్భాల్లో ఇబ్బంది పడుతుంటారు. తాజాగా ప్రముఖ నటి కీర్తి సురేశ్‌కు కూడా అలాంటి చేదు అనుభవమే ఎదురైంది. విమానంలో మద్యం మత్తులో ఉన్న ఓ ప్రయాణికుడు పదే పదే సెల్ఫీ కోసం ఆమెను అసౌకర్యానికి గురిచేశాడట. చివరకు విమాన సిబ్బంది జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారట. కీర్తి సురేశ్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు."నా భర్త ఆంటోని థట్టిల్‌తో కలిసి మిలాన్ నుంచి భారత్‌కు విమానంలో వస్తుండగా, ఓ ప్రయాణికుడు నన్ను సెల్ఫీ కోసం అడిగాడు. కానీ అతడు మద్యం మత్తు వల్ల సరిగా నిలబడలేని స్థితిలో ఉన్నాడు. కాసేపు ఆగమని చెప్పాను. కానీ అతడు వినిపించుకోకుండా, ఇప్పుడే సెల్ఫీ తీసుకుంటానంటూ ఒత్తిడి చేశాడు. నేను ఎప్పుడు ఫొటో తీసుకోవాలన్నది మీరు నిర్ణయించకూడదు అని అతడికి స్పష్టంగా చెప్పాను. అయినా అతడు వినిపించుకోలేదు. నా భర్త కూడా అతణ్ని వారించే ప్రయత్నం చేసినా అతని తీరులో మార్పు రాలేదు. దీంతో మేం విమాన సిబ్బంది దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాల్సి వచ్చింది" అని కీర్తి సురేశ్ చెప్పారు. అభిమానులతో ముచ్చటించడాన్ని తానెప్పుడూ ఇష్టపడతానని, అయితే వ్యక్తిగత హద్దులను గౌరవించని కొందరు వ్యక్తుల నుంచే ఇలాంటి చేదు అనుభవాలు ఎదురవుతుంటాయని కీర్తి అన్నారు. కొందరు అభిమానులు మాత్రం తనతో చాలా ఆప్యాయంగా మాట్లాడతారని, వారు తనను సెల్ఫీ కూడా అడగరని వెల్లడించారు.

పాక్‌లో 'రామాయణ' పోస్టర్లతో సంబరాలు

రణ్‌బీర్ కపూర్ , యశ్ , సాయిపల్లవి ప్రధాన పాత్రధారులుగా భారీ స్థాయిలో రూపొందుతున్న చిత్రం 'రామాయణ'. నితేశ్ తివారీ దర్శకత్వంలో నమిత్ మల్హోత్ర దీన్ని నిర్మిస్తున్నారు. నవంబరు 5న ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ చిత్రం ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్‌లో జోరు చూపిస్తోంది. రామాయణం ఆధారంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని వివిధ దేశాల్లో పలు భాషల్లో విడుదల చేయబోతున్నారు.

పాకిస్థాన్‌లోనూ ఈ చిత్రం గురించి చర్చ జరుగుతుండటం గమనార్హం. 'రామాయణ' విడుదల నేపథ్యంలో అక్కడి హిందువులు సంబరాలు చేసుకుంటున్నారు. పాకిస్థాన్‌లోని కరాచీకి చెందిన సుమిత్ చంద్ర అనే యూట్యూబర్ దీనికి సంబంధించిన వీడియోను పోస్ట్ చేశారు. స్థానిక హిందువులు 'రామాయణ'పై తమ ఆనందాన్ని పంచుకోవడం అందులో కనిపిస్తోంది. "పాకిస్థానీ హిందువులుగా మాకు 'రామాయణ' అనేది కేవలం సినిమా కాదు, కాలానికి అతీతమైన గాథ. తరతరాలుగా వస్తున్న సాంస్కృతిక వారసత్వాన్ని, సంప్రదాయాలను గుర్తుచేసే కావ్యం. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విజయం సాధించాలని కోరుకుంటున్నాం" అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు 'రామాయణ' సినిమా పోస్టర్‌ను అక్కడి గుడిలో ప్రదర్శనకు ఉంచారు. అయితే భారత్, పాక్ మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో, 'రామాయణ'ను పాక్‌లో విడుదల చేసే విషయంలో నిర్మాణ సంస్థ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

పతాక పోరుకు 'దాదా' సిద్ధం

ఈ క్రిస్మస్‌కి 'దాదా' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించనున్నారు కథానాయకుడు నందమూరి బాలకృష్ణ. గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్న ఈ సినిమాని వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. కాజల్ అగర్వాల్ కథానాయిక. మంచు మనోజ్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో చిత్రీకరణ చేసుకున్న ఈ సినిమా.. తదుపరి షెడ్యూల్‌ని నవంబరు తొలి వారం నుంచి కాకినాడలో ప్రారంభించుకోనుందని సమాచారం. దీనిలో భాగంగా బాలయ్య - మనోజ్‌లపై భారీ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ని తెరకెక్కించనున్నట్లు తెలిసింది. ముంబయి నేపథ్యంలో సాగే ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాలో బాలకృష్ణ రెండు కోణాలున్న పాత్రలో అలరించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: అరవింద్ ఎస్ కశ్యప్.

శ్రీనిధి శెట్టి

స్వర్ణగా 'ఆదర్శ కుటుంబం'లో వెంకటేశ్‌తో కలిసి నవ్వులు పంచడానికి సిద్ధమయ్యారు నటి శ్రీనిధి శెట్టి. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆమె గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం.

1/13బెంగుళూరులో పుట్టిన శ్రీనిధి.. డిస్టింక్షన్‌తో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ పట్టా పొందారు.

బెంగుళూరులో పుట్టిన శ్రీనిధి.. డిస్టింక్షన్‌తో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ పట్టా పొందారు.

2/13సినిమాల్లోకి రాకముందు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ మోడలింగ్ చేశారు.

సినిమాల్లోకి రాకముందు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ మోడలింగ్ చేశారు.

3/13పోలాండ్‌లో జరిగిన మిస్ సుప్రానేషనల్ **2016** పోటీలో భారత్ తరపున పాల్గొని విజేతగా నిలిచారు (ఈ కిరీటాన్ని సాధించిన రెండో భారతీయ మహిళ ఈమే).

పోలాండ్‌లో జరిగిన మిస్ సుప్రానేషనల్ **2016** పోటీలో భారత్ తరపున పాల్గొని విజేతగా నిలిచారు (ఈ కిరీటాన్ని సాధించిన రెండో భారతీయ మహిళ ఈమే).

4/13యశ్ హీరోగా వచ్చిన 'కేజీఎఫ్'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది.

యశ్ హీరోగా వచ్చిన 'కేజీఎఫ్'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది.

5/132025లో నానికి జోడీగా 'హిట్: ది థర్డ్ కేస్' చిత్రంతో టాలీవుడ్‌కు హాయ్ చెప్పారు.

2025లో నానికి జోడీగా 'హిట్: ది థర్డ్ కేస్' చిత్రంతో టాలీవుడ్‌కు హాయ్ చెప్పారు.

6/13సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఎక్కువ మంది ఫాలోవర్స్ ఉన్న కన్నడ హీరోయిన్స్‌లో శ్రీనిధి ఒకరు.

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఎక్కువ మంది ఫాలోవర్స్ ఉన్న కన్నడ హీరోయిన్స్‌లో శ్రీనిధి ఒకరు.

7/13'ఆదర్శకుటుంబం' లాంటి సినిమాల్లో అవకాశం అరుదుగా వస్తుందని, అందుకే అమ్మ పాత్ర అయినా ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఓకే చెప్పిందిట.

'ఆదర్శకుటుంబం' లాంటి సినిమాల్లో అవకాశం అరుదుగా వస్తుందని, అందుకే అమ్మ పాత్ర అయినా ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఓకే చెప్పిందిట.

నెట్‌ఫ్లిక్స్‌లో చిరంజీవి టాక్ షో.. టైటిల్ ఏంటో తెలుసా?

అగ్ర కథానాయకుడు చిరంజీవి హోస్ట్‌గా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కోసం ఓ టాక్‌షో చేస్తున్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ ధ్రువీకరించింది. దీనికి మెగావర్స్ అనే పేరు పెట్టినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమాల్లో ఓ పోస్టర్‌ను పంచుకుంది. "మాస్‌కి గ్రామర్, స్టైల్‌కి డెఫినిషన్, మెగాస్టార్ వచ్చేశారు! త్వరలోనే నెట్‌ఫ్లిక్స్‌లో మెగావర్స్ రాబోతోంది" అని పేర్కొంది. ఈ టాక్ షోలో సినిమాతో పాటు ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు పాలుపంచుకోబోతున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి తొలిరోజు చిత్రీకరణలో హాస్య నటులు బ్రహ్మానందం, సునీల్, సత్య పాల్గొన్నారు. బుల్లితెరపై ఇప్పటికే కొన్ని షోలు చేసి తనదైన ముద్ర వేశారు చిరంజీవి. ఓటీటీ వేదికపై ఆయన చేస్తున్న తొలి షో ఇదే. ఇదిలా ఉండగా సంక్రాంతికి 'కాకా'తో వెండితెరపై సందడి చేయనున్నారు చిరంజీవి.

అందుకే మాట్లాడలేదు... 'పెద్ది' వివాదంపై ఎట్టకేలకు స్పందించిన జాన్వీ కపూర్

రామ్‌చరణ్ నటించిన 'పెద్ది' సినిమా వివాదంపై హీరోయిన్ జాన్వీ కపూర్ ఎట్టకేలకు స్పందించారు. సినిమాలో ఆమె పాత్రను చిత్రీకరించిన తీరుపై గతంలో తీవ్ర విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై తాజాగా 'కాఫీ విత్ కరణ్ 9' టాక్‌షోలో జాన్వీ తన అభిప్రాయాలను వెల్లడించారు. ఆ వివాదానికి సంబంధించి తాను కూడా బాధ్యత వహిస్తున్నట్లు తెలిపారు.సినిమాలో అచ్చియమ్మ పాత్రను చూపించిన విధానం, కొన్ని కెమెరా యాంగిల్స్‌పై ప్రేక్షకులు అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. దీనిపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. అప్పట్లో సినీ ప్రముఖులు కూడా దానిపై స్పందించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా జాన్వీ మాట్లాడుతూ.. "దాని గురించి ఇప్పటివరకూ నేను స్పందించకపోవడానికి కారణం ఏంటంటే.. ఆ సినిమా కోసం చాలా మంది కష్టపడ్డారు. అందుకే మౌనంగా ఉన్నాను. అయితే, ఆ వ్యవహారంలో నేను కూడా బాధ్యత తీసుకోవాలి. దానిపై నాకూ బాధగా ఉంది. ఆ భారాన్ని నేను ఎప్పటికీ మోస్తూనే ఉంటాను" అని పేర్కొన్నారు. ఇకపై తాను ఈ విషయం గురించి ఎక్కడా ప్రస్తావించాలనుకోవడం లేదని నటి స్పష్టం చేశారు. అలా మాట్లాడితే ఇతరులను నిందించినట్లు అవుతుందని అన్నారు.కుడు చెప్పినట్లు పనిచేయాలనే వృత్తిపరమైన ఒత్తిడి ఉంటుందని జాన్వీ ఈ సందర్భంగా తెలిపారు. దక్షిణాది సినిమాల్లో ముందుగానే పూర్తి స్క్రిప్ట్ అందించడం, అందులో కెమెరా యాంగిల్స్ వంటి వివరాలను స్పష్టంగా పేర్కొనడం ప్రతిసారీ జరగదని వివరించారు. అయితే, తన సినీ నేపథ్యాన్ని ఉపయోగించుకుని అప్పుడే మరింత గట్టిగా తన అభిప్రాయాన్ని వెల్లడించాల్సిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి మళ్లీ ఎదురుకాకుండా జాగ్రత్తపడుతానని నటి పేర్కొన్నారు.

లుక్ టెస్ట్ పూర్తి!

కథానాయకుడు రామ్ చరణ్ 17వ చిత్రం పట్టాలెక్కేందుకు సమయం ఆసన్నమైంది. సుకుమార్ దర్శకత్వంలో ముస్తాబు కానున్న ఈ సినిమా నవంబరు 1న పూజా కార్యక్రమాలతో శ్రీకారం చుట్టుకోనుంది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందం చరణ్ పాత్రకి సంబంధించిన లుక్ టెస్ట్‌ను పూర్తి చేసినట్లు తెలిసింది. ఈ సినిమాలో ఆయన మునుపెన్నడూ చూడని రీతిలో బరువు తగ్గి.. పొడవాటి జుట్టుతో స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ఆయనకు జోడీగా సారా అర్జున్ కనిపించనున్నట్లు ఇప్పటికే వార్తలు ప్రచారంలో ఉన్నాయి. తాజాగా జరిగిన ఈ ఫొటో షూట్‌లో చరణ్‌తో పాటు సారా కూడా పాల్గొన్నట్లు తెలిసింది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా డిసెంబరు చివరిలో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకునే అవకాశముందని.. రామ్‌చరణ్ జనవరిలో సెట్స్‌లోకి అడుగు పెట్టనున్నారని తెలుస్తోంది. ఇక ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలో స్పష్టత రానుంది.

కజకిస్థాన్‌లో యాక్షన్!

కథానాయకులు వెంకటేశ్ - కల్యాణ్ రామ్ కలిసి నటిస్తున్న చిత్రం 'జనవరి 12 విడుదల'. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని సాహు గారపాటి నిర్మిస్తున్నారు. కీర్తి సురేశ్, కృతి శెట్టి కథానాయికలు. సురేశ్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్, అర్చన సమర్పిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ చిత్రం తదుపరి షెడ్యూల్‌ని నవంబరు తొలి వారంలో కజకిస్థాన్‌లో ప్రారంభించనున్నారని సమాచారం. సుదీర్ఘంగా సాగనున్న ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలతో పాటు ఓ యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్‌తో నవంబరు చివరి నాటికి మేజర్ టాకీ పార్ట్ పూర్తి కానుందని తెలిసింది.

విడవలూరు టీడీపీ కంచుకోట అని మరోసారి నిరూపించండి: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీ అందించండి 'చెప్పాం. చేస్తున్నాం' ప్రచారంలో భాగంగా విడవలూరు మండలంలోని ఏడు గ్రామాల్లో పర్యటన

గ్రామాల అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించండి నాయకుడు ఒక్కరే గ్రూపు రాజకీయాలకు తావులేదు: టీడీపీ శ్రేణులకు పిలుపు

విడవలూరు మండలం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని మరోసారి నిరూపిస్తూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. అందరికీ మంచి జరగాలంటే మరోసారి కూటమికి మద్దతు తెలపాలని కోరారు. 'చెప్పాం.. చేస్తున్నాం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం విడవలూరు మండలంలోని రామతీర్థం, రామచంద్రాపురం, పెద్దపాళెం, గాదెలదిన్నె, వావిళ్ల, దంపూరు, చౌకచర్ల గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా కొనసాగాలంటే స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

విడవలూరు జడ్పీటీసీ అభ్యర్థి చౌటూరు వెంకట శేషమ్మతో పాటు రామతీర్థం ఎంపీటీసీ అభ్యర్థి శ్రీహరికోట గోపి, రామచంద్రాపురం అభ్యర్థి కోడూరు విజయమ్మ, పెద్దపాళెం అభ్యర్థి రామలక్ష్మి, గాదెలదిన్నె--వరిణి--దండిగుంట అభ్యర్థి కరిష్మా, వావిళ్ల అభ్యర్థి వెంకట ప్రసాద్, దంపూరు అభ్యర్థి నగిరిపాటి లావణ్య, చౌకచర్ల అభ్యర్థి కొల్లు పుష్పలతకు మద్దతుగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలను నేరుగా కలుసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, విడవలూరు మండలంలో పార్టీ బలాన్ని మరోసారి చాటాలని పిలుపునిచ్చారుసంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాల న

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేకపోయినా, గత రెండున్నరేళ్లలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టామని తెలిపారు. పలు గ్రామాల్లో రహదారులు, సీసీ డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయిన వెంటనే ఆయా పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు. గ్రామాల్లో కొనసాగుతున్న జల్ జీవన్ మిషన్ పనులు పూర్తయితే తాగునీటి సమస్య పరిష్కారానికి మరింత దోహదపడుతుందని పేర్కొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలో రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. రైతులకు సకాలంలో ఎరువులు, సాగునీరు, విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవడంతో గత సీజన్‌లో పంటలు సమృద్ధిగా పండాయని, రైతులు మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు. రైతులు తమ పొలాలకు సులభంగా చేరుకునేలా లింక్ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కోవూరు నియోజకవర్గాన్ని అవినీతి రహితంగా, అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతామని ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

గుంతలు వెంటనే పూడ్చండి నిధులు రాగానే రోడ్డు నిర్మాణం

దంపూరు, చౌకచర్ల గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుంతలమయమైన రోడ్లపై స్పందించారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టి, వెంటనే గుంతలు పూడ్చాలని స్థానిక నాయకులను ఆదేశించారు. రోడ్డు నిర్మాణం కోసం ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఇతర రహదారుల అభివృద్ధితో పాటు సీసీ కెమెరాల ఏర్పాటు, శ్మశానవాటిక అభివృద్ధి, పాఠశాల ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమస్య పరిష్కారం కాకుంటే నేరుగా నా దగ్గరకు రండి

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ముందుగా స్థానిక నాయకుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని, అక్కడ పరిష్కారం కాకపోతే నేరుగా తనను కలిసి విన్నవించాలని ప్రజలకు సూచించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు పూర్తయిన వెంటనే ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను ప్రారంభించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

నాయకుడు ఒక్కరే, గ్రూపు రాజకీయాలకు తావులేదు

నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలకు ఎలాంటి తావులేదని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. మనందరికీ నాయకుడు ఒక్కరే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొంటూ, వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి తెలుగుదేశం పార్టీ జెండా కింద ఐక్యంగా పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారుస్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు ఎన్నికల ప్రచారం నిర్వహించరాదు

- ప్రచార గడువు ముగిసిన వెంటనే స్థానికేతరులు పట్టణ ప్రాంతాలను విడిచివెళ్లాలి
- స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహరించాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నవంబర్ 1వ తేదీన జరగనున్న నేపథ్యంలో, పోలింగ్ ముగింపు సమయానికి ముందు 48 గంటల వ్యవధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం, 1955లోని సెక్షన్ 600, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం, 1965లోని సెక్షన్ 343–జ ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి ముందు 48 గంటల వ్యవధిలో ఎన్నికల ప్రచారం నిషేధమని పేర్కొన్నారు. నవంబర్ 1వ తేదీ సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగియనున్నందున, అక్టోబర్ 30వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల ప్రచారంపై నిషేధం అమల్లోకి వస్తుందని తెలిపారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ప్రచారం చేస్తున్న ప్రకటనలకు సంబంధించిన లింకులను ప్రైవేట్‌గా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ నేపథ్యంలో ప్రచార గడువు ముగిసిన వెంటనే సంబంధిత పట్టణ స్థానిక సంస్థ పరిధిలో ఓటర్లు కాని రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు, ఇతర వ్యక్తులు అక్కడి నుంచి వెళ్లిపోయేలా జిల్లా యంత్రాంగం, పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు.

ఈ ఆదేశాల అమలులో భాగంగా కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాళ్లు, లాడ్జీలు, అతిథి గృహాల్లో బస చేస్తున్న వారి వివరాలను పోలీసులు పరిశీలించాలన్నారు. కీలక ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా వ్యక్తుల గుర్తింపు పత్రాలను పరిశీలించి, వారు సంబంధిత పట్టణ స్థానిక సంస్థ పరిధిలో ఓటర్లా కాదా అని నిర్ధారించాలన్నారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అధికారులు, పోలీసులు కచ్చితంగా అమలు చేసి, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అభివృద్ధే మా అభిమతం, ఎజెండా..!

- ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి
- మున్సిపాలిటి పరిధిలో విస్తృత ప్రచారం..!

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండి, ఫ్యాక్షన్ కోరల్లో చిక్కుకొని తల్లడిల్లుతున్న మాచర్ల నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే తమ అభిమతం, ఎజెండా అని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం మున్సిపాలిటీలో సుడిగాలి పర్యటనతో విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 30 వార్డు నందు కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులు, చైర్పర్సన్ అభ్యర్థి యెనుముల సుష్మా కేశవరెడ్డి తో కలిసి ఎంపీ, ఎమ్మెల్యే టిడిపి ప్రచార రథంపై రోడ్ షో నిర్వహించారు. అనంతరం 31,32,33,34 వార్డుల నందు ఇంటింటికి తిరిగి, కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు అందించిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. నవంబర్ 1 తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి, కూటమి పార్టీల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి, చైర్పర్సన్ అభ్యర్థి సుష్మా కేశవరెడ్డిలు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ.., రెండేళ్లన్నరేళ్ళ పాలనలో రూ.260 కోట్లతో మాచర్ల మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపట్టామని, ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటర్ల విజ్ఞతతో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. అలానే పట్టణంలో అమృత్ స్కీమ్, సీసీ రోడ్లు డ్రైన్ల నిర్మాణాలు, పట్టణ బైపాస్ పనులు వంటివి శరవేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో నియోజకవర్గంలో ఫ్యాక్షను తరిమి కొడుతున్నామని, అరాచకాన్ని సహించేది లేదని తేల్చి చెప్పారు. ప్రజలు మాచర్లలో జరుగుతున్న మార్పును గమనిస్తున్నారని, స్థానిక ఎన్నికల్లో కూటమికి ప్రజలు పట్టం కడుతున్నారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధారునాయక్, మంజుల రెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, రాజబోయిన మధు,మధార్ సాహెబ్, గుండాల శ్రీను, కేశవరెడ్డి, రామాంజిరెడ్డి, అక్కిరెడ్డి, కొామెర దుర్గారావు,మోసిన్, అన్వర్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

8వ వార్డు లో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం

పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి 8వ వార్డు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభివృద్ధి, సంక్షేమంను చూసి ఓటు సైకిల్ గుర్తు పై వేసి అఖండ మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థిగా కొమ్ము సంతోష్ కుమార్ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాల ధాన్యం జిల్లాలోకి రాకుండా అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు ఏర్పాటు,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

ఖరీఫ్ 2026--27 సీజన్‌లో ధాన్యం కనీస మద్దతు ధర కొనుగోళ్ల నేపథ్యంలో, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం జిల్లాలోకి రాకుండా కట్టడి చేసేందుకు జిల్లాలోని కోటపల్లి మండలం రాపనపల్లి గ్రామం సమీపంలోని లక్ష్మీపూర్ వద్ద అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర సరిహద్దులోని సిరొంచా ప్రాంతం నుంచి ఇతర రాష్ట్రాల ధాన్యం అక్రమంగా జిల్లాలోకి రాకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. చెక్‌పోస్టు వద్ద రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులకు బదిలీల వారీగా విధులు కేటాయించడం జరిగిందని, సంబంధిత అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ, చెక్‌పోస్టును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహించే సిబ్బందిని జైపూర్ ఎ సి పి, జిల్లా వ్యవసాయ అధికారి, కోటపల్లి తహసిల్దార్ సమన్వయంతో పర్యవేక్షించాలని సూచించారు. రాజస్వ మండల అధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్‌లు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యం వాహనాలను జిల్లాలోకి అనుమతించరాదని, ఆదేశాలను ఉల్లంఘించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని పి ఎ సి ఎస్ కేంద్రాలకు ఇతర రాష్ట్రాల ధాన్యాన్ని తీసుకురాకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, ఇతర రాష్ట్రాల ధాన్యం గుర్తించిన పక్షంలో స్వాధీనం చేసుకొని, సంబంధిత రైతులకు ఎలాంటి చెల్లింపులు చేయరాదని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేస్తూ, స్థానిక రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

ఇంటి పన్నులు చెల్లించండి, భీమారం గ్రామ అభివృద్ధికి తోడ్పడండి:

- గ్రామపంచాయతీ కార్యదర్శి పి. మల్లేష్,

భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని నివాస గృహాల యజమానులు 2026–2027 సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి భీమారం గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి పి. మల్లేష్ అన్నారు, ఈ సందర్భంగా భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి పి. మల్లేష్, మాట్లాడుతూ భీమారం గ్రామంలో సుమారుగా ప్రభుత్వ లెక్కల ప్రకారం 2260 నివాస గృహాలు ఉన్నట్టు, కావున ప్రజలు వెంటనే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇంటి పన్నులు చెల్లించి రసీదులు పొందాలని కోరారు,

ద్వారకాతిరుమలలో కూటమి అభ్యర్థుల ప్రచార జోరు

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆశీస్సులతో ద్వారకాతిరుమల మండల కూటమి అభ్యర్థులు గురువారం ఎన్నికల ప్రచారాన్ని జోరుగా ప్రారంభించారు.

మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థిని కరుటూరి సత్య శ్రావణి ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆమె వెంట కూటమి ఎంపీపీ అభ్యర్థిని ఏపూరి పావని, ద్వారకా తిరుమల గ్రామ ఎంపీటీసీ–1 అభ్యర్థి పాకనాటి శేషుబాబు, ఎంపీటీసీ–2 అభ్యర్థి అందుగుల రాములు , మండల నాయకులు, కార్యకర్తలుతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టీడీపీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, పాకలపాటి గాంధీ, దేవరపల్లి వీరాస్వామి చౌదరి, ఏపూరి దాలయ్య, సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, మొగతడక శ్రీనివాసరావు, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, గ్రామ జనసేన అధ్యక్షులు కోట అంజిబాబు, గ్రామ బీజేపీ అధ్యక్షుడు మెట్టపల్లి మాణిక్యాలరావు, నాదెళ్ల వేణు, పాకలపాటి శ్రీను, నాదెళ్ల వెంకటేశ్వరరావు, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు మహంకాళి గంగాధర్ రావు, జనసేన మొయ్య శివకుమార్, బొండాడ సత్తిబాబు, భరత్ (బాబీ), బొండాడ స్వామి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాచర్లలో జాగృతి పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం

స్వామి వివేకానంద 164వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాజమండ్రి రామకృష్ణ మఠం సౌజన్యంతో, శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన జాగృతి పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం గోవిందరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యార్థి దశ నుండే నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకుని మంచి పౌరులుగా తయారు కావాలనే సంకల్పంతో ప్రతి ఏటా ఈ జాగృతి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం “వివేకానంద ఫర్ యూత్” అనే పుస్తకం ఆధారంగా ప్రతి స్కూలు, ప్రతి కాలేజీలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు నైతిక విలువలు, క్రమశిక్షణ, దేశభక్తితో విద్యను అభ్యసించి, మంచి ఉపాధి పొంది అనంతరం పేద ప్రజల కోసం, సమాజం కోసం, దేశం కోసం సేవ చేయాలని పిలుపునిచ్చారు.“సర్వ సమస్య పరిష్కారిణి స్త్రీ విద్య. విద్య ద్వారా పరిష్కరించలేని సమస్య ఒక్కటీ లేదు” అన్న స్వామి వివేకానంద సూక్తులను ఆచరించి చూపాలన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు సీత, సావిత్రి, దమయంతి వంటి మహిళల జీవిత చరిత్రలు చదివి, వారి ఆశయాలను ఆచరించి స్వామి వివేకానంద కలలు కన్న నవభారత నిర్మాణానికి నాంది పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు రిటైర్డ్ హెడ్మాస్టర్ ముత్యాల పాపిరెడ్డి, సంగీత ఉపాధ్యాయులు షేక్ చిన్న లాలు సాహెబ్, ఎర్రబోతుల నాగ శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పోలూరి మల్లికార్జున రావు, రత్నం మేడం, పీఈటీ మేడం తదితరులు పాల్గొన్నారు.

త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లకుండా లక్షిత వర్గాలకే వినియోగించాలి
అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందాలి
ఆవాసాల్లో మౌలిక సదుపాయాలు.. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణ
అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దిశానిర్దేశం

హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, అక్టోబరు 29: ఎస్సీ, ఎస్టీల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన ప్రత్యేక అభివృద్ధి నిధులను సమర్థవంతంగా వినియోగించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఇరువురు మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నిర్దేశిత లక్ష్యాలకు మాత్రమే వినియోగించేలా పటిష్ఠమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని స్పష్టం చేశారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం వ్యవసాయం, ఇంధనం, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక తదితర శాఖల్లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని పలు కీలక సూచనలు చేశారు.

నిధులు దారి మళ్లకుండా పకడ్బందీ చర్యలు

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను గత ప్రభుత్వాల మాదిరిగా ఇతర అవసరాలకు మళ్లించే పరిస్థితి ఇకపై ఉండకూడదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేసినట్లు సమావేశంలో అధికారులు, సంబంధిత శాఖలకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించిన నిధులను లక్షిత వర్గాల సంక్షేమం, అభివృద్ధికే వినియోగించాలనే స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

సబ్‌ప్లాన్ కింద కేటాయించిన ప్రతి రూపాయి ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడేలా శాఖల వారీగా వ్యయం, లబ్ధిదారుల వివరాలు, భౌతిక పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. నిధుల వినియోగంలో జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

రైతు భరోసా, సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ యాంత్రీకరణ వంటి పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ రైతులకు అందుతున్న ప్రయోజనాలను సమగ్రంగా నమోదు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. భూమి యాజమాన్యం ఆధారంగా అమలవుతున్న పథకాల వల్ల సబ్‌ప్లాన్ నిధుల వినియోగంలో ఏర్పడుతున్న వ్యత్యాసాలను గుర్తించి, అవసరమైన చోట ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ఆదేశించారు.

అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించి, పథకాల వారీగా లబ్ధిదారుల పేర్లు, గ్రామాలు, సామాజిక వర్గం, అందిన ప్రయోజనాల వివరాలతో డిజిటల్ రికార్డు రూపొందించాలని సూచించారు. ప్రతి శాఖ తన పరిధిలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందించిన ప్రయోజనాలను స్పష్టమైన గణాంకాలతో వెల్లడించాలని అన్నారు.

1,300 ఎకరాల ఖాళీ భూమిపై దృష్టి

జిల్లా కలెక్టర్ల నుంచి అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో సుమారు 1,300 ఎకరాల మేర ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నట్లు అధికారులు సమావేశంలో వివరించారు. ఈ భూమిని అవసరాలకు అనుగుణంగా వినియోగించే అవకాశాలను పరిశీలించాలని భట్టి విక్రమార్క సూచించారు. ఇప్పటికే గుర్తించిన స్థలాలను అర్హులైన కుటుంబాలకు అందించేందుకు అవసరమైన అనుమతులు, తదుపరి చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

గృహ స్థలాలు లేని అర్హులైన కుటుంబాలకు స్థలాలు సమకూర్చేందుకు అవసరమైన చోట భూసేకరణ ప్రతిపాదనలను పరిశీలించాలని తెలిపారు.

ఆవాసాల్లో మౌలిక సదుపాయాలు

ఎస్సీ, ఎస్టీ ఆవాసాల్లో మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. విద్యుత్ సదుపాయాలు లేని ఆవాసాలను గుర్తించి విద్యుత్ లైన్లు, వైరింగ్, స్తంభాల ఏర్పాటు తదితర పనులను చేపట్టేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అన్నారు.

ప్రతి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక అవసరాలను గుర్తించి కమ్యూనిటీ హాళ్లు, శ్మశానవాటికలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని భట్టి విక్రమార్క సూచించారు. స్థానిక అవసరాల ఆధారంగా ప్రాధాన్య క్రమంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి, వివిధ శాఖల సమన్వయంతో పనులను చేపట్టాలని ఆదేశించారు.

గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు విస్తరించాలి

ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత విస్తరించేందుకు మొబైల్ వైద్య యూనిట్ల ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు వైద్యులు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో వైద్య సేవలు అందే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు.

ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, విద్యుత్, గృహ వసతి, వైద్యం, సామాజిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా లక్షిత వర్గాల జీవన ప్రమాణాలను పెంచేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని ఇరువురు నేతలు అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో ఉన్నతాధికారులు నవీన్ మిట్టల్, సందీప్‌కుమార్ సుల్తానియా, సురేంద్రమోహన్, సిక్తా పట్నాయక్, క్రిస్టినా, విజయేంద్రబోయి, గోపి, గుగులోతు రవి నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

-ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29: నిమ్స్ ఎక్స్‌పాన్షన్ ప్రాజెక్ట్, గోషామహల్‌లో నిర్మిస్తున్న ఉస్మానియా జనరల్ హాస్పిటల్ నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ రెండు కీలక ప్రాజెక్టుల నిర్మాణ పనుల పురోగతిపై గురువారం సెక్రటేరియట్‌లో మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాజెక్టుల కింద ఇప్పటివరకు చేపట్టిన నిర్మాణ పనుల పురోగతి, తదుపరి చేపట్టాల్సిన పనులపై మంత్రి అధికారులతో చర్చించారు. గోషామహల్‌లో ఉస్మానియా జనరల్ హాస్పిటల్ నూతన భవన నిర్మాణ పనులు 23 శాతం పూర్తయ్యాయని, నిమ్స్ ఎక్స్‌పాన్షన్ ప్రాజెక్ట్‌లో భాగంగా భవన నిర్మాణ పనులు 80 శాతం పూర్తయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఈ రెండు ప్రాజెక్టులు కీలక పాత్ర పోషించనున్నాయని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిర్ణీత ప్రణాళిక ప్రకారం పనులు ముందుకు సాగేలా చూడాలని మంత్రి అధికారులకు సూచించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో వ్యవహరిస్తూ, నిర్మాణ సమయంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్యరంగ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోందని, కీలకమైన ఈ ప్రాజెక్టుల నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ గౌరవ్ ఉప్పల్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

2027 గోదావరి పుష్కరాలకు ముందే భద్రాద్రి దేవస్థాన అభివృద్ధి పనులు పూర్తి

రూ.351 కోట్లతో ఆలయ పునరాభివృద్ధి పనులు..
నవంబర్ 15 నుంచి రాతి కట్టడాల నిర్మాణం
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29: 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన పునరాభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలిదశలో రూ. 351 కోట్లతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక పనులను నిర్ణీత గడువుకంటే పది రోజుల ముందుగానే పూర్తి చేస్తామన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ఆలయ అభివృద్ధిని అద్భుతంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో గురువారం పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపండితులు, ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ పునరాభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దమ్మక్క అన్నదాన సత్రం నుంచి మెట్ల దారి వరకు, దేవస్థానం పరిసరాల్లో కలియతిరిగి నిర్మాణ పనుల పురోగతిని

సమీక్షించారు. మాడ వీధుల నిర్మాణం, భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు నిర్దేశించిన గడువులోగా, వీలైతే అంతకంటే ముందుగానే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు పలు ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే భద్రాచలం దేవస్థాన పునరాభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు ఇదే వేగంతో కొనసాగితే స్వామివారి ఆశీస్సులతో అనుకున్న గడువుకంటే పది రోజుల ముందుగానే పూర్తి చేయగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధిలో కీలకమైన రాతి కట్టడాల నిర్మాణ పనులను నవంబర్ 15 నుంచి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, భక్తులకు చిరస్మరణీయమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించేలా దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వ హయాంలోనే ఈ ప్రతిష్ఠాత్మక పనులను విజయవంతంగా పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గోదావరి పుష్కరాల కోసం చేపట్టిన ఘాట్ల అభివృద్ధి పనులు కూడా శరవేగంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు, భద్రాచలం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఆలయ పునరాభివృద్ధితో పాటు వర్షాకాలంలో గోదావరి నది ఉధృతంగా ప్రవహించే సమయంలో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. దేవస్థానం అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, వరద ముంపు నివారణకు సమన్వయంతో కృషి చేస్తూ భద్రాచలాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకపరంగా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

తెలంగాణ విజయగాథలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామి

వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు అన్ని రాష్ట్రాలు, రంగాలు సత్తా చాటాలి: కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
హైదరాబాద్‌లో జీసీసీ, ఏఐ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో అపార అవకాశాలు
తెలంగాణలో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యానికి స్వాగతం

న్యూ ఢిల్లీ, త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29: వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించేందుకు దేశంలోని ప్రజలందరూ సమష్టిగా కృషి చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. దేశ ఆర్థికాభివృద్ధిలో అన్ని రాష్ట్రాలు, అన్ని రంగాలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానంలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా ఉంటుందని భరోసా ఇచ్చారు. న్యూ ఢిల్లీ లో లో నిర్వహించిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పీయూష్ గోయల్ ప్రసంగించారు. దసరా, కర్వా చౌత్, దీపావళి పండుగలతో దేశమంతా పండుగ వాతావరణంలో ఉన్న ఈ సమయంలో, ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ మరో పండుగ వంటిదని అభివర్ణించారు. పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, నూతన అవకాశాల కల్పనకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

700 ఏళ్ల క్రితమే వాణిజ్యానికి ప్రాధాన్యం

తెలంగాణ ప్రాంతానికి వాణిజ్య, వ్యాపార రంగాల్లో సుదీర్ఘ చరిత్ర ఉందని కేంద్ర మంత్రి గుర్తుచేశారు. సుమారు 700 ఏళ్ల క్రితమే కాకతీయ చక్రవర్తి గణపతిదేవుడు సముద్ర వాణిజ్యానికి సంబంధించి మోటుపల్లి శాసనం వేయించారని పేర్కొన్నారు. అప్పట్లోనే వ్యాపారులు తమ పెట్టుబడులకు భద్రత, విధాన నిర్ణయాల్లో స్థిరత్వం

కోరుకున్నారని వివరించారు. నేటి పారిశ్రామికవేత్తలు కూడా ప్రభుత్వాల నుంచి ఇదే విధమైన భరోసాను ఆశిస్తున్నారని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, స్థిరమైన నిర్ణయాలు, వ్యాపారాలకు భద్రత కల్పించే వాతావరణం ఆర్థికాభివృద్ధికి కీలకమని పరోక్షంగా స్పష్టం చేశారు. చరిత్ర నుంచి స్ఫూర్తి పొందుతూ, ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ పారిశ్రామిక రంగం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

అంచనాలకు మించి భారత ఆర్థిక వృద్ధి

ప్రపంచంలోని ప్రముఖ ఐదు ఆర్థిక వ్యవస్థల్లో భారత్ స్థానం సంపాదించిందని పీయూష్ గోయల్ తెలిపారు. సంప్రదాయ అంచనాలను అధిగమిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందుతోందని చెప్పారు. మధ్య ఆసియా సంక్షోభం వంటి అంతర్జాతీయ సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, భారతదేశం ఎగుమతుల వృద్ధిని సాధించిందని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితులు ఉన్నప్పటికీ, భారత పారిశ్రామిక రంగం కొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటోందని వివరించారు. దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కావాలంటే రాష్ట్రాల మధ్య సమన్వయం, పరిశ్రమల విస్తరణ, అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రోత్సాహం అవసరమని అభిప్రాయపడ్డారు.

జీసీసీ, ఏఐ, లైఫ్ సైన్సెస్‌లో హైదరాబాద్ ముందంజ

ప్రపంచస్థాయి వ్యాపార, సాంకేతిక కేంద్రంగా హైదరాబాద్ ఎదుగుతోందని కేంద్ర మంత్రి ప్రశంసించారు. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు (జీసీసీలు), కృత్రిమ మేధ (ఏఐ), లైఫ్ సైన్సెస్ వంటి కీలక రంగాల్లో నగరం ముందంజలో ఉందని తెలిపారు. ఈ రంగాల్లో ఉన్న అవకాశాలను మరింత విస్తరించడం ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించవచ్చని పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న సాంకేతిక నైపుణ్యం, మానవ వనరులు, పారిశ్రామిక అనుకూల వాతావరణం రాష్ట్రానికి బలమని చెప్పారు. భవిష్యత్తులో అధునాతన సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణల రంగాల్లో తెలంగాణ మరింత పురోగతి సాధించే అవకాశాలున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

తాండూరు కందులకు అంతర్జాతీయ గుర్తింపు

తెలంగాణలోని స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు కల్పించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందని పీయూష్ గోయల్ తెలిపారు. భౌగోళిక గుర్తింపు (జీఐ) ట్యాగ్ పొందిన తాండూరు కందులను ఆస్ట్రేలియాకు ఎగుమతి చేసిన విషయాన్ని ప్రస్తావించారు. స్థానిక ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు కల్పించడం ద్వారా రైతులు, ఉత్పత్తిదారులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. తెలంగాణ ప్రత్యేక ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడం, ఎగుమతులను పెంచడం, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు.

తెలంగాణ లక్ష్యాలకు కేంద్రం అండ

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యాన్ని కేంద్ర మంత్రి స్వాగతించారు. వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరాలంటే దేశంలోని ప్రతి రాష్ట్రం తన సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. పరిశ్రమలు, సేవారంగం, సాంకేతికత, వ్యవసాయ ఆధారిత ఎగుమతులు సహా అన్ని రంగాల్లో పురోగతి సాధించినప్పుడే దేశం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని వివరించారు.

తెలంగాణ అభివృద్ధి, పెట్టుబడుల విస్తరణ, పారిశ్రామిక ప్రగతిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా నిలుస్తుందని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కొత్త పెట్టుబడులను ఆకర్షించి, ఉపాధి అవకాశాలను పెంచి, తెలంగాణను దేశ ఆర్థిక ప్రగతిలో కీలక శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

తెలంగాణలో పెట్టుబడులకు నేనే సంరక్షకుడిని

పెట్టుబడిదారులు తమ పెట్టుబడులు, వృద్ధి, లాభాల అంచనాలను రెట్టింపు చేయాలి: సీఎం రేవంత్ రెడ్డి

2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

న్యూ ఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 29: తెలంగాణలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు భద్రత కల్పించడం, వారి వ్యాపారాలు అభివృద్ధి చెందేలా చూడటం తన వ్యక్తిగత బాధ్యతని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టే పెట్టుబడులకు తాను సంరక్షకుడిగా ఉంటానని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడి అంచనాలను రెట్టింపు చేసుకోవాలని, ఆశించిన వృద్ధి, లాభాల లక్ష్యాలను కూడా రెండింతలు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు అవసరమైన విధానపరమైన నిర్ణయాలు, ప్రభుత్వ సహకారం అందించేందుకు బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. ఢిల్లీలో నిర్వహించిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకాటి శ్రీహరి, మహ్మద్ అజారుద్దీన్‌తో పాటు పారిశ్రామికవేత్తలు, విధాన రూపకర్తలు, అధికారులు, ఇతర ప్రముఖులను ఉద్దేశించి మాట్లాడారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులందరినీ ఆహ్వానించారు. సుమారు 400 ఏళ్ల క్రితమే హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా వెలుగొందిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ప్రపంచంలోని అనేక దేశాల నుంచి వ్యాపారులు చార్మినార్ పరిసరాలకు వచ్చి ముత్యాలు, సుగంధ ద్రవ్యాలు, వెండి నకాషీ కళాకృతుల వ్యాపారం చేసేవారని వివరించారు. నిజాం పాలకుల కాలంలో అద్భుతమైన కట్టడాలు, ప్రపంచస్థాయి మ్యూజియం, టంకశాల, విమానాశ్రయం, రైల్వేలు, అత్యుత్తమ విద్యాసంస్థలతో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు అంతర్జాతీయ స్థాయి ప్రతిభను తయారు చేసే సామర్థ్యం ఉందని, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలోనూ నగరానికి ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మేధావులు, నాయకులను అందించిందని చెప్పారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, ప్రేమ్ వత్స వంటి ప్రముఖులు ఆ పాఠశాలలో చదువుకున్నారని గుర్తుచేశారు. హైదరాబాద్ తన పోటీని దేశంలోని ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు నగరాలకే పరిమితం చేసుకోకూడదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ వంటి ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ పెట్టుబడులకు ప్రధాన కేంద్రంగా నగరాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు సిద్ధమవుతున్న తరుణంలో దేశ ఆర్థిక ప్రగతికి పునాదులు వేసిన నాయకులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచ పెట్టుబడిదారుల సమక్షంలో నిలబడి ఆ మహానేతలకు సెల్యూట్ చేస్తున్నానని పేర్కొన్నారు.
మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ల రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. నేడు ఫోన్, ఇంటర్నెట్ లేకుండా జీవితాన్ని ఊహించలేని పరిస్థితి ఏర్పడిందంటే అందుకు ఆనాటి సాంకేతిక సంస్కరణలు కూడా కారణమని వివరించారు. రాజీవ్ గాంధీ హైదరాబాద్‌లో పైలట్ శిక్షణ పొందారని, పైలట్‌గా పనిచేశారని పేర్కొంటూ, హైదరాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టిన విషయాన్ని ప్రస్తావించారు. 1991లో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పీవీ నరసింహారావు దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ (ఎల్‌పీజీ) సంస్కరణలను అమలు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించేందుకు కృషి చేశారని కొనియాడారు. పీవీ నరసింహారావు తెలంగాణకు చెందిన నాయకుడని గుర్తుచేశారు. హైదరాబాద్ జీవన విధానంలోనే ప్రపంచస్థాయి దృక్పథం, సంస్కరణలను స్వీకరించే తత్వం, పారిశ్రామిక స్ఫూర్తి ఉన్నాయని అన్నారు.

పెట్టుబడిదారుల నుంచి సూచనలు స్వీకరిస్తాం

పెట్టుబడిదారుల సమావేశంలో సుదీర్ఘంగా ప్రసంగించడం కంటే వారి అభిప్రాయాలను వినడానికే తాను ప్రాధాన్యం ఇస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వ్యాపార రంగంపై పారిశ్రామికవేత్తలకు తమకంటే ఎక్కువ అవగాహన ఉంటుందని, వారి నుంచి నేర్చుకుంటామని చెప్పారు. వారి అవసరాలను అర్థం చేసుకొని, ఆచరణ సాధ్యమైన సూచనలను ప్రభుత్వ విధానాల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పెట్టుబడిదారులు తమకు ప్రభుత్వం నుంచి ఏం కావాలో స్పష్టంగా చెప్పాలని కోరారు. విధానపరమైన నిర్ణయాలు కావాలన్నా, ఇతర ప్రభుత్వ సహకారం అవసరమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వ్యాపారవేత్తల విజయపథంలో అడ్డంకులను తొలగించడం, వారికి అవకాశాలను విస్తరించడం ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. అవసరమైన చోట ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి, వ్యాపారాలు స్వేచ్ఛగా ఎదిగే వాతావరణాన్ని కల్పించాలన్నారు.

'తెలంగాణ రైజింగ్ 2047'తో భారీ లక్ష్యాలు

తెలంగాణ భవిష్యత్ అభివృద్ధికి 'తెలంగాణ రైజింగ్ 2047' ప్రణాళికను రూపొందించినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. ఇది 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని వివరించారు. 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగితే, అందులో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉందని పేర్కొన్నారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రకటించారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు భారీ పెట్టుబడులు, పారిశ్రామిక విస్తరణ, సాంకేతిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కీలకమని స్పష్టం చేశారు.

కేంద్ర సహకారంతో మౌలిక సదుపాయాల విస్తరణ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలపై పెట్టుబడిదారుల్లో ఉన్న సందేహాలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి, అభివృద్ధి విషయంలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి మధ్య సహకారం ఎలా ఉండాలనే అంశాన్ని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. దేశంలో ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా మూడు కారిడార్లు హైదరాబాద్‌కు అనుసంధానం కానున్నాయని చెప్పారు. హైదరాబాద్--చెన్నై, హైదరాబాద్--బెంగళూరు, హైదరాబాద్--పుణె మార్గాల్లో ఈ కారిడార్లు ఏర్పాటుకానున్నట్లు వివరించారు. వరంగల్, ఆదిలాబాద్‌లలో కొత్త విమానాశ్రయాల నిర్మాణం సహా పలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తెలంగాణకు కేంద్రం సహకరిస్తోందని పేర్కొన్నారు.
రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, నేవీ రాడార్ కేంద్రం తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాల్లోనూ కేంద్ర సహకారం అందుతోందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని ఆయన వివరించారు.

తెలంగాణ ప్రగతిలో భాగస్వాములు కండి

తెలంగాణ అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు తమ అత్యుత్తమ ఆలోచనలు, విధానపరమైన సూచనలు అందించాలని రేవంత్ రెడ్డి కోరారు. వాటిని పరిశీలించి, సాధ్యమైన సూచనలను ప్రభుత్వ విధానాలుగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.
తెలంగాణ వేగంగా ఎదుగుతున్న రాష్ట్రంగా నిలవాలంటే ప్రభుత్వంతో పాటు పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తూ, అంతర్జాతీయ స్థాయి వ్యాపార కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. పెట్టుబడిదారుల సహకారంతో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించడమే కాకుండా, దేశ ఆర్థిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.
"తెలంగాణ ఎదుగుతోంది. ఈ ప్రగతి ప్రస్థానంలో మీరూ భాగస్వాములు కండి. మనమంతా కలిసి ఎదుగుతూ చరిత్ర సృష్టిద్దాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఐఎస్ఎమ్ 2.0లో తెలంగాణను భాగస్వామ్యం చేయండి

"ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ – 2026" కర్టెన్ రైజర్ లో మంత్రి శ్రీధర్ బాబు

సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎమ్) 2.0లో తెలంగాణను భాగస్వామ్యం చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఫలితంగా... ఫ్యాబ్ ఇండస్ట్రీ, చిప్ డిజైన్ విభాగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా ఎదిగేందుకు మరింత అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర డిఫెన్స్ ఎగుమతులు గతంతో పోలిస్తే 103 శాతం పెరిగాయన్నారు. రాష్ట్రంలో డేటా సెంటర్ల సామర్థ్యాన్ని 2030 నాటికి 5 గిగావాట్లకు చేర్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చాలనే సంకల్పంతోనే గతేడాది "తెలంగాణ రైజింగ్" విజన్ కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, టాలెంట్ పూల్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా అమలు చేస్తున్న విధానాలు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఊతమిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులకున్న అనుకూలతలను వివరించి పారిశ్రామికవేత్తలను "రైజింగ్ తెలంగాణ విజన్ లో భాగస్వామ్యం చేసేందుకే ఢిల్లీలో "ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ – 2026" కర్టెన్ రైజర్ ను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ 2.ా లో పాల్గొనాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలను కోరారు.

ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం...



'భారతీయ విజ్ఞానం.... ..
భారతీయ విజ్ఞానం బహు పురాతనమైనది ఎంతో విలువైనది. నేటి ఆధునిక కాలంలో సాంకేతికత వైపు వేగంగా దూసుకుపోతున్న యువతకు మన దేశ సంస్కృతి ,పురాతన విజ్ఞానం మరియు పురాణాల పట్ల అవగాహన చాలా తక్కువ.
అంతేకాదు కొందరికి మన దేశ ఘనత తెలియకపోగా మన దేశంలో ఏముంది గర్వకారణం అని అనుకునే మూర్ఖులు కూడా ఉన్నారు. వారందరికీ కనువిప్పు కలిగించడానికే నా ఈ ప్రయత్నం....
ఈ వ్యాసం మొదలుపెట్టే ముందుగా మన దేశం గురించి నేను రాసుకున్న ఒక కవిత కూడా పెడుతున్నాను.
"పుణ్యభూమి నాదేశం నాదే భారతదేశం
సకల శాస్త్ర పారగాతులకు ఆలవాల మీ దేశం ...
శాస్త్రం పుట్టిందిక్కడ.... శస్త్రం పట్టిందిక్కడ.
కావ్యం పుట్టిందిక్కడ... కవనం వెలిసిందిక్కడ.
ఆదికవి నన్నయ అవతరించిన నేల ఇది.
ఆది కావ్యం శ్రీమద్రామాయణం రాసిన వాల్మీకి జన్మించిన పవిత్ర భూమి ఏది.
కవి కాళిదాసుని కన్న కర్మభూమి ఇది.
సకల జనులకు ప్రామాణికమైన భగవద్గీతకు మాధవుడు ప్రాణం పోసిన వేద భూమి ఇది.
అద్భుతమైన శాస్త్రవేత్తలు ఆర్యభట్ట ,భాస్కరులను కన్న భూమి ఇదే.
అన్నమయ్య ,భక్త మీరా కీర్తనల రాగ భూమి ఇదే.
నాట్య శాస్త్ర రీతులకు వేదికైన దివ్య భూమి ఇదే.
సామవేద శాస్త్రానికి నీరాజనం ఇచ్చిన పావన భూమి ఇదే.
రతనాల వంటి మేథలున్న రత్నగర్భ మన భూమి.
అరువది నాలుగు కళలకు పీఠమైన పుణ్యభూమి.
సంప్రదాయాలకు సిద్ధాంతాలకు అవని తొలిమెట్టు మన భూమి.
బుద్ధుని బోధనలతో జగతిని కాంతి నింపిన ధాత్రి మన భూమే "
అంతటి ఘనతవహించిన భూమి మన భూమి. మన భారత భూమి.
మన పురాతన విజ్ఞానం కేవలం కట్టు కథ కాదు .ఖగోళ శాస్త్రంలో గణితంలో ఆయుర్వేదంలో మరియు యోగా వంటి రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధించిన ఘనత మన భరతభూమిదే.
నేటి యువత మన ఆచారాలను వ్యవహారాలను కేవలం అంధ విశ్వాసాలుగా కొట్టి పారేస్తున్నది. వారికి కనువిప్పు కలిగించడానికి ఈ నా వ్యాసం.
యువతకు మన పురాణాలలో , ఇతిహాసాలలో, వేద వాఙ్మయంలో ఉన్న శాస్త్రీయ దృక్పథం గురించి తెలియాలి.
పురాతన పురాణ విజ్ఞానం ఎక్కువగా సంస్కృత భాషలో ఉంది ఈ రోజుల్లో సంస్కృత భాష పరిజ్ఞానం ఎంతమందికి ఉంది ఒకవేళ ఉన్నా కూడా వాళ్లలో పూర్తి అవగాహన అందరికీ లేదు. అందువల్ల ఆ విజ్ఞానాన్ని అర్థం చేసుకొని విడమర్చి చెప్పే విజ్ఞులు కరువయ్యారు. కనుకనే సామాన్య ప్రజలకు ఆ విషయాలపై అవగాహన తక్కువ అనేకంటే అసలు లేదు అని అనుకోవాలి.
పురాణ కలపు విజ్ఞానం కేవలం మంత్రం తంత్రమే కాదు
యంత్ర విజ్ఞానం కూడా ఉంది అని సాక్ష్యాధారాలతో ఉంది అని చెప్పవచ్చు.
ఆనాడు ఋషులు అని మనం చెప్పుకుంటున్న వారు కేవలం ముక్కు మూసుకున తపస్సు చేసుకునే
మునులు కాదు .వారు ప్రాచీన కాలం నాటి శాస్త్రవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు. వారి జ్ఞానం నేటి ఆధునిక విజ్ఞానం కంటే ఎన్నో రెట్లు గొప్పది. స్వల్పం నుండి అనంతరం వరకు ,పరమాణువు నుండి బ్రహ్మాండం వరకు వారు తెలుసుకోని విషయం అంటూ లేదు. వారు ఆ విజ్ఞానాన్ని ధార్మిక అంశాలతో జోడించి గ్రంథస్థం చేశారు.
ఇక విషయంలోకి వస్తే.....
నేటి ఆధునిక సంస్కృతి అంటే కల్చర్ ప్రకారం మన కాలాన్ని సంవత్సరాల రూపంలో మాత్రమే చెప్పబడుతున్నది. కానీ మన పురాణాలు కొన్ని కోట్ల సంవత్సరాలకు పూర్వమే విశ్వకాల చక్రాన్ని లెక్కించాయి.
సూర్య సిద్ధాంతం విష్ణు పురాణం ప్రకారం .... చతుర్యుగం (అంటే కృతయుగ, త్రేతాయుగ, ద్వాపరయుగ ,కలియుగాలు) లాంటివి వేయి చతుర్యుగాలు బ్రహ్మదేవునికి ఒక కల్పం. అంటే 4.32 బిలియన్ సంవత్సరాలు. మన ఆధునిక సైన్స్ ప్రకారం భూమి వయసు 4.5 బిలియన్ సంవత్సరాలు. చూశారా పోలిక.
భారతీయ విజ్ఞానం గురించి వివరించాలంటే అసాధ్యం అయినా కూడా ఎంతో కొంత నాకు తెలిసిన జ్ఞానాన్ని మీకు పంచాలని ఈ వ్యాసం మొదలుపెట్టాను. ఇది చాలా విస్తృతమైన వ్యాసం కనుక ఈ జ్ఞానాన్ని భాగాలుగా మీ ముందు ఉంచుతున్నాను. ఓర్పుగా కొన్ని విషయాలు తెలుసుకోవాలని నా విన్నపం.

శుభోదయం... శశిబాల

గుజ్జ సత్యంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి :

- సామాజిక, చేనేత, విద్యా, వైద్య రంగాల ప్రతినిధుల విజ్ఞప్తి

- రాష్ట్ర ప్రభుత్వానికి పలు జిల్లాల నుంచి మద్దతు తీర్మానాలు

ట్రైనెట్ న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 29 :

బీసీ హక్కుల సాధన, సామాజిక న్యాయం, విద్యారంగ అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న గుజ్జ సత్యం (గుజ్జ సత్యనారాయణ)కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అ వకాశం కల్పించాలని పలు సామాజిక వర్గాలు, చేనేత, బీసీ సంఘాలు, విద్యా మరియు వైద్య రంగాల ప్రతినిధులు రా ష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగ నిబంధనలు, అర్హతలకు అనుగుణంగా ఆయన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్ కాచిగూడలోని మహారాజా హోటల్ లో చేనేత వర్గాల చైతన్య వేదిక' జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో డిమాండ్‌ను ప్రముఖంగా ప్రస్తా వించారు. అన్ని వర్గాల నుంచి వెల్లు వె త్తుతున్న మద్దతు చేనేత కార్మికులు, ప ద్మశాలి సమాజం, బీసీ సంఘాలు పాఠ శాలల యాజమాన్యాల సమస్యలను శా సనమండలి వేదికగా వినిపించేందుకు తగిన ప్రాతినిధ్యం అవసరమని వక్తలు అభిప్రాయప డ్డారు. తెలంగాణలోని ప్రై వేట్ పాఠశాలల సమస్యలపై పోరాడుతు న్న 'బడ్జెట్ స్కూల్స్ మేనే జ్‌మెంట్ అసో సియేషన్ ఆఫ్ తెలంగాణ' (దీూహీూ)తో పాటు వివిధ జిల్లాలకు చెందిన బీసీ, ప్ర జాసంఘాలు గుజ్జ సత్యం అభ్యర్థిత్వా నికి మద్దతుగా తీర్మానాలు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. సేవా దృక్ప థానికి దక్కిన గుర్తింపు విద్యారంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన గుజ్జ సత్యం ప్రైవేట్ పాఠశాలల సమస్యలు, ఉపా ధ్యాయుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందేలా విశేష కృషి చేశారని నాయకు లు కొనియాడారు. అలాగే, చేనేత రం గానికి చెందిన వేలాది కుటుం బాల ఉపా ధి, మార్కెటింగ్, ప్రభు త్వ పథకాల అమ లు వంటి అం శాలపై ఆయనకున్న అవ గాహన మండలికి ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. ఇది కేవలం ఒక వ్య క్తికి పదవి ఇచ్చే అంశం కాదని, వివిధ సామాజిక, వృత్తి ధర్మాల సమస్యలకు ప్రాతిని ధ్యం కల్పించే దిశగా ప్రభుత్వం సానుకూల నిర్ణ యం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో తెలంగా ణ పద్మ శాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు డు పెద్ది జగదీశ్, కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ కోశాధికారి పుట్టబత్తిని జ్ఞానే శ్వర్, పద్మశాలి నాయకులు జిల్లా నరేం ద్ర, వంగా ల బాలరాజ్, గంజి వెంకటేశం, వెంకట్రామ య్య, రాజు, సోష లిస్ట్ పార్టీ జాతీయ కార్యదర్శి కేవీ గౌడ్, బీసీ మహి ళా నాయకురాలు సోమకవిత తదితరు లు హాజరై గుజ్జ సత్యం ఎమ్మెల్సీ అభ్యర్థి త్వానికి పూర్తి మద్దతు తెలిపారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136